www.andhrajyothy.com vizianagaram

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

విజయనగరం

ఆదివారం 20 ఆగస్టు 2017





పరీక్షలంటే విద్యార్థులకు సహజంగానే ఆందోళన ఉంటుంది. ఈసారి ఆ ఒత్తిడి మరింత ఎక్కువవుతోంది. ఫార్మెట్ ఎసెస్‌మెంట్ పరీక్షలైతే ఏదోలా నెట్టుకొని రావచ్చు. కానీ వచ్చేవి సమ్మెటివ్ పరీక్షలు. వచ్చే నెల ఆరంభంలోనే ఈ పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది. ఇప్పటికే 30శాతం సిలబస్ పూర్తి కావాల్సి ఉంది. కానీ ఓ వైపు సెలవులు, మరోవైపు ఉపాధ్యాయులకు శిక్షణ... ఇంకోవైపు ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్ ప్రభావంతో పదిశాతం కూడా కొలిక్కిరాలేదు.

ఇదో పెద్ద 'పరీక్ష'

- సమీపిస్తున్న సమ్మెటివ్ -1 పరీక్షలు
- సిలబస్‌లో 10శాతమే కొలిక్కి
- వరుసగా సెలవులు, ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్ ప్రభావం
- విద్యార్థులపై పెరగనున్న ఒత్తిడి

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

పాఠశాలలకు వరుసగా ప్రకటించిన సెలవులు... సుదీర్ఘంగా సాగిన ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ ఈసారి విద్యార్థుల పరీక్షలపై ప్రభావం చూపనుంది. వచ్చే నెలలో సమ్మెటివ్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వాటికోసం ఇప్పటి నుంచే సన్నద్ధం కావాల్సి ఉంది. సిలబస్ చూస్తే చాలా వరకు పూర్తి కాలేదు. విద్యా విధానంలో ప్రస్తుతం నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం(సీసీఈ) అమలవుతోంది. అంటే 8, 9, 10 తరగతుల్లో విద్యార్థులు - మిగతా 14లో



నెల్లిమర్లలో మోగనున్న ఎన్నికల ఢంకా ?

- ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు
- వార్డుల రిజర్వేషన్లు ఖరారు

(నెల్లిమర్ల)

నెల్లిమర్ల నగర పంచాయతీలో ఎన్నికల నగరా మోగనుందా ? ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అడుగులు వేస్తున్నదా ? అన్న ప్రశ్నలకు అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. మూడేళ్ల నుంచి పాలకవర్గం లేక అధికారుల పాలన కొనసాగుతున్న పరిస్థితుల్లో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయా అని ఎదురుచూస్తున్న - మిగతా 14లో

మద్యం దుకాణాన్ని ఎత్తివేయాలి

6లో

సాలూరులో మహిళల ధర్నా

ప్రేమోన్మాదం

హరిసంతోష్(ఫైల్)



రూప(ఫైల్)



- ప్రేమించలేదని యువతి ఇంటికి నిప్పు పెట్టిన యువకుడు
- కాలిన గాయాలతో యువతి మృతి
- రైలు కింద పడి తానూ ఆత్మహత్య

విజయనగరం,(ఆంధ్రజ్యోతి)/ క్రైం:

తనను ప్రేమించలేదన్న అక్కసుతో యువతి ఉంటున్న ఇంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించి.. ఆమె మరణానికి కారణమైన ఓ యువకుడు చివరకు తానూ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనల్లో విశాఖ జిల్లా తగరపువలసలోని టి.నగర్‌పాలెంకు చెందిన రూప(20), హరిసంతోష్(24) మృతిచెందారు. ఈ రెండు ఘటనలు - మిగతా 14లో

స్వచ్ఛతకు గుర్తింపు

పురస్కారానికి ఎంపికైన ముసిరాం ప్రాథమికోన్నత పాఠశాల



- జాతీయ స్థాయిలో పేరొందిన ముసిరాం ప్రాథమికోన్నత పాఠశాల
- సెప్టెంబర్ 1న ప్రధాని మోదీ నుంచి అందుకోనున్న స్వచ్ఛ విద్యాలయ పురస్కారం
- ఉపాధ్యాయుడు, విద్యార్థి ఢిల్లీకి పయనం

(కొత్తవలస)

గ్రామస్థుల సహకారం, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితంగా మండలం ముసిరాం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైంది. అందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డు కింద రూ.50 వేల నగదుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందచేయనుంది. వీటిని అందుకునేందుకు పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయుడు, ఒక విద్యార్థిని సెప్టెంబర్ ఒకటో తేదీన ఢిల్లీ రావాలని అవార్డుల కమిటీ ఆహ్వానం పలికింది. ప్రధాని నరేంద్ర మోదీ నుంచి విద్యార్థి, ఉపాధ్యాయుడు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి ద్వారా



పాఠశాల ఆవరణలో పెంచుతున్న మొక్కలు

శుక్రవారం సాయంత్రం జిల్లాకు చెందిన రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడంతో ఈ పాఠశాలను తాను కూడా ఒక సారి సందర్శించాలని ఉందని తన మనసులో మాట చెప్పారు. త్వరలోనే పాఠశాలను సందర్శిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఈ పాఠశాల స్వచ్ఛ విద్యాల యంగా ఎంపిక కావడంతో ఈ పాఠశాలను జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారం ఎంపిక కోసం దరఖాస్తు చేశారు. దీంతో ఈ పాఠశాలను ముందుగా జాతీయ స్థాయి బృందం సందర్శించి ప్రశంసించారు. దీంతో 2016-17 సంవత్సరాలకు గాను స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక చేశారు. దేశంలోని 24 రాష్ట్రాల నుంచి 960 దరఖాస్తులు జాతీయస్థాయికు వెళ్లగా వీటిలో 172 పాఠశాలలను ఎంపిక చేశారు. రాష్ట్రం నుంచి 21 పాఠశాల నుంచి ఎంపిక చేయగా జిల్లా నుంచి రెండు పాఠశాలలను ఎంపిక చేయగా ఒకటి ముసిరాం కాగా రెండోది డెంకాడ మండలం, అక్కివరం మోడల్ పాఠశాల ఎంపికైంది.

ఉపాధ్యాయులు, గ్రామస్థుల సహకారంతోనే స్వచ్ఛ విద్యాలయం

ఈ ప్రాథమికోన్నత పాఠశాల జాతీయస్థాయిలో గుర్తింపు పొంది స్వచ్ఛ విద్యాలయ పురస్కారం అందుకోవడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సహకారం ఎంతో ఉంది. ఒక మారుమూల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. వెంకటనాయుడు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చేందుకు నాలుగేళ్ళ అహర్నిశలూ కృషి చేశారు. పాఠశాలలో స్వచ్ఛమైన మంచి నీరు, మరుగుదొడ్లు, పరిసరాలు, తరగతి గదుల పరిశుభ్రతకు ఎంతో కృషి చేశారు. పాఠశాల ఆవరణను ఎంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు క్రమ పద్ధతిలో మొక్కలను నాటి గ్రీనరీని ఏర్పాటు చేశారు. విద్యార్థులతోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేశారు. ఏ కమిటీకి అప్పగించిన బాధ్యతను ఆ కమిటీ ఖచ్చితంగా నిర్వహిస్తుందా? లేదా? అనే విషయమై ఉపాధ్యాయులు మోనటరింగ్ చేసే వారు. గ్రామంలో ఉన్న ఈ పాఠశాలను జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చేందుకు హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు చేస్తున్న కృషిని గ్రామ సర్పంచ్ చింతల రామయ్యమ్మ, మాజీ సర్పంచ్ చింతల అప్పారావు ఎంతో ప్రోత్సహించారు. అవసర మైన ఆర్థిక వనరులను సైతం సమకూర్చారు. గ్రామస్థులు కూడా వీరు చేస్తున్న పనికి అవసరమైన సహకారం అందించారు. వెంకటనాయుడు ఏనిమిదేళ్ల సర్వీసు ఈ సంవత్సరంతో ముగియడంతో ఈ నెల ఒకటో తేదీనే ఇక్కడ నుంచి కంటకాపల్లి జడ్పీ హైస్కూల్ అసిస్టెంట్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన్ను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

ప్రతి ఒక్కరి కృషితోనే జాతీయస్థాయి గుర్తింపు..



గ్రామస్థులు, సర్పంచ్ రామయ్యమ్మ, మాజీ సర్పంచ్ అప్పారావు ఎప్పటికప్పుడు తగిన సలహాలు, సూచనలిచ్చి ఎంతో ప్రోత్సహించారు. వీరందరి ప్రోత్సాహంతోనే కార్పొరేట్ పాఠశాల మాదిరిగా తీర్చిదిద్దగలిగాం. కేంద్ర బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

జి.వెంకటనాయుడు, పూర్వ ప్రధానోపాధ్యాయుడు

అంకితభావం ఉంటేనే ఏదైనా సాధించవచ్చు



అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులు ఉంటే ఏ పాఠశాలకైనా గుర్తింపు లభిస్తుంది. ఏదైనా సాధించవచ్చు. ఒక పక్క విద్యార్థులకు పాఠాలు చెబుతునే మరో పక్క పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థుల శ్రమ ఉంది. ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిన వెంకటనాయుడు కంటకాపల్లి హైస్కూల్‌ను కూడా ఇదే విధంగా తీర్చిదిద్దుతారనే నమ్మకం ఉంది.

చింతల రామయ్యమ్మ, సర్పంచ్, ముసిరాం.

ఏడాదికో దూడ



నేడు కార్యక్రమాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి అశోక్

(విజయనగరం (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో పశుసంపద పాల ఉత్పత్తులు పెంచే దిశగా ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. అయినప్పటికీ రైతులు ప్రతి ఏడాది రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు మదిలో మెదిలిన వినూత్న ఆలోచనతో పశుసంపద పెంచేందుకు ఏడాదికి ఒక దూడ అనే వినూత్న కార్యక్రమాన్ని ఈ నెల 20న విజయనగరం మండలం రాకోడులో ప్రారంభించనున్నారు. జిల్లాలో 2.70 లక్షలు పశువుల ద్వారా ఏడాదికి సుమారు 5.94 లక్షల టన్నుల పాల ఉత్పత్తి జరుగుతుంది. అయితే పాడి పశువుల్లో ఈతల మధ్య కాలం 12 నెలల నుంచి 14 నెలలు ఉండాల్సి ఉండగా జిల్లాలో 20 నెలలు ఉండటం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

ఈ ఈతల కాలాన్ని తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రతి పాడి పశువూ తన జీవిత కాలంలో ఒకటి రెండు అదనపు ఈతలు ఈనేలా చర్యలు చేపడతారు. ఈతల మధ్య దూరం తగ్గకపోవడానికి పశువు సకాలంలో ఎదకు రాకపోవడం, ఎదకు వచ్చినా సకాలంలో చూడి కట్టకపోవడం తదితర లోపాలను సవరించేందుకు ఏడాదికి ఒక దూడ కార్యక్రమం దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 34 మండలాల నుంచి 34 గ్రామాలకు ఎంపిక చేస్తారు. ఆయా గ్రామాల్లో పాడి పశువులు పునరుత్పత్తికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించడంతో పాటు పాడి పరిశ్రమకు కావాల్సిన వనరుల లభ్యతను అంచనా వేస్తారు. సర్వే ద్వారా పునరుత్పత్తి సమస్యలు ఉన్న పశువుల వివరాలు రైతులు అవలంబిస్తున్న యాజమాన్య లోపాలు గుర్తించి రైతులకు అవగాహనపర్చి లోపాలను సవరించి పశువుల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచే చర్యలను పశు సంవర్థక శాఖ చేపడుతోంది. ఎంపిక చేసిన గ్రామాల్లో ఆరు నెలల పాటు పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పునరుత్పత్తి సమస్యలు గల పశువులకు చికిత్స చేసి చూలు కట్టే వరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తారు. దీంతో పాటు ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకం గడ్డి కత్తిరించే యంత్రాలు, పాలు పితికే యంత్రాలు అనుసంధానించబడతాయి. తద్వారా రైతులను చైతన్యవంతులను చేసి పశు సంపద, పాల ఉత్పత్తి పెంచడం ద్వారా పాడి రైతులను ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశంతో ఏడాదికి ఒక దూడ కార్యక్రమం ప్రారంభిస్తున్నారు.

● నేడు రాకోడు గ్రామంలో పర్యటన..



విజయనగరం మండలం రాకోడు గ్రామంలో ఆదివారం ఉదయం నిర్వహించనున్న ఏడాదికి ఒక దూడ కార్యక్రమంలో కేంద్ర పౌర విమాన యాన శాఖామాత్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు పాల్గొంటారు. ఉదయం 9.30 గంటలకు పెర్టిలిటీ వేక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. తదుపరి డీవార్మింగ్ కార్యక్రమాన్ని పరిశీలిస్తారు. అనంతరం 9.40 గంటలకు ఏడాదికి ఒక దూడ కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులతో ముచ్చటిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి సంచార పశు వైద్యశాల వివరాలు చర్చిస్తారు. అనంతరం జరిగే సమావేశంలో మంత్రి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఆస్తుల పంపిణీ బ్రోచర్ ఆవిష్కరణ ఉంటాయని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ వై.సింహాచలం తెలిపారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఫిర్యాదు



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దళిత నేతలు

వేపాడ: దళితులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడి అచ్చారావు శనివారం వల్లంపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగంలో వారికి హక్కులు కల్పించారని అన్నారు. దీనిని అగ్రకుల పాలకులు ఓర్వలేక తప్పుడు ఆ రోపణలు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులు చదవరూ.. శుభ్రంగా ఉండరంటూ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కేసు న మోదు చేయకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మండల మాలమహానాడు నాయకులు డి. కిరణ్,మాజీ సర్పంచ్ దెబారిక అప్పారావు, బి.ముత్యం, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలు వద్దు.. పోరాడండి

● అగ్రిగోల్డ్ బాధితులకు సీపీఐ నేత నాగేశ్వరరావు పిలుపు



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

శృంగవరపుకోట: అగ్రిగోల్డ్ బాధితులెవరూ ఆత్మహత్యలకు పాల్పడకుండా వారిలో ధైర్యాన్ని నింపేందుకే తాను రాష్ట్ర వాప్త చైతన్యయాత్ర చేపట్టినట్లు సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన చేపట్టిన చైతన్య యాత్ర పట్టణానికి చేరింది. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితులనుద్దేశించి ఆయన మాట్లాడారు. బాధితుల న్యాయం కోసం ఈనెల 16నుంచి సెప్టెంబర్ 15వరకు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు చైతన్యయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే అగ్రిగోల్డ్ బాధితులు 142 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇక మీదుట ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని, అందరికీ న్యాయం జరిగేలా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చైతన్యయాత్ర ముగిసేనాటికి ప్రభుత్వం స్పందించకపోతే జాతీయ రహదారులను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు మాట్లాడుతూ బాధితులకు న్యాయంచేసే పార్టీలనే రానున్న ఎన్నికల్లో గెలిపిస్తామన్నారు. రైతులకు రుణమాఫీ ఇస్తు న్న సీఎం చంద్రబాబు ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోకపోవడం అన్యాయమన్నారు. సీపీఐ జిల్లా నేత పి.కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియో ఆత్మహత్యలకు పాల్పడిన అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు ఇవ్వాలని పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ యాజమాన్య కుటుంబ సభ్యుల బీనామీల ఆస్తులను జప్తుచేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాజాత నిర్వహించి చైతన్యగీతాలను ఆలపించారు.

చీపురుపల్లి: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే వరకు పోరాటాలు చేస్తామని సీపీఐ నేత, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం గౌరవ అధ్యక్షుడు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఆయన చైతన్య యాత్ర సా గింది. అగ్రిగోల్డ్ బాధితుల న్యాయం కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నా, ప్రభుత్వం మాత్రం స్పందించడంలేదన్నారు. పాలకులు అగ్రిగోల్డ్ సంస్థ గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. రూ.20 వేల డిపాజిట్ దారులందరికీ అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి చెల్లిస్తామని చెప్పిన సీఎం చంద్రబాబు ఇప్పుడు దీని గురించి అసలు మాట్లాడడం లేదని విమర్శించారు. బాధితుల తరపున రాష్ట్రంలో ఒ క్క ఎమ్మెల్యే కూడా అసెంబ్లీలో ప్రస్తావించలేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తి రుపతిరావు, బి. రామారావు, ఉపాధ్యక్షురాలు ఎ. పద్మ, స్థానిక బాధితుల సంఘం ప్రతినిధులు అం బటి లోకేష్, పి.రమణ పాల్గొన్నారు.

వేధింపులతో ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న గౌరీశ్వరి

పార్వతీపురం టౌన్: కట్నం వేధింపులతో వివాహి త ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రూరల్ పో లీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదబొండపల్లి గ్రామానికి చెందిన చింతా గౌరీశ్వరికి.. గరుగుబిల్లి మండలం తులసిరామినాయుడువలసకు చెందిన గౌరినాయుడుతో మూడేళ్ల క్రితం వివాహమైంది. కొన్ని రోజులుగా అదనపు కట్నం తీసుకురావాలని గౌరీశ్వరిని భర్తతోపాటు అత్తమామలు సింహాచలం, గౌరమ్మ వేధిస్తున్నారు. దీంతో ఆమె శనివారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే కుటుంబ సభ్యులు పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్య సేవలందించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్య మందలించిందని..

పార్వతీపురం టౌన్: భార్య మందలించిందని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలివి.. గుమ్మలక్ష్మీపురం మం డలం మండ గ్రామానికి చెందిన పాలక ప్రభాకర్‌ను రోజూ కూలి పనులకు వెళ్లి ఆలస్యంగా రావడంతో భార్య మందలించింది. దీంతో మనస్తాపం చెందిన ప్రభాకర్ పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు 108లో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్సను అందిస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



జామి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఇసుకట్రాక్టర్

జామి: విజినిగిరి గ్రా మానికి ఆనుకుని ఉన్న గోస్తనీ నదిలో శనివారం ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి ఇసుక తరలిస్తున్నట్లు మాజీ సర్పంచ్ అప్పారావు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అనుమతి ఉన్నందున ట్రాక్టర్‌ను విడిచిపెట్టాలని పోలీసులను కోరారు.

డీసీఎల్‌ను ఆశ్రయించిన ముఠా కార్మికులు

కొత్తవలస: తమ సమస్యలు పరిష్కరించాలని కో రుతూ స్థానిక ముఠా కార్మికుల సీఐటీయూ ఆధ్వర్యం లో డిప్యూటీ లేబర్ కమిషనర్‌ను ఆశ్రయించారు. కొత్తవలసలోనున్న వర్తక సంఘంతో 2014న తాము కుదుర్చుకున్న ఒప్పందం 2016 మేతో ముగిసిందన్నారు. మళ్లీ కొత్తగా కుదుర్చుకోవాలని కోరినా వ్యాపారులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఈనెల 1న వ ర్తక సంఘానికి నోటీసు ఇచ్చామన్నారు. సమస్యలు పట్టించుకోకుండా వర్తక సంఘం కూడా కౌంటర్ నోటీసులు ఇవ్వడంతో సమ్మె చేస్తున్నామని తెలిపారు. 20 16 నుంచి కొత్త వేతన ఒప్పందం కుదుర్చుకోవాలని, ఉన్న పీసు రేట్లుపై 90శాతం పెంచాలని, రెండేళ్లకు కొత్త అగ్రిమెంట్ చేయాలని తాము డిమాండ్‌చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాడి అప్పారావు, సీఐటీయూ కార్యదర్శి డేగల అప్పలరాజు, సూరెడ్డి శ్రీను, జామి దేముడు, జక్కాన సత్యనారాయణ, జక్కాన చిన్న పాల్గొన్నారు.

వాగును కప్పేసిన స్థలం పరిశీలన



వాగు ఆక్రమణ వద్ద మట్టిని తొలగిస్తున్న దృశ్యం

గంట్యాడ: సిరిపురంలో వాగు కప్పెసి రహదారి నిర్మించడంతో ఆ స్థలాన్ని శనివారం తహసీల్దార్ నీల కంఠరావు పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ స్థలంలో రోడ్డు నిర్మించడం సరికాదన్నారు. రహదారి నిర్మాణంలో ఆరు అడుగుల మేరకు స్థలంలో కాలువగా తీయాలని సంబంధిత వ్యక్తిని ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఆయన అంగీకరించారు.దీంతో తాత్కాలికంగా సమస్య పరిష్కారమైంది. వెంటనే ఎక్సకేవేటర్ ద్వారా మట్టిని తీశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమేష్‌కుమార్, ఎంపీటీ సభ్యుడు జైహింద్ కుమార్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

గిరిజనులను ప్రోత్సహిస్తే అన్నింటా రాణిస్తారు

పార్వతీపురం: ఆఫ్రికా ఖండంలో కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన గిరిజన యువకుడు గొర్లి రమణ దేశానికే మంచి పేరు తీసుకువచ్చారని మైదాన ప్రాంత గిరిజన సంఘం నాయకులు రఘుపతుల శశిభూషణరావు శనివారం ఒక ప్రకటనలో అన్నారు. గిరిజనులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తామని అన్నారు. దీనికి చక్కని ఉదాహరణ ఇటీవల ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన బి.సాగర్, తాజాగా కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన గొర్లి రమణలే నిదర్శనమని అన్నారు. ఇది ప్రభుత్వం గమనించాలని ఆయన సూచించారు.

బొమ్మలు దిద్దిన బతుకులు

● వినాయక విగ్రహాల తయారీలో రాజస్తానీలు ● జీఎస్టీ ప్రభావంతో తగ్గిన గిరాకీ

(కొమరాడ)

ఏడాదికి ఒకసారి వచ్చే వినాయక నవరాత్రులకు అందమైన విగ్రహాలు చేసి వీరి జీవనోపాధి గడుపుకుంటారు. రకరకాల రూపాల్లో, విగ్రహాలను ప్రతిష్ఠించడం వస్తున్న సంప్రాదాయం. అందుకు అనుగుణంగా రాజస్తానీ కళాకారులు నైపుణ్యాన్ని జోడించి నెలల తరబడి శ్రమించి అందమైన బొమ్మలను రూపొందిస్తారు. వినాయకుని బొమ్మలను ఎంత అందంగా తీర్చిదిద్దితే అంత డిమాండ్. అప్పుడే వారు పడ్డ కష్టానికి ప్రతిఫలం వస్తుంది. ఆ ప్రతిఫలమే వారి కడుపు నింపుతోంది. ఈ విగ్రహాల తయారీకి రాజస్తానీయులు కుటుంబాలతో వలస



వినాయక నవరాత్రులకు సిద్ధం చేసిన విగ్రహాలు

వస్తారు., రహదారుల పక్కన, ఖాళీ స్థలాల వద్ద టెంట్లు వేసుకుని వినాయక చవితి ఉత్సవాలకు విగ్రహాలను ముస్తాబు చేస్తున్నారు. రెండు, మూడు దశాబ్దాల కిందట రాష్ట్రంలో ప్రధాన నగరాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో మాత్రమే చవితి ఉత్సవాలు నిర్వహించేవారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఉత్సవాలు చేసుకోవడం ఆనవాయితీగా మారింది. పట్టణం, పల్లె అన్న తేడా లేకుండా ప్రతి చోట భారీ స్థాయిలో విగ్రహాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ పండగకు వేలాది విగ్రహాలు అవసరం కావడంతో రాజస్తానీలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. వినాయకుడి బొమ్మల అచ్చులు అక్కడ నుంచి తీసుకువచ్చి ఇక్కడ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు తయారీ చేయడం మొదలు పెట్టారు.

పార్వతీపురం డివిజన్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో గుడారాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలను తయారు చేస్తున్నారు. బొమ్మల తయారీకి విగ్రహాల అచ్చులు, కొబ్బరి పీచు వంటి సామగ్రి అక్కడి నుంచే తెచ్చుకుంటారు. ముందు అడ్వాన్సు ఇస్తే ఎన్ని అడుగుల ఎత్తైన విగ్రహాన్నైనా తయారు చేస్తారు. ఖాళీ స్థలాలు అద్దెకు తీసుకొని టెంట్లు వేసుకుని చవితికి మూడు నెలల ముందు నుంచే బొమ్మల తయారీ మొదలుపెడతారు. బొమ్మలు పోత పోయడం



తుది మెరుగులు దిద్దుకుంటున్న బొజ్జగణపయ్యలు

మొదలు పెట్టి వాటికి నగషీలు దిద్దడం వంటి వాటిని చేపడతారు. వీరు తయారు చేసిన విగ్రహాలు పూర్తిస్థాయిలో అమ్మకం కాకపోతే నష్టాల బాట తప్పదని తయారీదారులు చెబుతున్నారు. బొమ్మల తయారీలో బొంగరంలా బతుకుతున్నామని చెబుతున్నారు. మూలిగే నక్కపై తాడిపండు పడ్డ చందంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ ప్రభావం వీరిపై చూపనుంది. జీఎస్టీ అమలు కాకముందు పీవోపీ బస్తా (40 కేజీలు) ధర రూ. 500 ఉంటే, ప్రస్తుతం రూ. 800 చేరినట్టు చెబుతున్నారు. కొబ్బరి పీచు, రంగులు, సున్నం ధరలు కూడా జీఎస్టీ ప్రభావంతో అమాంతం పెరిగాయి. దీంతో గతేడాది కంటే బొమ్మల తయారీ తగ్గించినట్టు తయారీదారులు చెబుతున్నారు.

వర్షంలో డాక్ సేవకుల నిరసన

పార్వతీపురం టౌన్: కమలేష్ చంద్ర కమిటీ ప్రతిపాదనలను వెంటనే అమలు చేయాలని శనివారం స్థానిక ప్రధాన తపాలా శాఖ కార్యాలయం వద్ద అఖిల భాతర గ్రామీణ డాక్ సేవకులు వర్షంలో తడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐజీడీఎస్‌యూ పార్వతీపురం డివిజన్ కోశాధికారి ఎం.అప్పారావు మాట్లాడుతూ ఏఐజీడీఎస్ యూనియన్ సూచించిన సవరణలతో పాటు కమలేష్ చంద్ర కమిటీ సిపార్సులను త్వరగా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. గత ఏడాది నవంబర్‌లో కమలేష్ చంద్ర కమిటీ కేంద్రానికి సిఫార్సులను అందజేస్తే ఇప్పటి వరకు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి, రెగ్యులర్ చేయాలని కోరుతున్న కనీసం కేంద్ర ప్రభుత్వం ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమలేష్ చంద్ర కమిటీ ప్రతిపాదనలను సాధించడం సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు.



వర్షంలో తడుస్తూ నిరసన వ్యక్తంచేస్తున్న జీడీఎస్‌లు

నిబంధనల మేరకు 'నడుచుకోవాలి'

● ఆటో డ్రైవర్‌లకు ఎస్ఐ హెచ్చరిక

పార్వతీపురం టౌన్: పట్టణ ప్రధాన రహదారిలో ఎక్కడి పడితే అక్కడ ఆటోలు నిలుపుదల చేసి నిబంధనలను పాటించకపోతే తాటతీస్తాని డ్రైవర్‌లకు పట్టణ ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు. శనివారం స్థానిక పాతబస్టాండ్ కూడలి వద్ద ఆటో డ్రైవర్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. నాలుగు రహదారుల కూడలి నుంచి పాతబస్టాండ్ మధ్య ఆటోలను ఇష్టం వచ్చినట్టు నిలుపుదల చేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నవుతున్నాయన్నారు. ప్రధాన రహదారిపై ఆటోలను నిలుపుదల చేసి పాదచారులు, ద్విచక్ర వాహనచోదకులు ఇబ్బందులు కలిగిస్తున్నట్టు పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయన్నారు. నిబంధనలకు తూట్లు పొడిస్తే భారీ జరీమానాలను విధించడం తప్పదన్నారు. మద్యం సేవించి ఆటోలు నడిపిన డ్రైవర్లను జైలు శిక్షతో పాటు జరిమాన విధించి లైసెన్స్ రద్దు చేయడం తప్పదన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లరాదన్నారు.



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ రాజేష్

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

పార్వతీపురం టౌన్: పట్టణంలోని శ్రీసర్వమంగళాదేవి పీఠం ప్రాంగణంలో హోమ సహస్ర చండీయాగంలో భాగంగా పీఠాధిపతి, బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసుశర్మ వేద మంత్రాల మధ్య అమ్మవారితో పాటు కలియుగ దైవం వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వాచనాలు, మండల మండపావాహనం చేయంచారు. అనంతరం అమ్మవారికి అభిషేక సహస్రనామార్చన, సూర్య నమస్కారాలు, శ్రీచక్ర నవావరణార్చన, చండీ సప్తసతీ పారాయణాలు, అరుణ, సౌర, మన్యుసూక్త, సుదర్శన పారాయణాలు చేశారు. సాయంత్రం నుంచి చండీ హోమం, సహస్ర లింగార్చనలు, శతరుద్రీయం, అష్టదిగ్భలి కార్యక్రమాలను రుత్వికులు నిర్వహించారు.

రామ నామ జపం సర్వరోగాలకు మందు వంటిదని ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీశ్రీనివాస నందాస్వామి అన్నారు. శుక్రవారం రాత్రి హోమ సహస్ర చండీ యాగానికి హాజరైన భక్తులనుద్ధేశించి ఆయన మాట్లాడారు. దైవచింతన లేని జీవితం కుళ్లిన శరీరంతో సమానమన్నారు. త్రేతాయుగంలో రాముడు, కలియుగం లో వేంకటేశ్వర మనకు ప్రత్యక్ష దైవాలన్నారు. అనంతరం శ్రీనివాసనందాస్వామిని, కాళిదాసుశర్మతో పాటు, యజ్ఞకర్త రాజీవ్‌రెడ్డి, కుటుంబసభ్యులు ఘనంగా సన్మానించారు.



పూజలు చేస్తున్న రుత్వికులు

ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక

పార్వతీపురం: ఐటీడీఏ ద్వారా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌కు హాజరయ్యే అభ్యర్థులకు అందించే ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక శనివారం నిర్వహించారు. స్థానిక వైటీసీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 292 మంది హాజరుకాగా 195 మందిని నిర్వాహకులు ఎంపిక చేశారు. ఉచిత శిక్షణని సద్వినియోగం చేసుకుని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌లో అర్హత పొందాలని ఈ సందర్భంగా నిర్వాహకులు అభ్యర్థులను కోరారు.



ఎంపికకు హాజరైన అభ్యర్థులు

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శనివారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, పార్వతీపురం మండలం, పట్టణ వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963- 221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ -------- ఫిదా
పద్మశ్రీ ------------------ ------ లై
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి

భూ, నీటి సంరక్షణపై అవగాహన ఉండాలి

● ఏడీఏ చంద్రశేఖర్‌బాబు

పార్వతీపురం టౌన్: భూ, నీటి సంరక్షణపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని భూ సంరక్షణ విభాగం ఏడీఏ పి.చంద్రశేఖర్ బాబు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆత్మ సౌజన్యంతో భూ, నీటి సంరక్షణ పద్ధతులపై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షంపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న ప్రాంతాల్లో మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అధిగ దిగుబడులను సాధించవచ్చన్నారు. ప్రకృతి సిద్ధమైన నీరు, పచ్చిక, పశుగ్రాశం, వృక్ష సంపదను తగిన రీతిలో ఉపయోగించి భూమి కోతకు గురికాకుండా చూడవచ్చన్నారు. ఆధునిక పద్ధతులలో వ్యవసాయం సాగుచేసి రైతులు ఆర్థికంగా బలోపేతమయ్యే అవకాశం ఉందన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌బాబు

ముఖ్యంగా పర్యావరణ సమతుల్యాన్ని పాటించాల్సిన బాధ్యత రైతులపై ఉంద న్నారు. కాంటూరు సేద్యం, వాలుకు అడ్డంగా సేద్యాలతో అధిక దిగుబడులతో పాటు భూమి కోతను అరికట్టవచ్చన్నారు. మెట్ట వ్యవసాయంలో అధిగ దిగుబడులు సాధించాలంటే అంతర పంటలతో ఎంతో మేలన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఏడీఏ కె.తిరుపతిరావు, ఏవోలు భారతి, శీరిష, ఉద్యనవనశాఖ అధికారి కిరణ్మయి, ఆత్మ సాంకేతిక అధికారులు దేవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

నేడు ఎన్ఐవోఎస్ పరీక్షలు

సీతానగరం: మండలంలో ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎన్ఐవోఎస్ పరీక్షలకు వయోజనులు హాజరుకావాలని ఎంపీడీవో శంకరరావు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పరీక్షా పేపర్లను గ్రామ కో ఆర్డనేటర్లకు అందజేశారు. మండలంలో 178 మంది ఈ పరీక్షలకు హాజరుకానున్నట్టు తెలిపారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటప్పల నాయుడు మాట్లాడుతూ వచ్చే నెలతో ముగియనున్న సాక్షరభారత్‌ను కొనసాగించాలని కోరారు.



ప్రశ్న పత్రాలను అందజేస్తున్న ఎంపీడీవో అప్పారావు



ప్రాజెక్టు వద్ద పరిశీలిస్తున్న జేఈ ధనుంజయరావు

పైపుల లీకులను నివారించండి

సీతానగరం: బగ్గందొరవలస పైలట్ ప్రాజెక్టు పైపులైన్లకు లీకులు లేకుండా సరిచేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ ధనుంజయనాయుడు తెలిపారు. శనివారం పైలెట్ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. వర్షాలు కురుస్తుండడంతో ప్రాజెక్టు నుంచి గ్రామాలకు నీరు సరఫరా అయ్యే పైపులైన్లు లీకులు లేకుండా చూసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. బగ్గందొరవలస, తామరఖండి గ్రామాల పైపులైన్లను పరిశీలించారు.

చెరువును తలపిస్తున్న రహదారి

పార్వతీపురం టౌన్: పట్టణంలోని బైపాస్ రహదారిలో వాసవీ లారీ ఓనర్స్ అసోషియేషన్ భవన సమీపంలో వర్షపు నీరు నిలిచిపోయి చెరువును తలపిస్తోంది. రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు బైపాస్ రహదారిపైకి నీరు చేరడంతో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా బైపాస్ రహదారి ఇప్పటికే గోతులమయంగా మారడంతో వాహన చోదకులు పాదచారులు నానా కష్టాలు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకొనే వారే లేరని వాసవీ లారీ ఓనర్స్ అసోషియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వర్షపునీరు మళ్లింపుకు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



బైపాస్ రహదారిపై వర్షపునీరు నిలిచిన దృశ్యం

క్షమాపణ చెప్పేవరకు నిరసన ఆగదు

● ఎమ్మార్పీఎస్ నాయకుడు ఉమామహేశ్వరరావు

పార్వతీపురం టౌన్: గిరిజన, దళితులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి సీహెచ్ ఆదినారాయణరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పేవరకు నిరసనలు ఆగవని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సురగాల ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. శనివారం స్థానిక సౌందర్య థియేటర్ కూడలి నుంచి ఆసుపత్రి కూడలి వరకు ఆయన ఆధ్వర్యంలో దళిత, గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చే శారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గిరిజన, దళితులను అవమాన పరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దురహంకారానికి నిదర్శనమన్నారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీకి వచ్చిన ఆదినారాయణరెడ్డిని ఆ దరించి మంత్రి పదవి కట్టబెట్టింది గిరిజన, దళితులను అవ మానించడానికేనా అని ప్రశ్నించారు. మంత్రిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చ రించారు.



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

సమస్యలను పరిష్కరించండి: ఎమ్మెల్యే

పార్వతీపురం: ఎన్‌సీఎస్ కర్మాగారానికి సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఆర్డీవో బి.సుద ర్శనదొరను కోరారు. శనివారం ఆర్డీవోను కలిసి చెరకు రైతుల సమస్యలతో పాటు రెవెన్యూశాఖ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ ప్రజలు అందిస్తున్న వినతులతో పాటు తన దృష్టికి వస్తున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.

పట్టణంలో భారీ వర్షం



గొడుగుల సహాయంతో వర్షంతో వెళ్తున్న ప్రజలు

పార్వతీపురం టౌన్: పట్టణంలో శనివారం భారీ వర్షం కురిసింది. ఉదయం 6 గంటల నుంచి భారీ వర్షం కురవడంతో ప్రధాన రహధారితో పాటు వీధుల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. ఎట్టకేలకు వరుణుడు కరుణించడంతో గ్రామాల్లో వరి ఊభాలు ఊపందుకున్నాయి. పట్టణం గుండా ప్రవహిస్తున్న వరహాలగెడ్డకు చాలా రోజుల తరువాత వరదనీరు చేరడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మరో గురువారం సాయంత్రం ఓ మోస్తారు వర్షంతో పాటు శుక్రవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖాధికారులు ప్రకటించడంతో పట్టణ ప్రజలతో పాటు రైతుల్లో ఆనందం కనబడుతుంది.



వరహాలగెడ్డలో వరదనీరు చేరిన దృశ్యం

నిషేధిత వస్తువులు విక్రయిస్తే చర్యలు

● ఎస్ఐ హరిబాబునాయుడు

గరుగుబిల్లి: ఆరోగ్యానికి హానికలిగించే నిషేధిత వస్తువులను విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ఎస్.హరిబాబునాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి చిలకాంలో రూ. 4 వేలు విలువ చేసే ఖైనీలు, గుట్కాలను స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో గుట్కా అమ్మకాలతో పాటు గొలుసు దుకాణాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పల్పడితే సమాచారం అందించాలని సూచించారు. అటవంటి వారి పేర్లు రహస్యంగా ఉంచుతామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు.



స్వాధీనం చేసుకున్న గుట్కాలతో ఎస్ఐ హరిబాబునాయుడు

రక్తదానంతో ప్రాణదాతలు కండి

● చిరంజీవి యువత అధ్యక్షుడు

పార్వతీపురం టౌన్: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాలు కావాలని జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు గొర్లి మాధవరావు కోరారు. శనివారం స్థానిక లయన్స్ కల్యాణ మంటపంలో సినీ నటుడు చిరంజీవి 40 సంవత్సరా సినీ జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా లయన్స్ క్లబ్ సహకారంతో మెగా ఫ్యామిలీ సభ్యులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మెగా రక్తదాన శిబిరానికి ఆల్ సినీ ఫ్యాన్స్ సభ్యులు సహాయ సహకారాలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దొగ్గ మోహన్, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఐ.గోపాలరావు, బి.అప్పలన రసయ్య, చిరంజీవి పట్టణ ఫ్యాన్స్ అధ్యక్షుడు పైలా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడు చందక రవి, నాయకులు ముంగర గంగరాజు, శుభలేక శ్రీను, బుగతరాజు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దాతలు

గ్రామస్థాయి సమస్యలు తెలుసుకోండి: ఆర్డీవో

పార్వతీపురం: తహసీల్దార్లు గ్రామాల్లో పర్యటించేటప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో బి.సుదర్శనదొర ఆదేశించారు. శనివారం పార్వతీపురం డివిజన్ పరిధిలో తహసీల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోకి వెళ్లేటప్పుడు ఒకే సమస్యపై దృష్టి కేంద్రీకరించకూడదని, సమస్యలు ఏమైనా ఉంటే చెప్పమని ప్రజలను కోరాలని సూచించారు. రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో అందుతున్న వినతులను పరిశీలించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఏదైనా సమస్యపై వినతిపత్రం అందించేటప్పుడు కొంతమంది వీఆర్‌వోలు ఆ సమస్య పరిష్కరించలేమని అంటున్నట్టు ప్రజలు చెబుతున్నారని, ఇటువంటి వీఆర్‌వోలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని తహసీల్దార్లను ప్రశ్నించారు. వినతి పత్రాలు తీసుకున్న తరువాత క్షేత్రస్థాయిలో సమస్యపై పరిశీలించి సాధ్యాసాధ్యాలు చెప్పాలే తప్ప అర్జీదారులను నొప్పించే విధంగా వీఆర్‌వోలతో పాటు ఏ ఒక్క అధికారి వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో తహసీల్దార్లు, డీటీ చంద్రమౌళి రామకృష్ణ పాల్గొన్నారు.

వేధిస్తున్న కార్యదర్శుల కొరత

● 24 పంచాయతీలకు ఏడుగురే

బలిజిపేట: పంచాయతీ కార్యదర్శుల కొరత వేధిస్తోంది. 24 పంచాయతీలకు కేవలం ఏడుగురు కా ర్యదర్శులు మాత్రమే ఉన్నారు. ఇంటి, నీటిపన్ను, పిం చన్ల పంపిణీ, పారిశుధ్య పర్యవేక్షణ, జనన, మరణ నమోదు తాగునీటి వసతి, ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే పనుల్లో కార్యదర్శుల పాత్ర తప్పనిసరి. మం డలంలో సుమారు 56వేల మంది జనాభకు కార్య దర్శుల సేవలు ప్రశ్నార్థకంగా మారాయి. ప్రధానంగా పింఛన్ల పంపిణీ సమయంలో సిబ్బంది కొరత, సర్వర్లు మొరాయించినప్పుడు వీరి కష్టాలు అన్నీ ఇన్నీ కావు. సిబ్బంది కొరత కారణంగా సకాలంలో పనులు కాని పరిస్థితి ఏర్పడుతుంది. కార్యదర్శులు లేని కార ణంగా కొన్ని గ్రామాల్లో పదో తేదీ వరకు లబ్ధిదా రులకు పింఛన్లు అందని పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులందరిని పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యం చేయాల్సి వస్తుంది. ప్రస్తుతం ఏడుగురు కార్యదర్శులకు మూడు, నాలుగు పంచాయతీల చొప్పున అదనపు బా ధ్యతలు అప్పగించారు. దీంతో వీరిపై పనిభారం అధికం కావ డంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల్లో కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో ఎక్కడు న్నారో, తెలుసుకునేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తుం దని ఆరోపిస్తున్నారు. కార్యదర్శుల కొరతతో పాటు కొంతకాలంగా పంచాయతీ విస్తరణాధికారి పోస్టు ఖాళీగా ఉంది. పంచాయతీలో అభివృద్ధి పర్యవేక్షిం చాల్సిన ఈవోపీఆర్డీ లేకపోవడంతో సర్పంచ్‌లు, కా ర్యదర్శులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న తాధికారులు స్పందించి మండలంలో కార్యదర్శులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.



బలిజిపేట ఎంపీడీవో కార్యాలయం

ఒడిశా

కుండపోత


రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీరు

రాయగడ: రాయగడలో శనివారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. సుమారు గంటపాటు కురిసిన ఈ వర్షంతో కాలువలు పొంగి మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. ఈ దుర్గంధం ఇండ్లలోనికి వ్యాపించడంతో ప్రజలు ముక్కు మూసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానిక స్టేట్‌బ్యాంకువద్ద రోడ్డుపైకి నీరు చేరడంతో ఆ ప్రాంతమంతా చెరువును తలపించింది. దీంతో వాహనచోదకులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.

బీజేపీ నాయకుల రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

పర్లాకిమిడి : వంటగ్యాస్‌ను అధిక ధరకు విక్రయిస్తున్నారని బీజేపీ నాయకులు శనివారం పాతఫైర్‌స్టేషన్ జంక్షన్‌లో ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వంటగ్యాస్‌పై రూ.30 నుంచి రూ.50 వరకూ ఎంఆర్‌పీ ధరపై అదనంగా తీసుకుంటున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి.వెంకటరమణ ఆరోపించారు. కార్యక్రమంలో బిజెపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఫొట్రోగఫీ దినోత్సవం


ఆర్‌ఎంసీ ప్రాంగణంలో ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

పర్లాకిమిడి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పర్లాకిమిడి ఆర్‌ఎంసీ ప్రాంగణంలో ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను జిల్లా ఫొటోగ్రఫీ సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఫొటోగ్రఫీ అధ్యక్షుడు విశ్వనాథ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట,కొత్తూరు మండలాలతో పాటు గజపతి జిల్లాకు చెందిన పలువురు ఫొటోగ్రాఫర్లు వారి వారి ఛాయాచిత్రాలను ప్రదర్శించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పర్లాకిమిడి మీదుగా పాతపట్నంలో కూడా ర్యాలీ జరిపారు.

రాయగడ సిగలో ప్లానెటోరియం

కనుల ముందే సౌర మండలం


ప్లానిటోరియం ప్రారంభిస్తున్న జిన్ను, భాస్కరరావు తదితరులు

రాయగడ: అంతరిక్షంలోని గ్రహాల గమనం, సౌరమండల స్థితిగతులను కనుల ముందు సాక్షాత్కరింపజేసే ప్లానిటోరియం రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ తర్వాత రాయగడలో ఏర్పాటు కావడం చాలా గర్వకారణమని రాజ్యసభ సభ్యులు నెక్కంటి భాస్కరరావు అన్నారు. శనివారం స్థానిక పురపాలక కార్యాలయ ఆవరణలో ఉన్న పాత కేంద్రీయ విద్యాలయ భవనంలో ఏర్పాటుచేసిన ప్లానిటోరియాన్ని ఎంపీ జిన్నుహిక్కాకతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక టౌన్ హాలులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ ప్లానిటోరియం ఏర్పాటుతో విద్యార్థులు వైజ్ఞానికపరంగా సౌరమండలంలోని గ్రహాలు, నక్షత్రాలు స్థితిగతులను తెలుసుకోగలరన్నారు. నవీన్ సర్కారు రాయగడ జిల్లాను అన్ని విధాలా ప్రగతిపథంలో నడిపేందుకు దృఢ నిశ్చయంతో ఉందన్నారు. జిల్లాను పర్యాటకరంగంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలి పారు. త్వరలో పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రచి స్తున్నామని తెలిపారు. జిల్లాపాలనాధికారిణి పూనంగుహతపాస్‌కుమార్ మాట్లాడు తూ పెద్ద, పెద్ద నగరాల్లో ఉండే ప్లానిటోరియం మన పట్టణంలో ఏర్పాటు కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్లానటోరియంలో సోమవారం తప్ప మిగతారోజుల్లో ప్రతిరోజు 7 షోలు ప్రదర్శింపబడతాయన్నారు. ఈ ప్రదర్శనలు ఇంగ్లీషు, హిందీ ,ఒడియా భాషల్లో ఉంటాయన్నారు. కార్యక్రమంలో బిసంకటక్ ఎమ్మెల్యే జగన్నాథ సారక, పురపాలక అధ్యక్షురాలు వి.గౌరిజయంతి, ఉపాధ్యక్షుడు డాక్టర్ నిరంజన్ బక్షిపాత్ర వివిధ విభాగాల అధికారులు, కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడిగంజి పడి విద్యార్థినికి గాయాలు

పర్లాకిమిడి : కాశీనగర్ కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహంలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని సరోజిని శబరొ అనే బాలిక మోకాలిపై వేడి గంజి పడడంతో గాయాలపాలైంది. ఈ సంఘటన జరిగి నాలుగురోజులైనా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వసతి గృహ సిబ్బంది విద్యార్థిని చే అన్నం వండించి వార్చుతుండగా ఈ సంఘటన జరిగింది. దీంతో దగ్గరున్న ఆసుపత్రిలో విద్యార్థినికి చికిత్స జరిపించి వసతిగృహంలోకి తీసుకొచ్చారు. ఈ విషయం బయటకు తెలియడంతో విలేకరులు వసతిగృహానికి వెళ్లి విద్యార్థిని ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీడీవో మనోరంజ్‌సాహు అక్కడకు వెళ్లి విద్యార్థిని ప్రశ్నించి బాలికను తిరిగి ఆసుపత్రికి తరలించారు. జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ అనంచరణ్‌పాత్రో బాలికను పరిశీలించి ఆమె పరిస్థితిపై వైద్యులు గోలక్‌మిశ్రోతో మాట్లాడారు. బాలిక కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరి వసతి గృహ సిబ్బంది తమకు తెలియజేయలేదని, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని, లేదంటే ఆందోళన చేపడతానని అధికారులను హెచ్చరించారు.

అనారోగ్యంతో చిన్నారి మృతి

పర్లాకిమిడి : ప్రభుత్వ ఆసుపత్రిలో మూడురోజుల చిన్నారి శనివారం మృతిచెందింది. ఈ నెల 17వతేదీన గజపతి జిల్లా సైలాడకు చెందిన పద్మ అనే మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చింది. శుక్రవారం నుంచి పసిపాప అనారోగ్యంతో బాధపడుతున్నా వైద్యులు పట్టించుకోలేదని, ఈ కారణంగానే బిడ్డ మృతి చెందిందని బాధితురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా ముఖ్య వైద్యాధికారిని ప్రశ్నించగా, ఈ విషయంపై దర్యాప్తు జరుపుతున్నామని, వివరాలు సేకరించి అధికారికి తెలియజేస్తామని తెలిపారు.

30 శాతం రాయితీపై వస్త్రాలు

రాయగడ: పట్టణంలో కో-ఆప్టెక్స్ 38 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 30 శాతం రాయితీపై వస్త్రాలు అందిస్తున్నామని కో-ఆప్టెక్స్ ప్రాంతీయ మేనేజర్ కె.అరుల్‌రాజన్ అన్నారు. వచ్చేనెల 14 వరకు రాయితీ అందిస్తున్నామన్నారు. ఈ రాయితీ కార్యక్రమాన్ని స్థానిక జీబీఎం ఉన్నతపాఠశాల తాత్కాలిక హెచ్ంఎ బాబురావు మహంతి ప్రారంభించారు. కార్యక్రమంలో, రాజన్, ఉత్పత్తుల మేనేజర్ డి.రమణ, రాయగడ శాఖ మేనేజర్ బి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పసిపాపను కాపాడిన చైల్డ్‌లైన్

పర్లాకిమిడి : మతిస్థిమితం లేని ఓ మహిళ బిడ్డను చేతపట్టుకొని గజపతి జిల్లా రామగిరి ప్రాంతంలో తిరుగుతుండగా గ్రామస్థులు గమనించి జిల్లా చైల్డ్‌లైన్ అధికారులకు సమాచారం అందించారు. జిల్లా చైల్డ్‌లైన్ అధికారి ప్రదీప్‌కుమార్ తన సిబ్బందితో ఆ గ్రామానికి చేరుకొని ఆ పాపను తీసుకున్నారు.

మద్యం దుకాణాన్ని ఎత్తివేయండి

ధర్నా చేపట్టిన మహిళలు


మద్యం దుకాణం ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

సాలూరు: పట్టణంలోని బంగారమ్మపేట రోడ్డులో నిర్వహిస్తున్న చౌదరివైన్స్ షాపును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు శనివారం ఆందోళన చేపట్టారు. బంగారమ్మపేట, కూర్మరాజుపేట గ్రామాలు, వెంకటేశ్వర కాలనీకి చెందిన మహిళలు మద్యం దుకాణం ఎదుట ధర్నా నిర్వహించారు. మద్యం దుకాణంలోకి చొరబడేందుకు మహిళలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. మద్యం దుకాణం బోర్డులను మహిళలు తొలగించారు. మద్యం దుకాణం ఏర్పాటు చేసినప్పటి నుంచి బంగారమ్మపేట రోడ్డులో నడవలేక పోతున్నామని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడి, జూనియర్ కాలేజీ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దని గతంలో కోరామన్నారు. ఆగస్టు7 తర్వాత మార్చేస్తామని చెప్పి మద్యం వ్యాపారులు ఇప్పటి వరకు దుకాణం తొలగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తొలగించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మద్యం షాపు నిర్వాహకులతో మాట్లాడి షాపును తొలగించేలా చర్యలు చేపడతామని ఎస్ఐలు గణేష్, డీడీ నాయుడు చెప్పారు. ఆందోళన విరమించాలని మహిళలను కోరారు. మహిళలు చేపట్టిన ధర్నాకు టీడీపీ మండల నేత ఆముదాల పరమేశు, సీపీఎం నేత మర్రి శ్రీను, స్ఫూర్తి మహిళా సంఘం అధ్యక్షురాలు బి.రాధ మద్దతు తెలిపారు. మద్యం షాపు ఎత్తివేయాలని నిర్వాహకులను కోరారు.

సమస్యలు తక్షణమే పరిష్కరించండి

● రెవెన్యూ, హౌసింగ్, ఐసీడీఎస్ అధికారులతో సమావేశం
● జేసీ 2 నాగేశ్వరరావు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ, ఐసీడీఎస్, హౌసింగుకు సంబంధించి రెవెన్యూ పరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జేసీ-2 కె.నాగేశ్వరరావు చెప్పారు. ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్లు, ఉపతహసీల్దార్లు, ఐసీడీఎస్, హౌసింగ్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ భవనాలకు సంబంధించి వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలన్నారు. నిధులు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు స్థల సమీకరణకు ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పథకాల కింద నిర్మితమవుతున్న గృహ నిర్మాణాలకు అవసరమైన ఎల్‌పీసీ (ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్)ల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పారు. దీనిని జాప్యం లేకుండా చూడాలని సూచించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి బయోమెట్రిక్ ఫెయిల్యూర్ కేసులకు వీఆర్వో, వీఆర్‌ఏ అథ్లటికేషన్ ద్వారా లబ్ధిదారులకు సరుకులు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవో శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ఆహార సలహా సంఘ సమా వేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. పౌర సరఫరాల మిస్సింగ్ యూనిట్స్ నివేదిక పంపా లన్నారు. సర్వేయర్లు అంతా ఎఫ్‌లైన్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనాథరైజ్డు లేఔట్లుపై నివేదిక ఇవ్వాలన్నారు. పలు పత్రికల్లో, వార్త చానళ్లల్లో వచ్చే కథనాలపై వెంటనే స్పందిం చాలన్నారు. ఇసుక రీచ్‌ల్లో విధిగా మోనటరింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా స్కాలర్‌షిప్‌లు

చీపురుపల్లి: బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భోగాపురపు వాయునందన శర్మ తెలిపారు. పట్టణంలోని ఒక నివాసంలో బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాళ్లకూరి వేణుగోపాల్ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి నుంచి పీజీ చదువుతున్న విద్యార్థులకు భారతి పథకం ద్వారా స్కాలర్‌షిప్‌లు అందజేస్తారన్నారు. వీటికి సెప్టెంబర్ 30లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 60 ఏళ్లు దాటిన పేద బ్రాహ్మణులకు కాశ్యప పథకం ద్వారా పింఛను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ నాయకులు గొల్లపూడి సత్యనారాయణ మూర్తి, తరిగొప్పుల సుధాకరరావు, దువ్వూరి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

'వేద' చర్చలు విఫలం

పూసపాటిరేగ: విజయనగరంలో డీసీఎల్ పి.వెంకటరత్నం ఆధ్వర్యంలో వేద పరిశ్రమ కార్మికులకు, యాజమాన్యానికి మధ్య శనివారం జరిగిన చర్చలు విఫలమయ్యాయి. కార్మికులు తమకు వేద బయో ఫ్యూయల్ పరిశ్రమ తరఫున నియామక పత్రాలను అందజేయాలని తెలపగా.. తాము వేద రీసోర్సు పేరున మాత్రమే అందజేస్తామని యాజమాన్యం స్పష్టం చేసింది. అదే విధంగా తమకు వేతనాల విషయంలోనూ విబేధం తలెత్తింది. చర్చల్లో ఏఐఎఫ్‌టీయూ నాయకులు గణేష్‌పాండా, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులు మూర్తి, కేవీ రావు పాల్గొన్నారు.

నేడు తోటపల్లి ప్రాజెక్టును సందర్శించనున్న ఎంపీల బృందం

పార్వతీపురం: తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టును పార్లమెంటరీ సభ్యుల బృందం ఆదివారం పరిశీలించనుంది. శనివారం విశాఖపట్నంలో ప్రాజెక్టుపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించింది. అనంతరం క్షేత్రస్థాయిలో ప్రాజెక్టును పరిశీలించాలని ఎంపీలు నిర్ణయించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను చేపడుతున్నట్లు అధికార వర్గాల సమాచారం.

ఆంధ్రజ్యోతి ఆదివారం క్లాసిఫైడ్స్

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

Available Categories List

AUTOMOTIVE · HOME NEEDS · BUSINESS SERVICES · PROFESSIONAL SERVICES · BUILDING & CONSSTRUCTION · PEOPLE CARE · BEUTY & PERSONAL CARE · REAL ESTATE · COMPUTERS · TO-LET · CELL POINTS · TOURS &TRAVELS · EDUCATION · JOBS · HEALTH CARE · COLOUR CLASSIFIEDS & MORE

AGRICULTURE

FERTILISERS

ధనలక్ష్మి ఫెర్టిలైజర్స్ మావద్ద syngenta వారి పురుగుల మందులు విత్తనములు హోల్‌సేల్ ధరలకే లభించును. VZM,VSP,SKLM అధీకృత పంపిణీదారులు,తుపాకుల వీధి,ఎమ్.ఆర్.కాలేజీ ఎదురుగా,విజయనగరం, 08922-226342,9391223417 AJS-334939

NURSERY

కన్నా నర్సరీగార్డెన్స్ తైవాన్ రెడ్‌లేడి,786 బొప్పాయి,PKM1 మునగ మామిడి 50/- టు 500/- వరకు జీడి మరియు సరుగుడు,నీలగిరి లోన్స్,ఎర్రచందనం,శ్రీగంధం అన్ని రకముల ఎవెన్యు గార్డెన్ మొక్కలు లభించును.సంప్ర॥ కన్నాగారు,రాయపురాజుపేట, కొత్తవలస టు ఎస్.కోట రోడ్,విజయనగరం,8897751412 AJS-337395

ASTROLOGY

శ్రీ లలితా జ్యోతిష్యాలయం శ్రీ విశ్వనాథసాయి శ్రీనివాస్ శాస్త్రి పంచాంగకర్త జ్యోతిష్య,ఆగమ,వాస్తు,సాముద్రిక,శాస్త్రజ్ఞులు 20-18/1 ఫ్లాట్‌నెం.34 శ్రీరామునగర్ కాలనీ, ధర్మపురి రోడ్, VZM 7396017662 AJS-334940

AUTO MOBILES

VEHICLE FOR SALE

కార్తికేయ మోటార్స్. మా వద్ద 2 వీలర్స్ అమ్మబడును. మరియు కొనబడును. ఫైనాన్స్ సదుపాయం కలదు. ఎన్.సి.ఎస్.థియేటర్ ప్రక్కన, విజయనగరం. 9908939988. AJS-334886

సూర్యతేజ ఏజెన్సీ. మా వద్ద మినీ ట్రాక్టర్స్,పవం టిల్లర్స్,వరికోత యంత్రం,స్పేర్స్ మరియు సర్వీసు ఇవ్వబడును.కొత్తఅగ్రహారం,ICICI Bank, Beside,VZM,08922-232733,9866792877 AJS-334877

సిరి ఆటో ఏజెన్సీస్ మావద్ద ఫెర్గుసన్,మహేంద్ర, స్వరాజ్,ఐషర్ అన్నిరకముల ట్రాక్టర్ స్పేర్స్ మరియు ఇంజన్ స్పేర్స్ అమ్మబడును. తిరుమల హాస్పటల్ ఎదురుగా VZM-9676085399-08922278786 AJS-334941

VEHICLE FOR HIRE

సాయి గణేష్ ట్రావెల్స్. మా వద్ద కార్లు,బస్సులు,అద్దెకు కలవు మరియు బస్సు,ట్రైన్,విమాన సర్వీసుల టిక్కెట్లు లభించును. టిటిడి ఆన్‌లైన్ టిక్కెట్స్,షిరిడిలో రూమ్స్ ఆన్‌లైన్ బుకింగ్ చేయబడును.పిఎస్‌ఆర్ కాంప్లెక్స్ మయూరి టిఫిన్స్ ప్రక్కన,VZM,9346424024,08922277444 AJS-360336

BEAUTY CARE

ఐశ్వర్య బ్యూటీపార్లర్ :మావద్ద అన్నిరకముల బ్యూటిషియన్ పరికరములతో,నూతన విధానంతో మేకప్ చేయబడును.ట్రైనింగ్ ఇవ్వబడును.9490377210 AJS-334884

MENS CARE

పవిత్ర హెయిర్‌స్టైల్ A/c, జెంట్స్ బ్యూటీ క్లినిక్. బాడీమసాజ్, ఫేషియల్, హెయిర్‌కటింగ్. అన్ని శుభ కార్యములకు జెంట్స్‌కు మేకప్ వేయబడును. శివాలయంవీధి, విజయనగరం. 9849646974, 9948236774. AJS-360331

TAILORING

సందీప్‌టైలర్స్ మా వద్ద సూట్స్, సఫారీ ఫ్యాంట్స్, ఫ్యాంట్స్, షర్ట్స్, ఇంకా మరెన్నో పురుషులకు అన్ని రకముల దుస్తులు కుట్టబడును. సూట్స్ మా ప్రత్యేకత. ఫస్ట్‌ఫ్లోర్, నాని కాంప్లెక్స్, ఎం.జి.రోడ్, విజయనగరం. సెల్: 9912562084. AJS-360330

BUSINESS SERVICESS

AQUARIUM

శ్రీసాయి ఆక్వేరియం: మావద్ద అన్నిరకముల కలర్‌ఫిష్,ఆక్వేరియం బాక్స్,ఇంపోర్టెంట్ బాక్స్ మరియు అన్నిరకముల ఆక్వేరియం మెటీరియల్ లభించును. శివాలయం వీధి,లవ్లీ హెయిర్‌స్టైల్ మేడమీద VZM,8019520127 AJS-334887

LOANS

We Deal All Type of Bank's Home Loans, Mortgage Business Personal, Plot Purchage, Construcation Loans,Take Over Loans BT+Topup Loans Pvt Finance 7995967873 AJS-334883

BUILDING MATERIALS

MARBLE & TILES

రవిరాజ్ మార్బుల్స్, మావద్ద గ్రానైట్,గార్డెన్ టైల్స్,ఫోర్ టైల్స్, నేమ్ ప్లేట్స్ మరియు మెటీరియల్ కాంట్రాక్ట్ చేయబడును. మా ప్రత్యేకత కడప గ్రానైట్స్‌తో కిచెన్ ఫ్లాట్‌ఫాం తయారు చేయబడును. టిటిడి కళ్యాణమండపం ఎదురుగా VZM:08922-222807 NSN.Raju9400@gmail.com AJS-334942

HARDWARE & PAINTS

గాంధీఅమిల్‌స్టోర్స్. మా వద్ద అన్ని రకముల హార్డ్‌వేర్ మరియు సబ్ మెర్సిబుల్ పంపుసెట్లు మరియు అన్ని రకముల మిల్లుల స్పేర్స్ లభించును. కన్యకా పరమేశ్వరి కోవెల దరి, విజయనగరం 08922-227557, 08922-224624 AJS-360332

COMPUTERS

SERVICE CENTER

కంప్యూటర్ సర్వీసింగ్ @200, ల్యాప్‌టాప్ సర్వీసింగ్@350 కాట్రేజ్ రిఫిల్లింగ్ @ 250, మోనిటర్,ప్రింటర్,స్కానర్,UPS ఇన్వర్టర్స్ కూడా సర్వీసింగ్ చేయబడును. సెల్:9346424937, 08922-229856, Old BusStand Opp.కొత్తకోవెల,విజయనగరం AJS-337398

CLOTH STORES

మహావీర్ వారి M Square **షోరూమ్** మావద్ద క్లాత్& రెడీమేడ్ Visit For Excusive Veraitees &Branded Items Opp.Indian Bank, M.G.Road, VZM 9112345611-9848145351 AJS-360333

సుదర్శన్ షాపీ, మెయిన్ రోడ్,పార్వతీపురం, విజయనగరం,ఫోన్:08963-220666, ప్రొ॥కె.కుమార్‌రాజ,సెల్:9490663659, జి.సాయిష్,90320 833981 AJS-360654

HOME NEEDS

ELECTRICAL & ELECTRONICS

భాను ఎలక్ట్రానిక్స్. మా వద్ద సోలార్ ఇన్వర్టర్స్, రూఫ్‌టాఫ్ & పవర్ ప్రాజెక్ట్స్, స్ట్రీట్‌లైట్స్ అమ్మబడును. మరియు సర్వీసింగ్ సదుపాయం కలదు. సెల్:9885874564 AJS-334888

FURNITURE & ELECTRONICS

సౌందర్యమాల్:ఎలక్ట్రానిక్స్ & ఫర్నిచర్, కాంప్లెక్స్ దగ్గర,కరూర్‌వైశ్యబ్యాంక్ బిల్డింగ్ ,పార్వతీపురం.ఫోన్:221483 ప్రొ॥ఎస్.కె. విశ్వనాథం, సెల్:9440366013 AJS-360655

Living Comforts Furniture World మావద్ద imported dining,Sofasets,Living Room, Office,Furniture హోల్‌సేల్ ధరలకే లభించును. రింగ్‌రోడ్,దాసన్నపేట ,రైతుబజార్VZM-9490494949 AJS-360339

శ్రీ మలేషియా ఫర్నీచర్స్ మావద్ద అన్నిరకముల ఫర్నీచర్స్, సోఫాసెట్స్,లివింగ్ రూమ్స్,ఆఫీస్ ఫర్నీచర్స్,సేల్స్& సర్వీస్ హోల్‌సేల్ ధరలకే మావద్ద దొరుకును. భాష్యంస్కూల్ ప్రక్కన 100 ఫీట్ రింగ్‌రోడ్,VZM-9441155628,08922-224699 AJS-360334

INTERIOR DECORATORS

బంగారమ్మ ఫర్నీషింగ్ హౌస్ మావద్ద అన్నిరకముల కర్టీన్ క్లాత్,బెడ్‌షీట్స్,పిల్లోకవర్స్,టివి కవర్స్,కార్‌పేట్స్, సోఫాబేక్, కిడ్స్ ఐటమ్స్,టవల్స్ హోల్‌సేల్ ధరలకే లభించును. VZM-9848145323-08922-222716 AJS-334943

REPAIR CENTER

స్వాతి రిఫ్రిజిరేషన్ కంపెనీ. ఎ.సి, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్, ఫ్రీ సర్వీస్, రిపేర్ చేయబడును. స్పేర్ పార్ట్స్, హోమ్ సర్వీస్ చేయబడును. కాంటాక్ట్: 8885046946, 08922-230018. రైల్వే షాపింగ్ కాంప్లెక్స్, విజయనగరం. AJS-337399

PROVISIONS

రాజేష్ జనరల్ స్టోర్స్ మావద్ద అన్నిరకముల కిరాణా,జనరల్స్ సామాన్లు లభించును.డోర్ డెలివెరి సదుపాయం మరియు 500రూ॥,1000రూ॥ కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతి ఇవ్వబడును.ధర్మపురిరోడ్,రింగ్ రోడ్ జంక్షన్ VZM:9866025178,7032277766 AJS-334944

శ్రీముత్యాలమ్మ డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ మావద్ద అన్నిరకముల కిరాణా,జనరల్స్ హోల్‌సేల్ ధరలకే లభించును. డోర్ డెలివరీ సదుపాయం కలదు. అయ్యన్నపేట రోడ్, పాల్‌నగర్ జంక్షన్, VZM-8897879829,9652560190 AJS-360335

HEALTH

గురుకృప ఆయుర్వేద వైద్యశాల హెల్త్ & యూత్ ప్యాకేజీ, ఒబెసిటీ ప్యాకేజీ, జాయింట్ ప్యాకేజీ, సోరియాసిస్, విజయనగరం. Cont: 8885493487, 08922-233487 AJS_373600

EDUCATION

BOOKS & STATIONERY

రవ్వా అప్పలనర్సింహులు సన్స్ మావద్ద అన్నిరకముల బుక్స్, స్టేషనరీ& గిఫ్ట్ ఆర్టికల్స్ హోల్‌సేల్& రిటైల్ ధరలకే లభించును. MGరోడ్,VZM-9490302200, 08922-225210 AJS-334945

COACHING CENTER

Sri Sai Saraswathi Coaching Center: Our Offering Sainik School, Military School, Navodaya, RIMC (Dehradun), Cell: 7659032186, 7569303075. AJS-334885

భువన్ అకాడమీ 100% ఉత్తీర్ణత డైరెక్ట్‌గా 10వ తరగతి, ఒకే ఏడాదిలో (+2) ఇంటర్ B.A,B.Com,B.Sc,BCA,B.B.A,CLIS,BLISC,MA, M.Com,M.Sc, MBA,MSW,MLIC,Diploma,P.G. బి.బ్లాక్ పి.యస్.ఆర్.కాంప్లెక్స్ హోటల్ మయూరి వెనుక VZM 939688883, 9392488883 AJS-360337

JEWELLERY

శ్రీ సూర్య కంపెనీ జ్యూయలర్స్. మా వద్ద 916 BSI 22 CT ఆభరణములు హోల్‌సేల్ & రిటైల్ ధరలకే లభించును, వెండి నగల వ్యాపారం. అన్ని రకముల శుభకార్యములకు మీ ఆర్డర్‌పై బంగారు, వెండి నగలు తయారు చేయబడును. కన్యకా పరమేశ్వరి కోవెల దరి, ఎం.జి.రోడ్, విజయనగరం. 9490586061, 08922-220224. AJS-334947

REAL ESTATES

PLOT FOR SALE

అంతర జాతీయ విమానాశ్రయానికి చేరువులో జాతీయ రహదారికి ఆనుకొని కమర్షియల్ అనుగుణంగా ప్లాట్స్ అమ్మకమునకు కలవు. మంచి వస్తు.లోన్ సౌకర్యం. సులభ వాయిదాల సౌకర్యం కలదు. Sri Gayathri Infra India PVT.Ltd. Ring RoadBeside, Spencers:Near Bhashyam School,Vizianagaram.Off:Phone:08922-277456 AJS-337396

★**గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్** భోగాపురం, అక్కివరం, తగరపువలస, లెండి కాలేజ్ జొన్నాడ జంక్షన్, భీమిలి పెద ఉప్పాడ, కొత్తవలస ఏరియాలలో ఉడా లే-అవుట్ L.P. ప్లాట్లు, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం. సంప్ర॥ 8328487860, 9177367188. AJV_ 2972

FLAT FOR SALE

AA-BHOOMI మావద్ద అతి తక్కువ ధరలకే ప్లాట్స్ లభించును VZM కు అతి తక్కువ దూరంలో గల రామనారాణం టెంపుల్,గొట్లాం,నరవ,రోళ్లవాక నందు ప్లాట్స్ కలవు. R&B జంక్షన్,ప్లాట్ నెం.107, C.B కాలనీ,.9912355350 AJS-360338

WEDDING NEEDS

JSM Lighting's & Supplers : A to Z Decorations, D.J & Flying Systems Available.K.L.Puram, VZM. Contact: 9908254155, 9959339958 AJS-334878

శ్రీ లక్ష్మిగణపతి సప్లయర్స్. మీ వివాహాది శుభకార్యాలకు, పెళ్లిళ్లకు,సప్లయర్స్ లభించును. నీటిపారుదల ఆఫీస్ ఎదురుగా,ఎస్.కోట రోడ్, కణపాక,9676339913,8500133898 AJS-334948

FUNCTION HALL

విశ్వశాంతి క్షేత్రం అతీతమైన,మహిమాన్వితమైన, మహోన్నతమైన దైవాన్ని నేనే. నన్నునేనే అపరిమితంగా ప్రేమించుకుంటున్నాను. గురూజీ... అంతరంగ విజ్ఞానజ్యోతి. మీ వివాహాది శుభకార్యలకు సంప్రదించండి. NSR ఫంక్షన్‌హాల్.వుడ కాలనీ,దుప్పాడ రోడ్,విజయనగరం. సెల్:9533222278 AJS-337397

NMFTI/ ద ఫిల్మ్ ఇనిస్టిట్యూట్

నటన మీ ప్రాణమా? దర్శకత్వం మీకిష్టమా? అయితే మీకోసమే నటన ,దర్శకత్వంలో ఉత్తమ శిక్షణనిచ్చి, మీ ప్రతిభని ప్రపంచానికి చూపడానికి తొలిసారిగా విజయనగరంలో NMFTI స్థాపించబడినది.నేడే చేరండి. సత్తా చాటండి. ఫోన్:9959690034,9573730479 AJS-382906

PEOPLE CARE

పుట్టిన తేదీన బట్టి రాజకీయ,విదేశ, ఉద్యోగ, విద్య,వివాహములకు మరియు మీ పేరులోఉన్న దోశాలకు పరిష్కారం చెప్పబడును.సెల్ :9010168196 నాగలక్ష్మి జ్యోతిష్యాలయం AJS



కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

గిరిజన యూనివర్సిటీ బిల్లును ఆమోదింపజేయండి

● కేంద్రమంత్రి సుజనాకు ఎమ్మెల్యే లలితకుమారి వినతి

కొత్తవలస: గిరిజన యూనివర్సిటీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా కృషి చేయాలని కేంద్రమంత్రి సుజనాచౌదరిని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కోరారు. శనివారం ఆమె.. అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్‌తో కలిసి కేంద్ర మంత్రిని విశాఖలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న హామీ మేరకు గిరిజన యూనివర్సిటీని రాష్ట్రానికి మంజూరయ్యిందన్నారు. అయితే ఏర్పాటుకు పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందాలని తెలిపారు. బిల్లు ఆమోదం పొందితే కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. కావున బిల్లు ఆమోదానికి చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించారు. ఆమె వెంట టీడీపీ నేతలు గొంప దుర్గా ఉమేష్, రాముడు ఉన్నారు.

దత్తత పిల్లలపై శ్రద్ధ వహించాలి

విజయనగరం రూరల్ : శిశుగృహ ద్వారా దత్తత పొందిన చిన్నారులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్సు సూచించా రు. శనివారం ఆయన శిశుగృహ కార్యాలయంలో ఆనంతపురం జిల్లాకు చెందిన దంపతులు సంతోషి, కృష్ణారావుకు ఆడ శిశువును దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత జరగాలన్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే చిన్నారులను దత్తత ఇస్తామన్నారు. కార్యక్రమంలో డీసీపీయూ మేనేజర్ బీహెచ్ లక్ష్మి, శిశు గృహ నిర్వాహకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో గెలుపు టీడీపీదే

● ఉన్మాదిలా వ్యవహరిస్తున్న జగన్

● టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మమ్ముల


రామభద్రపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం విజయఢంకా మోగిస్తుందని టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన బొబ్బిలిలోని టీడీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. జగన్ మతిభ్రమించి ఉన్మాదిలా వ్యవ హరిస్తున్నాడని విమర్శించారు. అభివృద్ధి నిరోధకుడుగా తయారయ్యాడని ధ్వజమెత్తారు. రాష్ట్రం రూ.16 వేల కోట్ల లోటుబడ్జెట్‌తో విడిపోయినప్పటికీ సీఎం చంద్రబాబు.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. త్వరలో నిరుద్యోగ భృతి అమలు చేయనున్నారన్నారు. ముఖ్యమంత్రిని కాల్చి చంపాలని, దుస్తులు ఊడదీయిస్తానని, కలెక్టర్, పోలీసుల ఉద్యోగాలు ఊడగొడతానని జగన్ బెదిరించడం ఎంతవరకు సబబన్నారు. ఇటువంటి వ్యక్తిని సాంఘిక బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎన్‌టీ యూసీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆర్‌జె శేఖర్, మండల అధ్యక్షుడు ఉమ్మిరెడ్డి సింహాచలం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సన్యాసిరావు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న మమ్ముల

గురకే కదా అని.. నిర్లక్ష్యం చేస్తే!





- భారీ మూల్యం చెల్లించాల్సిందే
- పక్షవాతం, గుండెజబ్బులు వచ్చే అవకాశం
- చిన్నపాటి జాగ్రత్తలతో గురకకు చెక్

శృంగవరపుకోట రూరల్ : గురక.. ఈ మాట వింటేనే చాలా మందికి నిద్ర పట్టదు.. గురక పెట్టేవాడి పక్కన పడుకొనేందుకు నిరాకరిస్తారు. మంచం లేకపోయినా పర్వాలేదు... కటిక నేలమీదనే పడుకుంటాను... ఇదీ నిత్యం చాలా వరకు ఇళ్లల్లో వినిపించే మాటలు... అయితే గురకపెట్టి పడుకునేవారికి మాత్రం ఇవేమి పట్టవు. ఏవరికి ఇబ్బంది అయితేనేం మన నిద్ర మనం చేసేద్దాం అంటూ పెద్దపెద్ద సైరన్ మోతమోగిస్తుంటారు.. ఇది ఇలాగే కొనసాగుతునే ఉంటుంది. ఇలాంటి వారిలో వివిధ రకాల వ్యాధులు ప్రబలతాయి. ఇవి వేరే కారణాల వల్ల వస్తున్నాయని చాలా మది భావిస్తారు తప్పా తమ గురకజబ్బు వల్లేనని ఇసుమంతైనా అనుమానం రాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. గురకమహాశయులారా అవేంటో తెలుసుకోవాలంటే ఆంధ్రజ్యోతి అందిస్తున్న ఈ కథనం చదవండి.. పొంచి ఉన్న ముప్పును తెలుసుకోవడం పాటు వాటిని నియంత్రించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలు తెలుసుకోండి

గురకతో కలిగే నష్టం...

చాలా మంది పెద్దగా గురకపెట్టి నిద్రపోతారు. దీని వల్ల నిద్రలో శ్వాసకు అటంకం కలిగించే స్లిప్ ఆప్నియా సమస్యకు సంకేతం కావోచ్చని అంటున్నారు ఆరోగ్యనిపుణులు. ఈ స్లిప్ ఆప్నియా క్రమక్రమంగా పక్షవాతం, అధికరక్తపోటు, గుండెజబ్బులకు దారితీస్తాయని చెబుతున్నారు. స్లిప్ ఆప్నియా మెదడుపై కూడా ప్రభావం చూపుతుంది. దీని వల్ల మతిమరుపు, ఏకాగ్రత దెబ్బతింటుంది.

ఎలా వస్తుందంటే...

గురక అధిక ఉబకాయులకు, దీర్ఘకాలంగా ముక్కుదిబ్బడ ఉన్నవారికి, నిద్రమాత్రలు వేసుకొనే వారిలో గురకజబ్బు అధికంగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

గురకతో జాగ్రత్త అవసరం...




గురకను చాలమంది నిర్లక్ష్యం చేస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. వీలైనంత వరకు గురకను తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. లేదంటే స్లీప్ఆప్నియాతో పాటు వివిధ రకాల ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. గురకను నివారించుకోవడానికి ముక్కు సర్జరీ చేరుకోవడంతో పాటు వెల్లకిల కాకుండా కుడి, ఎడమవైపు తిరిగి పడుకోవాలి.

- డాక్టర్ ఎస్వి.సత్యశేఖర్, మాస్టర్ఆప్సర్జన్, ఎస్.కోట.

ఎలా జయించాలి...

ఇన్ని అనర్థాలను తెచ్చిపెట్టే గురకను ఎలా నియంత్రించాలో తెలుసుకుందాం. తొలుత మన బరువును తగ్గించుకోవడం తద్వారా గురక క్రమేపీ తగ్గుతుంది. ● అల్కాహాల్ అలవాటు ఉన్న వారు పూర్తి మానేయాలి. అలర్జీతో బాధపడేవారు ముక్కుతో పిల్చుకొనే మందులను వాడటం వల్ల గురక తగ్గుతుంది. ● పడుకొనే ముందు ఆవిరిపట్టి శ్వాస మార్గాన్ని శుభ్రపర్చుకోవాలి. దీని వల్ల మ్యూకస్ శుభ్రపడి గురక ఆగడంతో పాటు మంచి నిద్రపడుతుంది. ● పడుకొనే భంగిమను మార్చుకోవాలి. చాలా మంది వెల్లికిల పడుకుంటారు. పక్కకు తిరిగిపడుకుంటే గురక చాలా వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. ● గురకతో ఇబ్బంది పడేవారు పొగతాగితే మరింత ప్రమాదం. దీని వల్ల గొంతులో మంట, వాపు కలగడం, శ్వాస ఇబ్బందిగా మారుతుంది. ● చాలా మంది పడుకొనే ముందు స్నాక్స్ తినే అలవాటు ఉంది. వీటిలో కొవ్వు అధికంగా ఉండి మ్యూకస్ చేరుతుంది. దీంతో ముక్కురంధ్రాల్లో మ్యూకస్ పేరుకుపోవడం వల్ల గురక పెద్దగా వస్తుంది. ఇవండి చిట్కాలు. వీటిని పాటించి మీ ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు మీ చూట్టు ఉన్నవారు ప్రశాంతంగా నిద్రించేలా చేస్తారు కదూ.



సహజ రంగులతో సిద్ధమైన వినాయకుని ప్రతిమ

హిందువులు భక్తి శ్రద్ధలతో కొలిచే పండగల్లో వినాయక చవితి ఒకటి. నలుగురు బాగును.. మంచిని.. ఆనందాన్ని పంచేది ఈ పండగ. నేల నుంచి నింగి వరకూ సహజత్వాన్ని పరిరక్షిస్తూ... ప్రకృతితో మమేకమైనప్పుడే ఆనందం.. ఆ పరమార్థంలో మనం జరుపుకున్నదే వినాయక చవితి. ఆధునికత పేరుతో మనం తీసుకుంటున్న అపరిపక్వ నిర్ణయాలతో ఇప్పుడు అసలు అంతరార్థానికి దూరమవుతోంది.. మట్టి విగ్రహాలకు దూరంగా.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగంతో పర్యావరణానికి హాని కలుగుతోంది. సకల ప్రాణుల వినాశనానికి మూలమవుతోంది... మరి కొద్ది రోజుల్లో వినాయక చవితికి సిద్ధమవుతున్నాం. ఇప్పటికైనా మేలుకొంటేనే మనకు.. మన భవిష్యత్తు తరానికి మంచిది..



శృంగవరపు కోటలో మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న దృశ్యం

మట్టి ప్రతిమతో... మంచిని పంచు

(బొండపల్లి, శృంగవరపకోట)

కొన్ని విషయాలను చూసి చూడనట్లు వదిలేస్తాం. ఇది నవనాగరికుల నైజమనుకుంటాం. దీనివల్ల అత్యధిక శాతం నష్టం జరుగుతుంది. అయినా మనకేందుకులే అనే ధోరణి. చివరికి ఏం జరగకూడదో ఆదే జరుగుతోంది. ప్రస్తుతం పర్యావరణ విషయంలో జరుగుతున్నది ఇదే. ఈనెల 25న నుంచి భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ప్రజలు సిద్ధమవుతున్నారు. పట్టణం.. పల్లె అనే తేడా లేకుండా ప్రతి వీధిలోనూ వినాయక విగ్రహాలు కొలువు తీరనున్నాయి. అందుకు అవసరమైన గణనాథుని ప్రతిమలను సమకూర్చుకునే పనిలో నిమగ్నమవుతున్నారు. అయితే ఇందులో సహజ వనరులకు బదులు రసాయన పదార్థాలైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగిస్తున్నాం. మన వినాశనాన్ని మనమే కొని తెచ్చుకుంటున్నాం. ప్రకృతి విధ్వంసక చర్యలకు పూనుకుంటున్నాం. ప్రకృతిని, జంతుజీవాలను ప్రేమించమని ప్రభోదించే ఈ పండగను అందుకు విరుద్ధమైన పోకడలతో నిర్వహిస్తున్నాం. మట్టి వినాయకుడినే పూజించాలని శాస్త్రం చెబుతున్నా... ఈ పోటీ ప్రపంచంలో భారీ సైజు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలనే వాడుతున్నారు. దీని వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రకృతి ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మేలుకొందాం.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమలను విడనాడుదాం.. మట్టిగణపయ్యనే పూజిద్దాం అని ప్రకృతి ప్రేమికులు అంటున్నారు.

- ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ను విడనాడుదాం
- మట్టి గణపతినే కొలువుదీరుద్దాం
- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
- ఆరోగ్యం కాపాడుకుందాం
- ఆందోళనలో పర్యావరణ ప్రేమికులు

మట్టి విగ్రహాలనే ఎందుకు పూజించాలి..



మట్టిలో నుంచే సకల ప్రాణులు, సంపదలు సృష్టించబడ్డాయి. పార్వతీ దేవి మేని నలుగు మట్టి నుంచి విఘ్నేశ్వరుడు అవతరించాడు. అందుకే మట్టి గణపయ్యను పూజిచండం వల్ల భక్తి.. ముక్తి కలుగుతుంది. అలాగే ప్రకృతిని పూజించినట్టే. విగ్రహాలు తయారు చేసేందుకు చెరువుల నుంచి మట్టిని సేకరిస్తారు. తొలకరి జల్లులు అనంతరం మట్టిన సేకరించడంతో సువాసన వెదజల్లుతుంది. ఆ మట్టిని కలపడం, బొమ్మలు చేయడం వల్ల మట్టిలోని మంచి గుణాలు ఒంటికి పడతాయి. ఒండ్రు మట్టి శరీరానికి చాలా మంచిదని ప్రకృతి వైద్యులు చెబుతున్నారు. పూజా సమయంలో వాడే ఇరవై ఒక పత్రాల నుంచి వెలువడే ఔషద గుణాలు గాలిలో కలుస్తాయి. తద్వారా వాతావరణంలో ఉండే వైరస్, బ్యాక్టీరియా వంటి వాటిని నశింప చేసి సంపూర్ణ ఆరోగ్యం అందిస్తాయి. కృత్రిమ రంగుల వల్ల వచ్చే కెమికల్ ఎలర్జీ వంటి వ్యాధులు మట్టి విగ్రహాలు కలుగజేయవు. మట్టి విగ్రహాలు చెరువులు, గెడ్డల్లో నిమజ్జనం చేయడం వల్ల అందులో ఉండే పోషక గుణాలు పంటలకు, మనుషులకు నూతన శక్తిని అందిస్తుంది. ఎత్తు పరిమితిలో ఉండడం వల్ల మన దృష్టిని విగ్రహంపై నిలపగలుగుతాం. భక్తిలోని ఏకాగ్రతకు ఇది తొలిమెట్టు.

విస్తృత ప్రచారం చేయాలి...



మట్టి వినాయక విగ్రహాలను పూజించేలా విస్తృత ప్రచారం చేపట్టాలి. మట్టి ప్రతిమల వల్ల కలిగే లాభాలను, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే అనార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. తద్వారా ప్రకృతిని కాపాడుకోగలం. ఇప్పటికే అనేక స్వచ్ఛంద సంస్థలు మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాయి. ఇళ్లల్లో మట్టి వినాయక విగ్రహాల వాడకం పెరిగింది.

- బొబ్బిలి రామకృష్ణ, గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) వ్యవస్థాపకులు, ఎస్.కోట.

మట్టి విగ్రహాల తయారీలో 'చిట్టిచేతులు'



మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న దృశ్యం

పార్వతీపురం టౌన్ : స్థానిక లయన్స్ పాఠశాల విద్యార్థులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుని విగ్రహాలను వ్యతిరేకించాలని కోరుతూ శనివారం నుంచి వినాయక చవితి పర్వదినంలోగా 5 వేల మట్టి విగ్రహాలు తయారు చేసేందుకు సిద్ధమయ్యారు. అనుకున్నదే తడువుగా లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో మట్టి విగ్రహాల తయారీకి శ్రీకారం చుట్టారు. మొదటి రోజే 300 విగ్రహాలు తయారు చేసి ఔరా అనిపించారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

దాసన్నపేట: మట్టి గణపతి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని విభూతి బ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ బృందం ప్రతినిధి శ్రీనివాసరాజు అన్నారు. ప్రజల్లో మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కళాజాత వీధి నాటకం ప్రదర్శనలో భాగంగా కోట జంక్షన్ వద్ద శనివారం ప్రదర్శననిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య కారకమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగించడం వల్ల గాలి, నీరు కలుషితమవుతుందన్నారు. ఈ విగ్రహాల్లో వాడే రసాయన రంగులతో రోగాలు ప్రబలతాయని తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణకు పాటుపడినవాళ్లం అవుతామని ఆయన సూచించారు.

రసాయన రంగులతో రోగాలు...

రసాయన రంగులు వినియోగించి తయారు చేస్తున్న విగ్రహాలు ప్రకృతి వినాశనానికి దోహదపడుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించి ఆకర్షణీయ రంగులతో ఆకట్టుకుంటున్న ఈ విగ్రహాలు కాలుష్య కారకాలుగా మారుతున్నాయి. విగ్రహాల తయారీలో వినియోగించే కాడ్మియం, ఆర్సెనిక్, మెర్క్యూరి, రేడియం, ఇ-రేడియం, ప్రజర్వేటివ్-125 రసాయనాలను సుప్రీం కోర్టు నిషేధించింది. అయినా బొమ్మల తయారీలో ఉపయోగిస్తున్నారు. దీని వల్ల కలిగే అనర్థాలను తెలుసుకుందాం.

కాడ్మియం : రక్తప్రసరణ వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. దమనులు సిరలు, మొద్దు బారేలా చేస్తుంది.

అర్సెనిక్ : నాడీ వ్యవస్థపై ప్రభావం చూపడంతో మానసిక ఆందోళనకు కారణమవుతుంది. స్పర్శ కోల్పోతారు. పెద్దలకు చిన్నపిల్లల చేష్టలు వస్తాయి.

మెర్క్యూరీ : బొమ్మలు దగదగ మెరుపునకు దీన్ని వినియోగిస్తారు. ఊపిరితిత్తులు, జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. క్యాన్సర్, శరీరంపై పుండ్లకు కారణమవుతుంది.

రేడియం : ఆకర్శించేలా బొమ్మలు ఉండేందుకు దీన్ని వినియోగిస్తారు. కంటి కోణాలపై ప్రభావాన్ని చూపించి త్వరగా కళ్లు అలసిపోయేలా చేస్తుంది. తద్వారా కంటిచూపు మందగిస్తుంది.

ఇ-రేడియం : బొమ్మలు పగలకుండా ఉండేందుకు దీన్ని వినియోగిస్తారు. మానవశీరరంలో ఎండోక్రోన్ గ్యాన్స్ ఉధృతమయ్యేందుకు ఇదికారణమవుతుంది. భావోద్వేగాలు అధికమై సంఘం వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనేందుకు ఈ రసాయనం ఉసిగొల్పుతుంది.

ప్రజర్వేటివ్ 125 : అన్ని ప్రమాదకర రసాయనాలు ఇందులో మిలితమవుతాయి. ఎక్కువ రోజులు బొమ్మ రంగు ఉండేందుకు తోడ్పడుతుంది. ఎలర్జీ, చర్మ సంబంధమైన వ్యాధులు వ్యాపిస్తాయి.



ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో అనర్థాలు..

మనం ఒక్కసారి ఆలోచిస్తే.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినియోగించి మన వినాశనానికి మనమే బాటలు వేసుకుంటున్నాం. ఇలా.. వందల వేల విగ్రహాలు దశాబ్దాల పాటు వినియోగిస్తే.. కొన్నాళ్లకు చూద్దామన్నా పచ్చని ప్రకృతి కనిపించదు. పొలాలు, చెరువులు, గ్రామాలు సహజత్వాన్ని కోల్పోతాయి. మనం చేసే వాయు, జల కాలుష్యానికి భావితరాలు మనల్ని మన్నించవు. ఈ విగ్రహాలు నీటిలో అంత తొందరగా కరగవు. సమీపంలోని కుంటలు, చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల అందులోనే నిల్వ ఉంటుంది. దీని వల్ల హానికరమైన సూక్ష్మజీవులు ఉత్పత్తి చెంది ప్రజలకు, మూగజీ వాలకు రోగాలు కలుగుచేస్తాయి. ఈ విగ్రహాలు నిమజ్జనం చేసిన ప్రాంతాల్లో వలస పక్షుల రాక తగ్గిపోతుంది. చెరువులు, కాలువలు నుంచి వచ్చే సాగునీటితో పంటల దిగుబడి తగ్గుతుంది.

● ఆర్బాటమే.. ఆధ్యాత్మికం శూన్యం..



గణేష్ ఉత్సవాలకు ఎస్.కోటలో సిద్ధమవుతున్న భారీ మండపం

ఆరు అంగుళాల మట్టి బొమ్మను పూజించినా... భారీ ఎత్తు ఉన్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాన్ని కొలిసినా అదే స్థాయిలో ఫలితం దక్కుతుంది. కాకపోతే మట్టి బొమ్మ వల్ల పర్యావరణాన్ని కాపాడినవాళ్లం అవుతాం. అయితే గత కొన్నేళ్లుగా ఏర్పడ్డ పోటీతత్వ భక్తే దీనికి ప్రధాన కారణమై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వైపు మనల్ని నడిపిస్తోంది. ఆర్బాటమే భక్తి అన్న స్థితికి చేరుకుంది. దీని వల్ల ఆధ్యాత్మిక ఆకర్షణ కూడా ఉండదు. విగ్రహం ఎత్తు పెరిగే కొద్ది దానికి తగ్గ వేదిక, డెకరేషన్, కార్యక్రమాలు, జన సందోహం ఉండాలి. ఇవన్నీ అనుకున్న దానికంటే ఖర్చును 5 రెట్లు పెంచుతుంది.

పర్యావరణం పరిరక్షిద్దాం...

మట్టి గణపతే... మహాగణపతిగా కొలువదీర్చి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. నేల, నీరు వృక్ష సంపదలు సమ్మేళితమైన ఈ పండగ ప్రకృతి, వృక్ష, జంతు సంపద విశిష్టతను అందరికి తెలిపేలా వేడక నిర్వహించాలి. సహజ సిద్ధమైన మట్టి ప్రతిమలను పూజానంతరం పెరట్లో నిమజ్జనం చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి.

● తయారు చేయడం సులువు..

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో విగ్రహాలు తయారు చేయడం సులభం. దీనికి తోడు అందంగా, ఆకర్షనీయంగా కనిపిస్తాయి. గతంలో ఎంతటి భారీ విగ్రహమైన కర్ర, గడ్డి, మట్టిని వినియోగించి తయారు చేసేవారు. వాటికి సహజ రంగులను అద్దేవారు. అయితే కొన్నేళ్లుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినియోగం పెరిగింది. ఇడి దృడంగా ఉండడంతో పాటు సూదీర ప్రాంతాలకు తీసుకేళ్లేందుకు అనువుగా ఉంటున్నాయి. మట్టి బొమ్మలు దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే ఎక్కువ మంది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడుతున్నారు.

నీటి కలుషితంతో హాని



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వివిధ రసాయనాల కలయిక. విగ్రహాలు అందంగా ఉండేందుకు ఈ రంగులు అద్దుతారు. ఇవి చెరువు, బావులు, గెడ్డల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితం అవుతుంది. తద్వారా రోగాలు వ్యాపిస్తాయి. పంటలకు కూడా హాని కలిగిస్తాయి. వీలైనంత వరకు ఈ విగ్రహాలను విడనాడాలి. మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి.

- ఆర్.దీలీప్‌కుమార్, ఎండి (గైనకాలజిస్ట్), సామాజిక ఆసుపత్రి, ఎస్.కోట.

ఉపాధి నిధులపై



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

కేంద్రం ఆరా!

- ప్రస్తుతానికి నిలిచిన నిధులు
- రేపు జిల్లాకు కేంద్రం బృందం వచ్చే అవకాశం

(సాలూరు రూరల్)

ఉపాధి హామీ పథకం నిధుల వ్యయంపై కేంద్ర ప్రభుత్వం ఆరా తీయనున్నది. ఈ పథకం కింద రాష్ట్రానికి మంజూరు చేస్తున్న నిధుల వ్యయం, పనుల తీరుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత కోసం ఓ బృందాన్ని నియమించింది. ఆ కమిటీ జిల్లాలో పర్యటించనుంది. ఈ నెల 21 నుంచి జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించే అవకాశాలున్నందున అధికారులు ఇందుకు క్షేత్రస్థాయిలో సన్నద్ధం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. కాగా కేంద్ర బృందం రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పర్యటించి నివేదిక ఇచ్చేవరకు ఉపాధి నిధులు కేంద్రం నుంచి వచ్చే అవకాశాలపై సందిగ్ధత ఏర్పడినట్టు ఉపాధి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ పథకం కింద చేసిన పనులపై కేంద్ర ప్రభుత్వం ఆరా తీయనున్నది. ఉపాధి పథకం కింద మంజూరు చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు సైతం మళ్లీస్తున్నదనే సందేహం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రానికి రావాల్సిన దాదాపు 600 కోట్ల రూపాయలను కేంద్రం విడుదల చేయలేదు. జిల్లా పరిధిలో దాదాపు 44 కోట్ల రూపాయలు నిలిచిపోయినట్టు భోగట్టా. ఉపాధికి సంబంధించి కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తున్నది. ఇందుకు సంబంధించిన రికార్డులు గ్రామస్థాయిలో ఉపాధి సిబ్బంది నిర్వహించడం లేదు. కేంద్రం నుంచి గతేడాది వచ్చిన అధ్యయన బృందం, రీసెర్చ్ విద్యార్థులు ఈ విషయమై నివేదికలిచ్చినట్టు సమాచారం. దీంతో రాష్ట్రంలో ఉపాధి పనుల తీరుతెన్నులను తెలుసుకోవడానికి కేంద్రం ఉపక్రమించింది.

ఉపాధి పనులపై ఎన్నెన్నో అనుమానాలు

ఉపాధి హామీ పథకం నిధులతో చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేస్తున్నారని, ఉపాధిలో వేతనాల కన్నా మెటీరియల్ చెల్లింపులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్న అభియోగం సర్వత్రా ఉంది. ఈ ఏడాది మార్చి 30, 31 తేదీల్లో మెటీరియల్ కాంపోనెంట్ కింద రాష్ట్రంలో కోట్లాది రూపాయల చెల్లింపులు జరిగాయని తెలిసింది. ఏడాది పాటు జరగనిది కేవలం రెండు రోజుల్లో అధిక మొత్తంలో అదికూడా కాంపోనెంట్ కింద చెల్లింపులు జరగడంపై కేంద్రం పునరాలోచనలో పడినట్టు సమాచారం. అలాగే ఉపాధి పనులకు మంజూరు చేస్తున్న నిధుల కంటే అధికంగా ఖర్చు చేస్తున్నట్టు రాష్ట్రం నుంచి కేంద్రానికి నివేదిక వెళ్లింది. దీంట్లో భాగంగానే పనుల వివరాలు, చేసిన తీరు తెన్నులు తెలుసుకునేందుకే కేంద్ర బృందాన్ని పంపుతున్నట్టు సమాచారం.

జిల్లాలో ఉపాధిలో చెరువుల పనులు అధికంగా చేశారు. అలాగే ఉపాధి పనుల నాణ్యత, చెల్లింపులు తదితర వాటిపై సామాజిక తనిఖీల్లో లోపాలు బహిర్గతమవుతున్నా రికవరీ సక్రమంగా లేదు. ఉపాధి పనుల్లో రాజకీయ పలుకుడి అధికంగా ఉండడం వల్ల పథకం ఆశించిన ఫలితాలను సాధించలేకపోతున్నదని కేంద్రం తలస్తున్నది. జిల్లాలో ఉపాధిలో 3.59 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు ఆరు లక్షల ఉపాధి కూలీలున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 515 కోట్ల రూపాయలను జిల్లాలో ఉపాధి పనులకు ఖర్చు చేశారు. చంద్రన్న బాటలో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, ఇళ్ల నిర్మాణం, వర్మీ కంపోస్టులు, స్త్రీ శక్తి భవనాలు, ఫారంపాండ్స్, నాడెప్ కంపోస్టులు తదితర వాటికి ఉపాధి నిధులను మ్యాచింగ్‌తో వెచ్చిస్తున్నారు. కేంద్ర బృందం ఈ పనుల పరిశీలనతో పాటు రికార్డుల నిర్వహణ చేసే అవకాశాలున్నాయి. ఈ పరిశీలనకు వస్తున్న తరుణంలో జిల్లాకు రావాల్సిన రూ. 44 కోట్లు విడుదల చేయలేదు. దీంతో కూలీల వేతన బకాయిలు పేరుకు పోయాయి. కేంద్ర బృందానికి రికార్డులు చూపేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు రికార్డులను సిద్ధం చేస్తున్నారు. ఉపాధిలో చేసిన వ్యయం కేంద్ర బృందానికి వివరించేందుకు కార్యాచరణ చేశారు.



రికార్డులను సిద్ధం చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది

మాటలో వేగం.. పనుల్లో జాప్యం..!

● పార్వతీపురం మున్సిపాలిటీలో నిర్ణీత సమయానికి పూర్తికాని పనులు

● కాళ్లరిగేలా తిరుగుతున్నా.. పట్టించుకోని అధికారగణం



పార్వతీపురం టౌన్: పట్టణ ప్రజలకు సే వలందించడానికే మేమున్నాం.. మీ సమ స్యలు చెప్పండి.. వెంటనే పరిష్కరిస్తాం అం టూ పార్వతీపురం మున్సిపల్ అధికారులు చెబుతున్న మాటలకు చేతలకు పొంతన కుదరడంలేదు.ప్రజలకు నిర్ణీత సమయంలో సేవలందిస్తా మంటూ ఎంతో ఆర్భాటంగా మున్సిపల్ కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన సిటిజన్ చార్టర్ బోర్డు అలంకారంగానే మిగి లే పరిస్థితి ఇక్క డ నెలకొంది. బోర్డులో వా రు సూచించిన స మయానికి పనులు జరగకపోవడంతో పట్టణ ప్రజలు కాళ్లరిగేలా కార్యాలయం చుట్టూ తి రుగుతున్నారు.



అలంకారప్రాయంగా సిటిజన్ చార్టర్

● పన్ను నోటీసుల జారీలోనూ నిర్లక్ష్యం..

మున్సిపల్ రెవెన్యూశాఖ విభాగం అధికారులు ఇంటి పన్ను విధింపుతో పాటు డోర్ నెంబర్ జారీ చేయడానికి 15 రోజులు సమయం కంటే ఎక్కువ గడువు తీసుకోకూడ దు. ప్రస్తుతం ఆన్‌లైన్ సేవలు ప్రజలకు అందుతున్నప్పటికీ 20 రోజుల నుంచి 30 రోజుల సమయం పడుతోంది. ఇదిలాఉండగా... ఇంటి పన్ను మార్పు చేయడం కోసం ఇళ్లు కొన్న వారు, అమ్మినవారు దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోగా వారి పేర్లతో ఇంటి మార్పు చేసి ఇవ్వాలి కాని అలా జరగడం లేదు.

● రెవెన్యూ విభాగం ఎదుట పడిగాపులు

వాస్తవంగా అసిసెమెంట్ ధ్రువీకరణ పత్రం వారం రోజుల్లో మంజూరు చేయాల్సి ఉం ది. కానీ అలా జరగడంలేదు. రెవెన్యూ విభాగం ఎదుట పడిగాపులు కాయల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఇంటి పన్ను రివిజన్ పిటి షన్, ఆస్తిపన్నుపై వచ్చిన ఆప్పీళ్లను పరిష్కరించడానికి 30 రోజుల నుంచి 35 రోజుల సమయం తీసుకోవాల్సి ఉంది. కానీ పిటిషన్, అప్పీళ్లదారులు మున్సిపాల్టీ కార్యాల యంలోని రెవెన్యూ విభాగం చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వస్తోంది.

● ధ్రువీకరణ పత్రాల జారీకూ ఇబ్బందులే..

ప్రజారోగ్యశాఖ విభాగం నుంచి జనన ధ్రువీకరణ పత్రాన్ని ఐదురోజుల్లోగా మంజూ రు చేయాల్సి ఉంది. ఆన్‌లైన్‌లో జనన ధ్రువీ కరణ జరుగుతున్నప్పటికీ సంబంధింత కుటుంబసభ్యులు మున్సిపల్ కార్యాలయంతో పాటు మీ సేవ కేంద్రం వద్ద రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. జనన ధ్రువీకరణ పత్రంలో పేరు సవరణ, నాన్ ఎవైలబులిటీ సర్టిఫికేట్ (జనన నమోదు కొరకు) ఏడు రోజుల సమయం తీసుకోవాల్సి ఉంది. ఇందుకు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుం ధని సంబంధిత దరఖాస్తుదారులే చెబుతున్నా రు. వ్యాపార లైసెన్స్‌లు, రెన్యూవల్స్ ధ్రువీకర ణ పత్రాల మంజూరు వారం రోజుల్లో జర గాలి. విద్యాసంస్థలకు శానిటరీ ధ్రువీకరణ ప త్రాన్ని 15 రోజుల్లోగా మంజూరు జరగాలి. సం బంధిత విద్యాసంస్థల యాజమాన్యం తీరును బట్టి ధృవీకరణ పత్రం మంజూరు జరుగుతుందనేది వాస్తవం. ముఖ్యంగా పట్ట ణంలోని 30 వార్డుల్లో చెత్తలు, కాలువల్లో పూ డిక తీయడానికి ఆయా వార్డుల్లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు దరఖాస్తు చేసుకున్న రెం డు, మూడు రోజుల్లోగా పనులు పూర్తి కావా ల్సి ఉంది. చెత్త తరలింపు రోజూ జరుగుతు న్నా.. కాలువల్లో పూడికతీత నెలలు తరబడి జరగడంలేదు.

● అనుమతుల మంజూరులో జాప్యం

పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా భవన నిర్మాణ అనుమతి, భవన నివాస ధృవీ కరణ పత్రాలతో పాటు, భవన అనుమతి మంజూరు, మాస్టర్ ప్లాన్ ప్రకారం స్థలం వినియోగించుకునేందుకు ధ్రువీకరణ ప త్రాలను 15రోజుల్లోగా ఇవ్వాలి. కానీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కలిసేం దుకే ఇంటి యాజమానులకు చెమటలు పడుతున్నాయి.పట్టణ ప్రణాళిక విభా గం అధికారులు పెద్దలకో రూల్, పేదలకో రూల్ పాటిస్తున్నారనేది పలువురి మాట. ఇలా చెప్పుకుంటూ పోతే.. మున్సిపల్ కా ర్యాల యంలోని వివిధ విభాగాల ద్వారా ప ట్టణ ప్రజలకు అందుతున్న సేవలు అం తంత మాత్రమనే చెప్పాలి. ఈ సేవ వి భాగం ప్రారంభించినా ఆ మేర సేవలు అంద డంలేదని ప్రజలు అంటున్నారు.

రాయితీ

కొళాయిల్లో కదలికేదీ..?

ఇంజినీరింగ్ విభాగం ద్వారా రూ.6 వే లు చెల్లించి కొళాయి ఏర్పాటు చేసుకుంటే క్షణాల్లో ఆ పనులు పూర్తవుతున్నాయి. అ దే.. రాయితీపై కొళాయిలు ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేసుకుంటే అధికారులు స్పందించడం లేదు. కొళాయిల మరమ్మ తులకు సంబంధించి ఆయా వార్డుల ప్రజ లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రోజు నుంచి ఒక్కరోజులోగా వాటిని మరమ్మతులు చేప ట్టాల్సి ఉంది. కానీ.. ఫిర్యా దుదారులు ఇం జినీరింగ్ విభాగం అధికారుల వద్ద వేచి ఉండడం పరిపాటిగా మారింది.



మండలాల్లో ఉపాధి హామీ బోర్డులు ఏర్పాటు



సాలూరులో ఏర్పాటు చేసిన ఉపాధి పనులు వివరాల బోర్డు

సాలూరు రూరల్: మండల పరిషత్ కార్యాలయాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా గతేడాది అందించిన సేవలను బోర్డు రూపంలో రాస్తున్నారు. ఈ మేరకు జిల్లాలో 34 మండల పరిషత్ కార్యాలయాల్లో వీటిని రాయిస్తున్నారు. గతేడాది జిల్లాలో 6,04,951 మంది వేతనదారులకు, 3,59,081 కుటుంబాలకు 2.36 లక్షల పనిదినాలు కల్పించారు. ఇందుకోసం 515.17 కోట్ల రూపాయలను ఉపాధి కోసం జిల్లాలో వెచ్చించారు. జిల్లాలో 75,750 కుటుంబాలకు వంద రోజుల పనిదినాలు కల్పించారు. వీటిని మండలాల వారీగా ప్రజలకు అవగాహనకు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. మండల పరిషత్‌కు వచ్చే ప్రజలకు కన్పించే వీలుగా రాయిస్తున్నారు. ఆయా మండలాల్లో గతేడాది ఉపాధిలో పనిదినాలు, వేతనదారులకు చెల్లింపులు, మెటీరియల్‌కు వెచ్చించినది, ఏయే పనులను చేసినది తదితర అంశాలను వివరంగా పొందుపరుస్తున్నారు. సాలూరులో వెచ్చించిన 14,51,99,289 రూపాయల ఉపాధి నిధులకు వివరాలను నమోదు చేయిస్తున్నారు.

'ఆరోగ్య సమస్యలు పరిష్కరిస్తా'

నంద (సాలూరు రూరల్): గిరిజనులు తమ ఆరోగ్యం భద్రంగా చూసుకోవాలి. ఏమైనా సమస్యలు ఉంటే అవి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పార్వతీపురం ఐటీడీఏ పీవో లక్ష్మీశ భరోసా ఇచ్చారు. ఈమేరకు శనివారం ఆయన మక్కువ మండలం నందలో పర్యటించారు. నందగ్రామంలో కొది రోజుల వ్యవధిలో ఐదుగురు మరణించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆ గ్రామాన్ని ఆయన సందర్శించారు. స్థానికులతో మాట్లాడారు. మరణాలకు సంబంధించిన పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం నంద సంతను పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ.. తాగునీటి సమస్యను పీవో దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన తాగునీటి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. గ్రామంలో శుభ్రత పాటించాలనీ.. రోడ్లపై పశువులను కట్టరాదని గిరిజనులకు సూచించారు. తర్వాత అక్కడ వైద్య బృందంతో మాట్లాడుతూ.. మరో మూడు రోజులు వైద్యశిబిరాన్ని కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిస్థితులను డీఎంవో రవికుమార్‌రెడ్డి పీవోకు వివరించారు. కార్యక్రమంలో శంబర పీహెచ్‌సీ వైద్యాదికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ

స్టాఫ్‌నర్సుల నియామకానికి ఇంటర్వ్యూలు



అభ్యర్థులకు ఇంటర్వ్యూ చేస్తున్న పీవో లక్ష్మీశ

పార్వతీపురం: ఐటీడీఏ పరిధిలోని సీహెచ్‌సీల్లో ఖాళీగా ఉన్న స్టాఫ్‌నర్సుల భర్తీకి శనివారం ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 84 మంది హాజరు కాగా... 21 మందిని ఎంపిక చేశారు. పీవో చైర్మన్‌గా వ్యవహరించిన ఇంటర్వ్యూ కమిటీలో డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజ, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఉషశ్రీ, ఏరియా ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ వెంకటరావు సభ్యులుగా వ్యవహరించారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే నియామక పత్రాలను అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'


శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గర్వాలా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 275.6 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 251.7 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 104.1 కోట్ల టన్నుల నుంచి 110.1 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 92.9 కోట్ల టన్నుల నుంచి 98.3 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 16.3 కోట్ల టన్నుల నుంచి 22.9 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 30.1 కోట్ల బేళ్ల నుంచి 33.0 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీబీఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రొయేషియాకు చెందిన రెండో సీడ్ డురకిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకున్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ప్రెయాన్స్ వంటి ఆధునిక బైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ బైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్థకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠాణీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కీన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: ● ట్రే డ్రయ్యర్ ● రోస్టర్ ● ఫ్రయ్యింగ్ పాన్ ● కోటింగ్ పాన్ ● ప్యాకింగ్ మిషన్ ● తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: ● జీడిపప్పు ● వేరుశనగ గింజలు ● డ్రై బఠాణీలు ● వంట నూనె ● ఉప్పు ● మసాలా దినుసులు ● ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ ● అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడీ టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్టుకు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div 2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times 207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$ = ?
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km inferior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
= (21 × 207 × 7) ÷ (196 × 23)
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
= 29

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :

11. (2) The number series is as follows:
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14


14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec = $\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్)
అర్హత: డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

నిరుపయోగ బోరు బావులను పూడ్చుతాం

బలిజిపేట: మండలంలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను పూడ్చివేసి ప్రమాదాలు లేకుండా చర్యలు తీసుకుంటామని మిర్తివలసకు చెందిన పాలూరి శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల కాలంలో బోరుబావుల్లో చిన్నారులు పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్న నేపథ్యంలో నిరుపయోగంగా ఉన్న బోరుబావులను గుర్తించి పూడ్చి వేస్తున్నట్టు ఆయన తెలిపారు. సొంత నిధులతో నిరుపయోగమైన బోర్లను పూడ్చివేస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైన నిరుపయోగమైన బోరు బావులు ఉంటే వెంటనే తమదృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. 9912087514 నెంబర్‌కు ఫోన్‌చేసి వివరాలు తెలియజేస్తే 24 గంటల్లో బోర్లను కప్పిస్తామని శ్రీనివాసరావు తెలిపారు.

గిరిజనులపై ఇంత నిర్లక్ష్యమా?

పార్వతీపురం: గిరిజనుల కోసం ఏర్పాటు చేసే గిరిజన విశ్వ విద్యాలయం నిర్మాణంలో భాగంగా చేపట్టే శంకుస్థాపన కార్యక్రమానికి గిరిజన సంఘాలను, గిరిజన ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడంపై ఆ సంఘాల నాయకులు మండిపడుతున్నారు. గిరిజనులపై ఇంత నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరించడం దారుణమని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నాయకులు అర్జున్‌దొర, సీతారాం, మైదాన ప్రాంత గిరిజన సంఘం నాయకులు రఘుపతుల శశిభూషణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రజాప్రతినిధులతో పాటు గిరిజన సంఘాలను ఆహ్వానించి ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు విశ్వవిద్యాలయం ఏర్పాటుకు భూములను త్యాగం చేసిన గిరిజనులను గౌరవించడం వలసిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. విశ్వవిద్యాలయం నిర్మాణానికి సహకరిస్తామని, అయితే గిరిజనులు నష్టపోకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా భూములను త్యాగం చేసిన గిరిజనులకు అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని, వారిని ముఖ్యమంత్రి చేతులమీదుగా సన్మానించాలని వారు డిమాండ్ చేశారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కొమరాడ: కోటిపాంలో శనివారం పేకాట శిబిరంపై కొమరాడ పోలీసులు దాడి చేసి 12 మందిని అరెస్టు చేశారు. గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నట్టు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసినట్టు ఎస్ఐ దినకర్ తెలిపారు. ఈ సంఘటనలో రూ. 4,080 నగదును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ దాడుల్లో పీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


అరెస్టు చేసిన వారితో ఎస్ఐ దినకర్

గిరిజన విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు

కొమరాడ: మండలంలో కొండ శిఖర గ్రామ పంచాయతీలైన పెదశెఖలో పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య సిబ్బంది ఎమ్మార్ టీకాలు వేశారు. కూనేరు రామభద్రపురం పీహెచ్‌సీ హెచ్‌వీ జగదీశ్వరి ఆధ్వర్యంలో ఈ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, మలేరియా వర్కర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

పేదలకు వస్త్రాల పంపిణీ

కొమరాడ: సాయితత్వ ప్రచారకులు అమ్ముల సాంబశివరావు 70వ జన్మదినాన్ని పురస్కరించు కుని షిర్డీసాయి సేవాశ్రమం శనివారం పేదలకు వస్త్రాలు పంపిణీ చేపట్టింది. పరుశురాంపురంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలకు వస్త్రాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేపట్టారు. మహిళలకు చీరలు, మగవారికి పంచెలు, తువ్వాళ్లు, దుప్పట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అధికారి కాశీవిశ్వేశ్వరరావు, సేవాశ్రమ సభ్యులు పి.మోహనరావు, జి.శంకరరావు వృసింహచలం, నాగు, కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.


వస్త్రాలు పంపిణీ చేస్తున్న సేవాశ్రమం సభ్యులు

గిజబ పాఠశాలలో తాగు నీటి సమస్య

● మూలకు చేరిన పథకం

గిజబ (గరుగుబిల్లి): గిజబ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్య ఉంది. గతంలో ఈ పథకానికి కేంద్ర మాజీ మంత్రి వి.కిశోర్‌చంద్ర సూర్యనారాయణదేవ్ నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో ట్యాంకు కొనుగోలుచేసినా అమర్చకుండా నిరుపయోగంగా మూలన చేర్చారు. దీంతో పాఠశాల విద్యార్థులు తాగునీటితో పాటు మధ్యాహ్న భోజన సమయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బోరుబావి నుంచి బురదతో పాటు పురుగులు రావడంతో తాగేందుకు పనికి రాని విధంగా తయారైంది. తాగునీటి సమస్యను ఉన్నతాధికారులకు తెలియపర్చినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పథకం నిధులు పక్కతోవ పట్టించి పరికరాలు మూలనబెట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంకు


బురద నీరు పడుతున్న పాఠశాల విద్యార్థులు

తోటపల్లిలో ప్రత్యేక పూజలు

తోటపల్లి (గరుగుబిల్లి): తోటపల్లి శ్రీవేంకటేశ్వర, కోదండరామస్వామి ఆలయల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అధికంగా భక్తులు తరలివచ్చారు. ఉభయ దేవాలయాల్లో అర్చకులు ముందుగా సుప్రభాత సేవ, నిత్యారాధన, విశేష హోమాలు, పుణ్యాహ వాచనం, విశ్వక్సేన పూజ, శాత్తుముర్రై, చరిత్ర పఠనం నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వ దర్శనం కల్పించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ ఈవో వి.ప్రకాశరావు ఉచిత ప్రసాదాలతో పాటు అన్నసమారాధన చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది మార్కొండ మురళీనాయుడు, మరిశర్ల బలరామనాయుడు చర్యలు చేపట్టారు.


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

పారిశుధ్యంపై దృష్టి పెట్టండి

గిజబ (గరుగుబిల్లి): గిజబ పునరావాస ప్రాంతంలో పారిశుధ్య పనులు నిర్వహించాలని గ్రామస్థులు కోరు తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో మురుగునీరు నిల్వతో అధికంగా దోమలు విజృంభిస్తున్నాయని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వీధుల్లో నిర్వహించి, మరికొన్ని వీధుల్లో తొలగించకపోవడంతో దుర్వాసన వుదజల్లుతుందని వాపోతున్నారు. తక్షణమే పూర్తి స్థాయి లో మురుగు నిల్వలు తొలగించేలా దృష్టి సారించాలని కోరుతున్నారు.


కాలువలో పేరుకుపోయిన మురుగు నిల్వలు

ఏజెన్సీలో పోలీసుల తనిఖీలు

గుమ్మలక్ష్మీపురం: ఏజెన్సీలో శనివారం ఎల్విన్‌పేట పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. గుట్కా, పాన్ మసాలాలు, మద్యం ఒడిశా ప్రాంతం నుంచి ఏజెన్సీ మీదుగా తరలిస్తున్నారన్న అనుమానంతో బస్సులు, ప్రైవేటు వాహనాలు, చివరకు మోటార్ సైకిళ్లను కూడా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎల్విన్‌పేట ఎస్ఐ కిరణ్‌కుమార్‌నాయుడు పాల్గొన్నారు.


వాహనదారుల పత్రాలను పరిశీలిస్తున్న ఎస్ఐ

కలుపును నివారించండి

చింతలబెలగాం (జియ్యమ్మవలస): రైతులు వరిని నాటిన 15-20 రోజుల్లోపు కలుపు సమస్యలు అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.శ్రావణ్‌కుమార్ అన్నారు. వరి పొలాల్లో ప్రతీ రెండు మీటర్లకు ఒక అడుగు చొప్పున కాలిబాటలు తీయడం వల్ల గాలి, వెలుతురు బాగా తగలడంతో తెగుళ్ల తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో వి.శ్రావణ్‌కుమార్, ఎంపీఈవో శ్రావణ్‌కుమార్, ఏఈవో పాల్గొన్నారు.


పొలంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రావణ్‌కుమార్

మూగ జీవాలను తరలిస్తే చర్యలు

గరుగుబిల్లి: వాహనాలపై మూగ జీవాలను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ఎస్.హరిబాబునాయుడు హెచ్చరించారు. శనివారం పార్వతీపురం మండలం అడ్డాపుశీల నుంచి వ్యానులో తరలిస్తున్న 9 పశువులను స్వాధీన పర్చుకున్నారు. అలాగే పశువుల యజమానితో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పశువుల తరలింపుపై ప్రత్యేక నిఘా పెట్టినట్టు చెప్పారు.


అక్రమంగా తరలిస్తున్న పశువుల వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

పార్వతీపురం: పెదమరికి, కొత్తఊరు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను నిర్వాహకులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కేంద్రం పరిసర ప్రాంతంలో పారిశుధ్యం పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొంగాడ రామ్మూర్తి, రాగాల సోమశేఖరరావు, కోలా మధుసూదనరావు, తుమరాడ పకీరు, గుంపస్వామి పాల్గొన్నారు.


పిల్లలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

పాఠశాలను దత్తత తీసుకున్న సీఐ రాము

ఎల్విన్‌పేట (గుమ్మలక్ష్మీపురం): ఎల్విన్‌పేట ప్రాథమిక పాఠశాలను సీఐ ఎస్.రాము దత్తత తీసుకున్నారు. ఆయన పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.


మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూల్లో నిరాశ తప్పకపోవచ్చు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అదనంగా శ్రమించాల్సి ఉంటుంది.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

ఇదో పెద్ద 'పరీక్ష'

సంవత్సరం పొడవునా జరుగుతున్న వివిధ పరీక్షల ద్వారా సాధిస్తున్న మార్కులు, నడవడిక, ప్రాజెక్టు వర్క్ వంటి అంశాలకు 20మార్కులు వేస్తారు. ఈ మార్కులు టెన్త్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో కలుస్తాయి. పదో తరగతిలో ప్రతి సబ్జెక్టుకు 80 మార్కులకు మాత్రమే పరీక్ష ఉంటుంది. మిగిలిన 20 మార్కులకు సంబంధించి సీసీఈ ద్వారా వచ్చిన మార్కులు కలుపుతున్నారు. దీనివల్ల 8, 9, 10వ తరగతుల్లో విద్యార్థులు సాధిస్తున్న మార్కుల ప్రభావం పబ్లిక్ పరీక్షపై ఉంటుంది. ఈ మార్కులను వేసేది సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులే. విద్యార్థులకు విద్యా సంవత్సరం పొడవునా నాలుగు పర్యాయాలు ఫార్మెటివ్ ఎసెస్‌మెంట్ పరీక్షలుంటాయి. (గతంలో యూనిట్ టెస్టులనే ఇప్పుడు ఈ విధంగా పిలుస్తున్నారు) అలాగే క్వార్టర్లీ, ఆఫ్‌ఇయర్లీ, సంవత్సరాంత పరీక్షలను ఇపుడు సమ్మెటివ్ పరీక్షలుగా పిలుస్తున్నారు. ఫార్మెటివ్ అసెస్‌మెంట్ పరీక్షలను జూలై, ఆగస్టు, నవంబరు, ఫిబ్రవరి నెలల్లో నిర్వహించాలి. సమ్మెటివ్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తేదీలు, ప్రశ్నపత్రాలు ఉంటాయి. విద్యా శాఖ ద్వారా 13 జిల్లాలకు ప్రశ్నపత్రాలు వస్తాయి. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే మొదటి ఫార్మెటివ్ పరీక్ష పూర్తయింది. రెండో విడత పరీక్షలకు సిద్ధం కావాల్సి ఉంది.

అంతంతమాత్రంగా సిలబస్

ఈ ఏడాది సిలబస్‌ను పూర్తిచేయడంలో చాలా వెనుకబడ్డారు. ఇటీవల ఫార్మెటివ్ అసెస్‌మెంట్ పరీక్ష-1 ను ఉపాధ్యాయులు మొక్కుబడిగా నిర్వహించారు. సకాలంలో సిలబస్ కాలేదు. చెప్పిన పార్యాంశాలను రివిజన్ చేసే అవకాశం విద్యార్థులకు లేకపోయింది. మొత్తంగా మొదటి ఫార్మెట్ పరీక్షను తూతూ మంత్రంగా నిర్వహించారు. రెండో ఫార్మెట్ అసెస్‌మెంట్ పరీక్షకు సమయం ఆసన్నమైంది. కాని సిలబస్ పూర్తి కాకపోవటంతో ఉపాధ్యాయులు ఆలోచనల్లో పడ్డారు. ప్రస్తుతం పూర్తయిన సిలబస్‌కు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమాలోచన చేస్తున్నారు. ప్రశ్నపత్రం ఆయా పాఠశాలల సబ్జెక్ట్ టీచర్లే తయారు చేయనున్నందున ఇది పెద్ద ఇబ్బంది కాదని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. సమ్మెటివ్ పరీక్షలకు మాత్రం ఇబ్బందే. ఈ పరిస్థితికి వరుసగా వస్తున్న సెలవులు... ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు.. నెల రోజుల పాటు ఉపాధ్యాయుల బదిలీలు కొనసాగటం ప్రధాన సమస్యలుగా పరిణమించాయి. ఉపాధాయుల బదిలీ కారణంగా అనేక మంది ఉపాధ్యాయులు జిల్లా కేంద్రానికి చేరుకుని ప్రతి రోజూ బదిలీలలకు సంబంధించిన వెయిటేజ్ పాయింట్లు సరిచూసుకోవడం..వాటిలో పొరపాట్లు దొర్లడం.. దీంతో నిరసన తెలియజేయడం తదితర కార్యక్రమాలతో చాలా రోజులు గడిచిపోయాయి. పిల్లలకు పాఠాలు చెప్పేందుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. 25శాతం పైబడి సిలబస్ పూర్తి కావలసి ఉన్నప్పటికీ అనేక ఉన్నత పాఠశాలల్లో 10నుంచి 15 శాతం సిలబస్ మాత్రమే పూర్తయింది. దీంతో ఫార్మెట్ అసెస్‌మెంట్ పరీక్షలకు ఇబ్బందులేదే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ప్రశ్నపత్రంతో జరగనున్న సమ్మెటివ్ పరీక్షలకు అగచాట్లు తప్పేట్టు లేదు. ఎస్‌ఏ-1 పరీక్ష వచ్చేనెలలో జరగనుంది. ఈ పరీక్ష నాటికి 30శాతం పైబడి సిలబస్ పూర్తికావాలి.

జిల్లా వ్యాప్తంగా విద్యార్థులిలా..

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10తరగతులు చదువుతున్న విద్యార్థులు 1.48 లక్షల మంది ఉన్నారు. గత ఏడాది 32వేల మంది 10వ తరగతి పరీక్ష రాశారు. వీరిలో 10కి 10 గ్రేడ్ పాయింట్లు వచ్చిన వారు 210 మంది ఉన్నారు. అదే 2015-16 విద్యా సంవత్సరంలో అయితే జిల్లాలో 70 మందికి మాత్రమే 10గ్రేడ్ పాయింట్లు వచ్చాయి. సీసీఈ విధానం వచ్చిన తరువాత 20మార్కులు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్న కారణంగా 10 గ్రేడ్ పాయింట్లు సాధించినవారి శాతం 2016-17లో పెరిగింది. అయితే ఈ ఏడాది విద్యార్థులకు సిలబస్ వెనకబడ్డ కారణంగా ఈ ప్రభావం సీసీఈ విధానంపై పడుతుందని భావిస్తున్నారు. అయితే సిలబస్ వెనుకబడినప్పటికీ వచ్చే నెలలో పూర్తి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు ఉపాధ్యాయులు చెపుతున్నారు. ఆ ప్రభావం అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులపై ఏవిధంగా ఉంటుందో చూడాలి.

సమ్మెటివ్ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నాం

- ఎస్.అరుణకుమారి, డీఈవో

కొన్ని పాఠశాలలు సిలబస్‌లో వెనుకబడినట్టు నా దృష్టికి వచ్చింది. ఆయా చోట్ల ఎస్‌ఏ-1 పరీక్షలకు ముందుగానే సిలబస్ పూర్తి చేసేలా ప్రయత్నిస్తున్నాం. సెలవులు, బదిలీల కారణంగా కాస్త ఇబ్బందులు ఎదురైన మాట వాస్తవం. ఏవో కొద్ది పాఠశాలల్లో 10శాతం వెనుకబడినా అనేక ఉన్నత పాఠశాలల్లో 25 శాతం వరకు సిలబస్ పూర్తయింది.

మోగనున్న ఎన్నికల ఢంకా?

తరుణంలో ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయాలు ఎన్నికలు సమీపిస్తున్నట్లుగా స్పష్టం చేస్తున్నాయి. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని నెల్లిమర్ల, జరజాపుపేట పరిధిలో ఉన్న మొత్తం 20 వార్డులకు కౌన్సిలర్ల పదవులకు సంబంధించి ప్రభుత్వం శనివారం ఆకస్మికంగా రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. చైర్మన్ పదవి రిజర్వేషన్ కూడా నేడో , రేపో ఖరారు కానున్నదని విశ్వసనీయంగా తెలిసింది. 2013 మార్చి 21 అప్పటి ప్రభుత్వం జారీ చేసిన ఒక ఉత్తర్వు ద్వారా నెల్లిమర్ల, జరజాపుపేట మేజర్ పంచాయతీలు విలీనమై నెల్లిమర్ల నగర పంచాయతీగా ఏర్పాటయింది. అప్పటి నుంచి అధికారుల పాలనే కొనసాగుతున్నది. అయితే నగర పంచాయతీ ఏర్పాటును ఈ రెండు గ్రామాల్లోని అన్ని రాజకీయ పక్షాలు, వర్గాలు కూడా వ్యతిరేకించాయి. కొంత మంది ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా హైకోర్టును కూడా ఆశ్రయించారు. ఇప్పటికీ పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం శనివారం వార్డుల రిజర్వేషన్‌లను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంత ఆకస్మికంగా రిజర్వేషన్‌లను ఖరారు చేయడం ఎన్నికల నిర్వహణ కోసమేనని స్థానికంగా రాజకీయ పక్షాల్లో చర్చ మొదలయింది. ప్రస్తుతం కాకినాడ నగర పాలక సంస్థ పాలక వర్గానికి ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఆ ఎన్నికలు ముగిసిన తర్వాత నెల్లిమర్లలో ఎన్నికలు జరగవచ్చనే వదంతులు ఇప్పటికే ప్రచారంలో ఉన్నాయి. అయితే శనివారం వార్డుల రిజర్వేషన్‌లు ఖరారు చేయడం ఆ ప్రచారానికి మరింత ఊతమిచ్చింది.

వార్డుల రిజర్వేషన్‌లు ఇవే

అధికారులు శనివారం జారీచేసిన ఉత్తర్వుల మేరకు నెల్లిమర్ల నగర పంచాయతీలోని 20 వార్డుల కౌన్సిలర్ల స్థానాలకు రిజర్వేషన్‌లు ఇలా ఉన్నాయి. 10వ వార్డు ఎస్‌టి జనరల్‌కు, ఒకటో వార్డు ఎస్‌సి మహిళకు, నాలుగో వార్డు ఎస్‌సి జనరల్‌కు, 6,16,19 వార్డులు బిసి మహిళకు, 7,17,18,20 వార్డులు బిసి జనరల్‌కు, 2,5,8,9,12,15 వార్డులు జనరల్ మహిళలకు, 3,11,13,14 వార్డులు అన్‌రిజర్వుడుకు కేటాయిస్తూ రిజర్వేషన్‌లను ఖరారు చేశారు. వార్డుకొక పోలింగ్ స్టేషన్ వంతున పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పరిశీలన కార్యక్రమాలు కూడా గతంలోనే అధికారులు ముగించారు. ఆయా వార్డుల్లోని పాఠశాల భవనాలు, పంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలను పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు.

రిజర్వేషన్‌ల ఖరారుతో ఉలికిపాటు

ప్రభుత్వం నెల్లిమర్ల నగర పంచాయతీలో వార్డుల రిజర్వేషన్‌లను ఆకస్మికంగా ప్రకటించడంతో అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఒక్కసారే ఉలిక్కి పడ్డారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వాహణలో భాగంగానే వీటిని ఖరారు చేసిందా అనే సందేహాన్ని వెలిబుచ్చుతున్నారు. ఒక వేళ వెను వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ కూడా వస్తే అనుసరించాల్సిన పద్ధతులు, వ్యూహాలపై చర్చ ప్రారంభించారు. సుమారు 26 వేల జనాభా, 18 వేల మంది ఓటర్లు ఉన్న నగర పంచాయతీలో 20 వార్డులను గతంలోనే అధికారులు నిర్ణయించారు. జనాభా, కుల ప్రాతిపదికన సర్వేలు పూర్తి చేసి ఈ రిజర్వేషన్‌లను ఖరారు చేసినట్లు తెలుస్తున్నది.



ప్రేమోన్మాదం

విజయనగరం, విశాఖ జిల్లాల్లో సంచలనం సృష్టించాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

తగరపువలస టి.నగర్‌పాలెంలో డిగ్రీ చదువుతున్న రూప(20)ను ప్రేమిస్తున్నానంటూ అదే ప్రాంతానికి చెందిన హరిసంతోష్(24) కొంతకాలంగా వెంటపడేవాడు. ప్రేమించాలని ఆమెపై నిత్యం ఒత్తిడి చేసేవాడు. అందుకు నిరాకరించిన రూప తనను ఇబ్బంది పెడితే తల్లిదండ్రులకు చెబుతానని ఇటీవల హెచ్చరించింది. అప్పటినుంచి కక్ష పెంచుకున్న హరిసంతోష్ తనకు దక్కని రూప ఎవరికీ దక్కకూడదన్న ఆలోచనతో శనివారం ఉదయం తగరపువలసలోని ఆమె ఇంటిపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. సమీపంలో ఉన్న రూప తమ్ముడు ఉపేంద్ర అక్కను కాపాడటానికి శతవిధాలా ప్రయత్నించాడు. అయినా ఫలితం లేకపోయింది. ఆమె మంటల్లో గాయపడి...కన్నుమూసింది. తమ్ముడు ఉపేంద్ర కూడా తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యం కోసం అతన్ని ఆసుపత్రికి తరలించారు. రూప మరణవార్త విన్న బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ సంఘటన తగరపువలసలో తీవ్ర కలకలం సృష్టించింది. దీంతో భయపడిన హరిసంతోష్ పరారయ్యాడు. రూప కుంటుంబీకులు, బంధువులకు దొరికితే చంపేస్తారన్న భయమో లేక పశ్చాత్తాపమో తెలియదు కానీ హరిసంతోష్ తగరపువలస నుంచి పారిపోయి విజయనగరంలోని వీటీ అగ్రహారం చేరుకున్నాడు. తీవ్ర మానసిక సంఘర్షణకు లోనై దగ్గరలోని గోకపేట వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటనలో హరిసంతోష్ దేహం రెండు భాగాలుగా విడిపోయింది. మధ్యాహ్నం 2గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని జీఆర్‌పీ ఎస్‌ఐ చెల్లూరు శ్రీనివాసరావు తెలిపారు. మృతుని వద్ద లభించిన ఆధారాల ప్రకారం బంధువులకు, భీమిలి పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. జీఆర్‌పీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. శనివారం జరిగిన ఈ రెండు దుర్ఘటనలు వారి కుటుంబాలల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి.


మృతిచెందిన హరిసంతోష్

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	78	75
విత్‌స్కిన్	130	125
స్కిన్‌లెస్	153	147

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.



తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : ఉడత

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి

జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



వందేళ్ల ముందుచూపు గల వ్యక్తి గురజాడ

- రచయిత చాగంటి తులసి
- జెండాపై గురజాడ పుస్తకావిష్కరణ

రింగురోడ్డు: నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు వందేళ్ల పైబడి ముందు చూపు ఉన్న వ్యక్తి అని రచయిత చాగంటి తులసి అన్నారు. శనివారం మెజాయిక్ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో విజయనగరం గురజాడ పబ్లిక్ స్కూల్‌లో రచయిత రామతీర్థం రచించిన జెండాపై గురజాడ పుస్తకాన్ని ఆవిష్కరించారు. దీనికి చాగంటి తులసి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కన్యాశుల్కం నాటకాన్ని వందేళ్ల పైబడిన ముందు చూపుతో గురజాడ అప్పారావు రచించారని, అప్పారావు రాసినవి.. ఆచరణలోకి చేస్తే పుస్తకంలోని పాత్రలు సజీవంగా ఉంటాయన్నారు. అప్పారావు రచనలో వ్యంగ్యం, హాస్యం ఉంటుందని, ఈయనున్న ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. రచనల్లో మార్పు రావాలని, సమాజంలో చైతన్యం పెరగాలని ఆకాంక్షించారు.

రచయిత రామతీర్థం మాట్లాడుతూ, ఆడపిల్లల్లో భాష, సాంఘిక సంస్కరణల్లో మార్పులు రావాలన్నారు. స్త్రీలు, పిల్లలు, విద్య, ఉపాధి రంగాల్లో, సమాజానికి ఇంకా దూరంగా ఉన్నారని, సమాజంలో రోటి, కపడ, ఔర్ మకాన్ వంటి మౌలిక సదుపాయాలు పెరగాలని సూచించారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశంటే మనుష లోయ్ అనే భక్తి గీతం ప్రపంచ భక్తిగీతంగా ఆయన అభివర్ణించాడు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26, 27 తేదీల్లో విజయనగరం, విశాఖపట్నంలో కన్యాశుల్కం నాటకాన్ని 125 ఏళ్ల ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. "మంచియన్నది మాలమయితే మాలనేనవుతా"నని గురజాడ చెప్పారని మాటను గుర్తుచేశారు. అనంతరం విద్యార్థులు కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శించి, ఆహూతులను ఆకట్టుకున్నారు. అలాగే డప్పు శ్రీను రాసిన ఎంతో చక్కనివాడు, వందేళ్లు పైబడి ఉన్నవాడు ఓ గురజాడ.. అందుకో వందనాలు అనే గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణాజీ, పెద్దింటి అప్పారావు, పి.వెంకట పతిరాజు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రచయిత తులసి

'తోటపల్లి'కి స్వల్ప వరద

- రెండు గేట్లు నుంచి నీరు విడుదల

తోటపల్లి (గరుగుబిల్లి): తోటపల్లి సాగునీటి ప్రాజెక్టుకు శనివారం స్వల్ప వరద ప్రవాహం పెరిగింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా నాగావళి నదిలోకి సుమారు 4 వేల క్యూసెక్కుల నీరు వస్తుంది. దీంతో స్పిల్‌వేకు చెందిన 2 గేట్లు నుంచి దిగువకు 1700 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు సామర్థ్యం 105 మీటర్లు కాగా, ప్రస్తుతం 103.90 మీటర్లు నిల్వ ఉందని డీఈ ఎస్.పాండు తెలిపారు. అలాగే కుడి, ఎడమ ప్రధాన కాలువల ద్వారా 1100 క్యూసెక్కుల సాగునీరు విడుదల చేశామన్నారు.


నీటిని దిగువకు విడిచిపెడుతున్న దృశ్యం

బ్యాడ్మింటన్ పోటీలకు క్రీడాకారులు



మెంటాడ, ఎస్.కోటలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మెంటాడ: మెంటాడ అమ్మ బ్యాడ్మింటన్ అకాడమికి చెందిన ఇద్దరు క్రీడాకారిణులు రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్టు చీఫ్ కోచ్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈనెల 20 నుంచి 23 వరకు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సీనియర్ విభాగంలో నిర్వహించనున్న ఈ పోటీలకు మెంటాడకు చెందిన లంక పార్వతి, కలగి శిరీష ఎంపికయ్యారని చెప్పారు. వీరిని అమ్మ సేవా సంస్థ వ్యవస్థాపకులు చొక్కాకు సన్యాసినాయుడు, కొండమ్మలు సర్పంచ్ పాండ్రంకి కొండమ్మ, విద్యా కమిటీ చైర్మన్ గెద్ద ధనుంజయరావు తదితరులు అభినందించారు.

శృంగవరపుకోట: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఈనెల 20 నుంచి 23 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎస్.కోట ఫ్రెండ్స్ అకాడమికి చెందిన క్రీడాకారులు ఆర్.శివకుమార్, కె.గోవిందరావులు ఎంపికైనట్టు చీఫ్ కోచ్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. క్రీడాకారులను ఫ్రెండ్స్ అకాడమి అధ్యక్షుడు ఇందుకూరి రఘురాజు, ఎంపీపీ రెడ్డి వెంకన్న, స్నేహ స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు అట్లూరి శ్రీవెంకటరావు, సుబ్బారావు, ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్వీ సత్యశేఖర్ తదితరులు అభినందించారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల ధర్నా రేపు

దాసన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు అశాస్త్రీయమైన వేతనాలు పెంపును నిరసిస్తూ 21న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహిస్తున్నామని సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జి.అప్పలసూరి ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రి ప్రిన్సిపాల్ కార్యదర్శి ఆమోదించిన దానికంటే తక్కువ వేతనాలు నిర్ణయించడం అన్యాయమని ఆందోళన వెలిబుచ్చారు. ఈనేపథ్యంలో ఉద్యోగులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వినాయక ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు

● పందిళ్ల ఏర్పాట్లలో నిర్వాహకులు బిజీ ● నిఘా పెంచిన పోలీసులు



పట్టణంలో వినాయక ఉత్సవాలకు పందిళ్లు వేస్తున్న యువకులు

(విజయనగరం టౌన్)

వినాయక ఉత్సవాలకు పట్టణం ముస్తాబవుతోంది. ఈనెల 25న వినాయక చవితి నేపథ్యంలో విజయనగరం పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లల్లో ఇప్పటికే పందిళ్లు ఏర్పాటయ్యాయి. ఏటేటా ఉత్సవాల నిర్వహణ భారం అవుతున్నా.. దాతల సహకారంతో ఉత్సవాలు నిరాటంకంగా సాగుతున్నాయి. రెండురోజులుగా పట్టణంలో కురుస్తున్న వర్షాలు వినాయక పందిళ్ల ఏర్పాటుకు కాస్తా ఇబ్బంది కలిగిస్తున్నాయి. అయినా.. ఏర్పాట్లలో నిర్వాహకులు వెనక్కి తగ్గడంలేదు. ఈ ఏడాది భారీ సెట్టింగులతో ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పలు మండపాల్లో వినాయక ఉత్సవాలను 21 రోజులు నిర్వహించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా రోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లు సైతం చూస్తున్నారు. వినాయక నిమజ్జనోత్సవం రోజున సాముగరిడీలు, పులివేషాలు, కోయ డ్యాన్స్‌లు, శక్తి వేషాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పేరుగాంచిన కళారూపాలు, వేషాలతో పట్టణ ప్రజలకు కనువిందు చేయనున్నారు. ఈమేరకు పట్టణంలోని కొత్తపేట, దాసన్నపేట, వీటి అగ్రహారం, బాలాజీ హెల్‌సేల్ మార్కెట్, పెద్ద మార్కెట్, చిన మార్కెట్, కర్రల మార్కెట్, పూల్‌బాగ్ కాలనీ, కణపాక, నవాబుపేట, ఇప్పిలివీధి, బుంగవీధి, జొన్నగుడ్డి, మజ్జివీధి, లంకవీధి, స్టేడియం కాలనీ తదితర చోట్ల ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించిన పందిళ్లు ఏర్పాటయ్యాయి.

ఉత్సవాలపై పోలీసు కన్ను

విజయనగరం పట్టణంలో నిర్వహించనున్న వినాయక ఉత్సవాల ఏర్పాట్లపై పోలీసు నిఘా పెటారు. ఉత్సవాలు నిర్వహించే వారి సమాచారాన్ని స్వీకరించేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికలు, రాష్ట్రంలో పలు ప్రాంతాలకు వెళ్లే పోలీసులు ఈనెల 23 లేదా 24కు జిల్లాకు చేరుకుంటారు. అనంతరం ఇక్కడ జరిగే ఉత్సవాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచే అవకాశం ఉంది. ఉత్సవాలకు మైక్ పర్మిషన్ దగ్గర నుంచి అనుపోత్సవం వరకూ వారు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి సమగ్ర సమచారాన్ని పోలీసులు సేకరించనున్నారు. అల్లర్లు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ముఖ్యంగా ఉత్సవాల నిర్వహణ సమయంలో అసభ్య నృత్యాలకు తావు లేకుండా చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

పట్టణంలోని వినాయక ఆలయాల్లో...

విజయనగరం పట్టణంలోని సిటీబస్టాండ్, అయ్యన్నకోనేరు గట్టుతో పాటు, పట్టణంలోని పలు వినాయక ఆలయాల్లో వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా ఆలయాల్లో వినాయకస్వామికి బ్రహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.



వినాయక ఉత్సవాలకు వేసిన పందిరి



పైడితల్లి చిత్రపటం ఎదుట వేదిక ప్రతినిధుల నివాళి

పైడితల్లి నాయుడుకు ఘన నివాళి

దాసన్నపేట: తూర్పుకాపుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మాజీ ఎంపీ కొండపల్లి పైడితల్లినాయుడు అని తూర్పుకాపు సామాజిక వేదిక జిల్లా అధ్యక్షుడు గొర్లె వెంకటరమణ కొనియాడారు. ఈమేరకు శనివారం ఆర్ఎంబీ సమీపంలో వేదిక కార్యాలయంలో కొండపల్లి పైడితల్లినాయుడు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పైడితల్లి నాయుడు చిత్రపటానికి వేదిక ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన పైడితల్లినాయుడు అంచెలంచెలుగా పార్లమెంట్ సభ్యుడి స్థాయికి ఎదిగారన్నారు. నిరాడంబరుడు, నిస్వార్ధ పరుడుగా పేరుగాంచారని కీర్తించారు. తూర్పుకాపుల సమస్యలపై పోరాడి వాటిని పరిష్కరించిన మహనీయుడు పైడితల్లినాయుడు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు మజ్జి అప్పారావు, రామకృష్ణరావు, నాగభూషణ రావు, రొంగలిరామారావు, తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి పై చర్యలు తీసుకోండి'

రింగురోడ్డు: ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణపై చర్యలు తీసుకోవాలి. బేషరతుగా దళితులకు ఆయన క్షమాపణ చెప్పాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అలుగు వెంకటరావు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆయన సంఘం కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. దళితులు శుభ్రంగా ఉండరు, చదువు రాదని మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయనలోని పెత్తందారీ అహంకారానికి ఫ్యూడల్ భావజాలానికి నిదర్శనమన్నారుమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యం అన్నారు. దళితులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలన్నారు. దళితులపై దాడులు అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వివాదస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సందడిగా ఏకపాత్రాభినయం పోటీలు

రింగురోడ్డు : కణపాకలోని అంబేద్కర్ భవనంలో శనివారం రాంబార్కి అప్పలనాయుడు స్మారక బాలల నాటక పరిషత్ నెలవారీ జిల్లాస్థాయి ఏకపాత్రాభినయ పోటీలు శనివారం సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజ సేవకులు నీపిల్లి అప్పారావు, వాలురెప్పలరాజు, డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు, డాక్టర్ టి. వెంకటేశ్వరావు, శంకరరావు, తదితరులను పరిషత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రముఖ న్యాయవాది నాలుగెస్సులరాజు మాట్లాడుతూ విలువలు కోల్పోతున్న ఈ రోజుల్లో పిల్లలకు విలువలు గురించి ఏకపాత్రాభినయ ప్రదర్శనలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో తెలుగుభాషా సేవా సంఘం అధ్యక్షుడు ఆర్.బి. రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు పొందిన విద్యార్థులతో సమితి సభ్యులు

హిమబిందుకు ఘన సత్కారం



హిమబిందుని సత్కరిస్తున్న దృశ్యం

దాసన్నపేట: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాధాకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మహారాజా సంగీత నృత్య కళాశాల ఉపాధ్యాయిని దామరాజు హిమబిందుకు ఘన సత్కారం జరిగింది. నాట్యరంగంలో ఆమె చేస్తున్న అవిరళ కృషిని అభినందిస్తూ శ్రీక్షేత్రమ్ వ్యవస్థాపకుడు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, ప్రముఖ సంగీత విద్వాంసురాలు అనూరాధా దేశాయ్, మండపాక శారద... హిమబిందును సత్కరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు ముని శ్రీరామకృష్ణ, కార్యదర్శి పల్లా లావణ్య యాదవ్, మానసజ్యోతి, కెవిఎస్ మౌనిక, ఎం.రోజాతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

'ఫొటోగ్రఫీ సృజనాత్మక కళ'

దాసన్నపేట: ఫొటోగ్రఫీ సృజనాత్మక కళ అని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అల్లు నరేంద్ర అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ -105 ఆధ్వర్యంలో తోటపాలెం గాయత్రి విద్యాసంస్థలో శనివారం ఏర్పాటైన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. దృశ్యాన్ని సజీవంగా ఉంచాలనే ఉద్దేశంతో పారిస్‌లో తొలుత బ్లాక్ అండ్ వైట్ కెమెరా అందుబాటులోకి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. క్లబ్ గవర్నర్ గురుప్రసాద్ మాట్లాడుతూ... 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫొటోగ్రఫీ ప్రోసెస్‌పై పేటెంట్ సొంతం చేసుకున్న నేపథ్యంలో అదేరోజూ ఏటా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని వివరించారు. లాలా దీనదయాళ్ మన దేశంలో ఫొటోగ్రఫీకి స్వీకారం చుట్టారని ప్రస్తావించారు. అనంతరం జిల్లాలో సేవలందిస్తున్న ఫొటోగ్రాఫర్లకు వీడియోగ్రాఫర్లకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షురాలు కె.విమలారాణి, గాయత్రి పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్వీ నరసింహారావు ఉన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

భోగాపురం: మండలం నారుపేట సమీపంలో జాతీయరహదారిపై ఆదివారం ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొనడంతో ఎ.చంద్రశేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నానికి చెందిన చంద్రశేఖర్ ద్విచక్రవాహనంపై విశాఖ నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తుండగా అదే దారిలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో చంద్రశేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విజయనగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

● ఎక్సైజ్ సీఐ శైలజారాణి

నెల్లిమర్ల : గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ శైలజారాణి హెచ్చరించారు. ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బెల్ట్ దుకాణాల యజమానులతో పాటు వారికి సహకరించిన వారిని కూడా నిందితులుగా గుర్తిస్తామన్నారు. బెల్ట్ దుకాణాల నిర్వహణపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. రహస్యంగా అమ్మకాలు చేసినా తమ నుంచి తప్పించుకోలేరని ఆమె అన్నారు. గ్రామాల్లో యువకులు చైతన్య వంతంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. గ్రామాల్లో నిరంతర నిఘా ఉంచామన్నారు. లైసెన్సు పొందిన మద్యం దుకాణాల్లో ఎంఆర్పీ కంటే ఎక్కువకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని దుకాణాల యజమానులు గమనించాలని ఆమె సూచించారు. ఈ ర్యాలీలో ఎక్సైజ్ ఎస్ఐ జోగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు బెల్టుషాపులపై కేసుల నమోదు



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ఎస్ఐ

పూసపాటిరేగ : గొలుసు దుకాణాలపై శనివారం నిర్వహించిన దాడుల్లో మండలం చింతపల్లిలో రెండు బెల్టుషాపులపై కేసులు నమోదు చేశారు. ఎస్.ఐ. కళాధర్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు దుకాణాల నుంచి 19 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బర్రి లక్ష్మి, మైలపల్లి పోలీసును అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ బల్టషాపుల నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాణ్యత లోపమా... అధికారుల నిర్లక్ష్యమా?

● నెల రోజులకే గోతులమయమైన రోడ్డు

డెంకాడ: మండల కేంద్రం నుంచి నాతవలస జాతీయరహదారి వరకు సుమారు రూ.2 కోట్లతో ఆర్అండ్‌బి రోడ్డు జులైలో నిర్మించారు. అయితే నెలరోజులకే రోడ్డు బీటలు వారి అధ్వానంగా మారింది. రోడ్డు మధ్యలో గోతులు ఏర్పడ్డాయి. కురుస్తున్న వర్షాలకు గోతుల్లో నీరు చేరి రోడ్డు ఛిద్రంగా మారుతోంది. నెలరోజులకే రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడం ప్రజల నుంచి పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. రహదారి పనుల్లో నాణ్యత లోపం.. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.



నిర్మాణం చేపట్టిన నెలరోజులకే శిథిలావస్థకు చేరుకున్న రోడ్డు

పరాయి పంచన ప్రభుత్వ కార్యాలయాలు

● రూ.వేలకు వేలు అద్దె చెల్లిస్తున్న వైనం ● అయినా సౌకర్యాలు కరువు ● ప్రభుత్వ నిధులు వృథా



అద్దె భవనంలో నడుస్తున్న మత్స్యశాఖ కార్యాలయం

భోగాపురం: మండలంలో చాలా ప్రభుత్వ కార్యాలయాలు పరాయి పంచలో మగ్గుతున్నాయి. రూ.వేలకు వేలు అద్దె చెల్లిస్తూ అరకొర వసతులతో కాలం వెళ్లదీస్తున్నాయి. దీంతో కార్యాలయాల ఉద్యోగులతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మత్స్యశాఖ కార్యాలయం, ఇరిగేషన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, ఐసీడీఎస్, ఎక్సైంజ్ కార్యాలయం, గ్రంథాలయం గత కొన్నాళ్లుగా అన్ని అద్దె కొంపల్లో నడుస్తోన్నాయి. మండల కేంద్రంలో ఎస్సీ బాలుర, బాలికల వసతిగృహాలు, యునాని వైద్యశాల ఖాళీగా ఉన్నాయి. అందరికీ అందుబాటులో ఉన్న వీటిని నిరుపయోగంగా వదిలేస్తున్నారే తప్ప అద్దె కొంపల్లో ఉన్న కార్యాలయాలను ఇక్కడకు తరలించడం లేదు. ప్రతి నెలా వేలల్లో అద్దె చెల్లించి ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారే గాని అన్ని సౌకర్యాలతో ఖాళీగా ఉన్న భవనాలను వినియోగించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

హుద్‌హుద్ భవనాలను ఎప్పటికి పూర్తిచేస్తారు?

● ఏళ్లు గడుస్తున్నా ఎందుకు పూర్తి కావడం లేదు ● గృహనిర్మాణశాఖ అధికారుల నిలదీత ● కోరం లేక ఆలస్యంగా మండల సర్వసభ్య సమావేశం

పూసపాటిరేగ: మండలంలో హుద్‌హుద్ భవనాల నిర్మాణం ఏళ్ల గడుస్తున్నా ఎందుకు పూర్తి కావడం లేదని, అసలు పనులను ఎప్పటికి పూర్తి చేస్తారని పలువురు ప్రజాప్రతినిధులు గృహనిర్మాణశాఖ అధికారులను నిలదీశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మహంతి చిన్నంనాయుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు హాజరయ్యారు. కోరం చాలకలేకపోవడంతో సమావేశం ఆలస్యంగా ప్రారంభమయ్యింది. హుద్‌హుద్ భవనాల నిర్మాణం ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పాలని గృహనిర్మాణశాఖ ఏఈ మురళిని సభ్యులు ప్రశ్నించారు. ఏఈ స్పందిస్తూ... కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు పూర్తి కాలేదని, దీంతో ఆయనకు అపరాధ రుసుం విధించామని తెలిపారు. వెంటనే గృహాలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఆదేశించారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ నెలలో సాధారణ వర్షపాతం కన్నా అధికంగా నమోదుకావడంతో మండలంలో ఉబాలు ఊపందుకున్నా యన్నారు. గతంలో కంటే వేరుశెనగ విస్తీర్ణం గణనీయంగా తగ్గిందన్నారు. రైతులు మొక్కజొన్నపై మొగ్గు చూపుతున్నారని తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నట్లు చెప్పారు. వైద్యఆరోగ్యశాఖ అధికారి రాజేష్‌వర్మ మాట్లాడుతూ, స్థానిక పీహెచ్‌సీకి డయేరియాకు ప్రత్యేక వార్డు అవసరమని తెలిపారు. సాధారణ వార్డులో డయేరియా రోగులను ఉంచడంతో మిగిలిన రోగులకు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. కొత్తగా వచ్చిన సర్వేయర్ ప్రైవేటు వ్యక్తుల పనులకు, డబ్బులు వచ్చే పనులకు మాత్రమే హాజరవుతున్నాడని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని, ఇదే పరిస్థితి కొనసాగితే చర్యలు తప్పవని సర్వేయర్‌ను ఎంపీపీ హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీవో నారాయణరావు, ఎంఈవో ప్రకాషరావు, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



హౌసింగ్ ఏఈతో చర్చిస్తున్న ఎంపీపీ

ఏఎంసీ డైరెక్టరుగా సుధీర్ నియామకంపై అసంతృప్తి

భోగాపురం: పూసపాటిరేగ మార్కెట్ కమిటీ డైరెక్టరుగా తన కుమారుడు సుధీర్‌ను నియమించడంపై ఎంపీటీసీ సభ్యుడు సూర్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు తెలియకుండా తన కుమారుడ్ని ఎందుకు నియమించారని ఎంపీపీ కర్రోతుబంగార్రాజు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల తమలోతమకు మనస్పర్థలు వచ్చే అవకాశం ఉందని ఆయన వాపోయారు. సుధీర్‌ను ఏఎంసీ డైరెక్టర్‌గా తొలగించాలని, లేదంటే ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తామని సూర్యనారాయణ స్పష్టం చేశారు.

మొక్కలతోనే మానవ మనుగడ

నెల్లిమర్ల : మొక్కలతోనే మానవ మనుగడ అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ టి. జయరామ్ అన్నారు. శనివారం స్థానిక జరజాపుపేట లోని వివిధ ప్రాంతాల్లో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటేందుకు గృహిణులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. పల్లెనుంచి పట్టణాల వరకు పచ్చదనంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద మొక్కలు నాటుతున్నామన్నారు. తొలుత పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థులకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న కమిషనర్

భోగాపురం: మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని ఎంపీపీ కర్రోతుబంగార్రాజు అన్నారు. స్థానిక జాతీయ రహదారి సమీపంలో ఉన్న డంపింగ్ వద్ద వనం-మనంలో భాగంగా శనివారం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు మానవాళి మనుగడకు ఎంతో అవసరమని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ఈవోపిఆర్డీవో రామారావు, ఏపీఎం పద్మ, ఫారెస్ట్ అధికారి శివశంకర్, ఏపీవో ఆదిబాబు, కార్యదర్శి రామకృష్ణనాయుడు, నాయకులు కె.సుభోషణరావు పాల్గొన్నారు.



భోగాపురం : మొక్కలు నాటుతున్న ఎంపీపీ

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	లై
శ్రీనివాస :	జయ జానికి నాయక

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	జయ జానికి నాయక

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

బొబ్బిలి: ఉపాధ్యాయులు ఉత్తీర్ణత శాతం సాధించేదుకు కృషి చేయాలని డీఈవో అరుణకుమారి కోరారు. బొబ్బిలి సంస్థానం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంల సమావేశంలో డీఈవో మాట్లాడారు. పాఠశాలల్లో సక్రమంగా విద్యాబోధన చేయడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు. పాఠశాలల్లో మిగిలిన ఖాళీలు, మార్పులు చేర్పులు నివేదికలు తయారు చేసి, పంపించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఈవో సత్యన్నారాయణమూర్తి, ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పికొండ

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

రామభద్రపురం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఎంపీపీ అప్పికొండ శ్రీరాములునాయుడు సూచించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు శనివారం మండల, గ్రామ జన్మభూమి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రభుత్వం జన్మభూమి కమిటీలకు అధిక ప్రాధాన్యం కల్పించి, గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తీసుకువెళ్లాలని నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలన్నింటిని పారదర్శకంగా అర్హులకు అందించేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మరలా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసేందుకు పార్టీని పటిష్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి చింతల రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

బొబ్బిలి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి సోమేశ్వరరావు శనివారం 100 మంది పేదలు, వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫొటోగ్రాఫర్‌లంతా మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కృషి చేయాలన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసే విధంగా ఫొటోలు తీయడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజన్, సన్యాసిరావు, శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకటిన మిలియన్ మార్చ్


ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు

బొబ్బిలి: విజయవాడలో సెప్టెంబరు 1 నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కంట్రీబ్యూటరీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, పైలనాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. కంట్రీబ్యూటరీ పింఛన్ విధానాన్ని మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోవాలని కోరారు. నూతన పింఛన్ విధానం రద్దు చేసి, పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి, బాడంగి, బలిజిపేట, రామభద్రపురం, సీతానగరం, మక్కువ మండలాలకు చెందిన సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘాల నాయకులు తవిటినాయుడు, జేసీ రాజు పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పేవరకు నిరసన

పార్వతీపురం టౌన్: గిరిజన, దళితులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి సీహెచ్ ఆదినారాయణరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పేవరకు నిరసనలు ఆగవని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సురగాల ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. శనివారం స్థానిక సౌందర్య థియేటర్ కూడలి నుంచి ఆసుపత్రి కూడలి వరకు ఆయన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గిరిజన, దళితులను అవమాన పరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దురహంకారానికి నిదర్శనమన్నారు.

చినుకు పడితే శివరాత్రి!

● కారుతున్న బాడంగి బాలుర వసతిగృహం ● తడిసి ముద్దవుతున్న సామగ్రి

బాడంగి: చినుకు పడితే చాలా మంది రైతులు సంతోషిస్తారని, దీనికి భిన్నంగా బాడంగి బాలుర వసతిగృహం వార్డెన్‌కు కంటిమీద కునుకు ఉండడం లేదు. వర్షం కురిస్తే, కారిపోతుంది. వసతిగృహంలో పిల్లలకు సంబంధించిన వంట సామగ్రి ఎక్కడ తడుస్తాయని టార్పాన్‌లు కప్పి, అనునిత్యం కాపలా కాయాల్సిన పరిస్థితి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వసతిగృహం మొత్తం కారిపోవడంతో పిల్లలకు వండాల్సిన పప్పులు, బియ్యం తడిచిపోతాయని, తానే స్వయంగా కప్పుకోవాల్సి వస్తుందని తక్షణమే అధికారులు స్పందించి, మరమ్మతులకు నిధులు కేటాయించాలని వార్డెన్ కోరుతున్నారు. మంత్రి రంగారావు దృష్టి సారించి, మరమ్మతులకు నిధులు కేటాయించాలని హెచ్ డబ్ల్యూవో సింహాచలం వేడుకుంటున్నారు. తలుపులు, కిటికీలు ఊడిపోయాయని, వీటికి నిధులు కేటాయించాలని, వర్షాకాలం కావడంతో పిల్లలు పడుకునేందుకు అనువుగా వసతిగృహం లేదని ఆవేదన చెందారు.


సామగ్రిపై టార్పాలిన్ కప్పుతున్న వార్డెన్

మట్టి విగ్రహాలకు పూజించండి

నారాయణపువలస (బొబ్బిలి రూరల్): నారాయణపువలసలో శనివారం కారుణ్య సంస్థ వ్యవస్థాపకుడు జేసీ రాజు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మట్టి విగ్రహాలు పూజించడం వలన పర్యావరణం కలుషితం అవదని తెలిపారు. అదే రసాయనాలతో చేసిన వినాయక విగ్రహాలు నీటిలో కరుగక పర్యావరణం కలుషితమవుతుందని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు.

రామభద్రపురం: రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలకు ఆరాధించాలని పర్యావరణ పరిరక్షక సమితి మండల కార్యదర్శి రాజునాయుడు కోరారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే వారు మట్టి విగ్రహాలకు పూజలు చేస్తే, వాతావరణం కాలుష్యం కాకుండా ఉంటుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వినియోగిస్తే, పర్యావరణం కలుషితమై వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అలాగే వస్తువుల ధరలు పెరిగే అవకాశాలకు తావివ్వరాదన్నారు.


మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న జేసీ రాజు

920 హెక్టార్లలో వరినాట్లు

బాడంగి: ఇటీవల కురిసిన వర్షాలతో మండలంలో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. ఇప్పటివరకు 920 హెక్టార్లలో వరినాట్లు వేసినట్టు వ్యవసాయాధికారి గోపీకృష్ణ తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1100 హెక్టార్లలో వరినాట్లు పడగా, ప్రస్తుతం కురిసిన వర్షం వల్ల మరో 100 హెక్టార్లలో నాట్లు జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు 1370 హెక్టార్లలో చెరకు, 600 హెక్టార్లలో గోగు, 322 హెక్టార్లలో వేరుశనగ, 172 హెక్టార్లలో పత్తి, 120 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేస్తున్నట్టు ఇ-క్రాప్ ద్వారా నమోదు చేసినట్టు తెలిపారు. రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని, రసాయనిక ఎరువులు తగ్గించుకుంటే వరి పంటకు తెగుళ్ల నివారించవచ్చన్నారు. జిప్సం కావాల్సిన రైతులు పాసుబుక్ జెరాక్స్‌లతోపాటు ఆధార్ కార్డు తీసుకువస్తే అందజేస్తామన్నారు.


బాడంగి సమీపంలో వరినాట్లు వేస్తున్న రైతులు

గ్రామస్థాయి సమస్యలు తెలుసుకోండి

● తహసీల్దార్లకు ఆర్డీవో సుదర్శన దొర ఆదేశం

పార్వతీపురం: తహసీల్దార్లు గ్రామాల్లో పర్యటించేటప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో బి.సుదర్శనదొర ఆదేశించారు. శనివారం పార్వతీపురం డివిజన్ పరిధిలో తహసీల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లోకి వెళ్లేటప్పుడు ఒకే సమస్యపై దృష్టి కేంద్రీకరించకూడదని, సమస్యలు ఏమైనా ఉంటే చెప్పే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో అందుతున్న వినతులను పరిశీలించి, వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఏదైనా సమస్యపై వినతి పత్రం అందించేటప్పుడు కొంతమంది వీఆర్‌వోలు ఆ సమస్య పరిష్కరించలేమని అంటున్నట్టు ప్రజలు చెబుతున్నారని, ఇటువంటి వీఆర్‌వోలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని తహసీల్దార్లను ప్రశ్నించారు. వినతి పత్రాలు తీసుకున్న తరువాత క్షేత్రస్థాయిలో సమస్యపై పరిశీలించి సాధ్యాసాధ్యాలు చెప్పాలే తప్ప అర్జీదారులను నొప్పించే విధంగా వీఆర్‌వోలతో పాటు ఏ ఒక్క అధికారి వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో తహసీల్దార్లు, డీటీ చంద్రమౌళి, రామకృష్ణ పాల్గొన్నారు.


డ్రైవర్‌లతో మాట్లాడుతున్న ఏఎస్ఐ

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

రామభద్రపురం: నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఏఎస్ఐ మహేష్ హెచ్చరించారు. శనివారం రామభద్రపురం సమీపంలో జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఆటో డ్రైవర్‌లతో సమావేశం నిర్వహించి, చట్టాలను గౌరవించి, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. పరిమితికి మించిన ప్రయాణికులు, సరుకులను రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు. మోటారు వాహన చట్టాలను అనుసరించి, ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ విధిగా ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలకు వెనుకాడబోమని తేల్చిచెప్పారు.

సమస్యలు పరిష్కరించండి

పార్వతీపురం: ఎన్‌సీఎస్ కర్మాగారానికి సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఆర్డీవో బి.సుదర్శనదొరను కోరారు. శనివారం ఆర్డీవోను కలిసి చెరకు రైతుల సమస్యలతో పాటు రెవెన్యూశాఖ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ ప్రజలు అందిస్తున్న వినతులతో పాటు తన దృష్టికి వస్తున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.

నిషేధిత వస్తువులు విక్రయిస్తే చర్యలు

గరుగుబిల్లి: ఆరోగ్యానికి హానికలిగించే నిషేధిత వస్తువులను విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ఎస్.హరిబాబునాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి చిలకాంలో రూ.4 వేలు విలువ చేసే ఖైనీలు, గుట్కాలను స్వాధీన పర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గుట్కా అమ్మకాలు, గొలుసు దుకాణాలు నిర్వహిస్తే సహించేది లేదని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం అందించాలని కోరారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 17న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 18న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు ఆదివారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- ఆనందోబ్రహ్మ
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- పిచా
వెంకటేష్	- భూతాల దిబ్బ
శ్రీలక్ష్మి	- నేనే రాజు నేనే మంత్రి

హుకుంపేటలో సామూహిక కుంకుమార్చన

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలోని హుకుంపేటలో శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు 100 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ కార్యక్రమంలో హుకుంపేట పెద్దలు, మహిళలు, ఆలయ కమిటీ ప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపల్ చైర్మన్	9441136999
మున్సిపల్ కమిషనర్	9849905791
మున్సిపల్ ఇంజనీరు	9849906481
టౌన్ ప్లానింగ్ అధికారి	9849908119
మున్సిపల్ హెల్త్ఆఫీసర్	9849907018
టౌన్ సర్వేయర్	9849906486
మున్సిపల్ మేనేజరు	9849906951
మున్సిపల్ హెల్త్ఆఫీసర్	9849907018
మెప్మా పీడీ	9701385770

పోలీసు అధికారులు

వన్టౌన్ సీఐ	9440795914
టూటౌన్ సీఐ	9440795923
విజయనగరంరూరల్ సీఐ	9440795937
వన్టౌన్ ఎస్ఐ-1	9440795921
వన్టౌన్ ఎస్ఐ-2	9885860461
టూటౌన్ ఎస్ఐ-1	9440795916
టూటౌన్ ఎస్ఐ-2	9989869420
రూరల్ ఎస్ఐ	9440795917
ట్రాఫిక్ ఎస్ఐ	9440904737
ట్రాఫిక్ ఎస్ఐ	9491404508
ట్రాఫిక్ ఎస్ఐ	7386988155
ఉమెన్ పీఎస్ ఎస్ఐ	9642998834

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: ఆనందో బ్రహ్మ
హిమగిరి	: గౌతమ్నంద
సప్తగిరి	: లై
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్సీఎస్	: నక్షత్రం

ఎన్సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక, లై, అనబెల్

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్రూట్	25-00
ఉల్లిపాయలు	29-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	52-00
కీర దోస	20-00

నగరం.. నరకం..

వర్షాలతో చిత్తడిగా మారిన పట్టణం.. ఆపై పారిశుధ్య లోపం

అడుగు తీసి అడుగు వేసేందుకు ఆలోచించాల్సిన దుస్థితి



మార్కెట్ రహదారి దుస్థితి

(విజయనగరం టౌన్)

రెండురోజులుగా వర్షాలు కురుస్తుండటంలో విజయనగరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎక్కడిక్కడ వరదనీరు నిలిచింది. పట్టణంలో మార్కెట్ ప్రాంతం చిత్తడిగా మారింది. పారిశుధ్య కార్మికులు కాలువలు, రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నా... వర్షాలు ఏకదాటిగా కురుస్తుండడంతో మళ్లీ యథావిధిగా మారుతున్నాయి. పటణంలో ఇప్పటికే మరమ్మతులకు గురైన రోడ్లలో వరదనీరు నిల్వ ఉంటోంది. పట్టణంలోని బుచ్చెన్నకోనేరు రోడ్డు పరిస్థితి దయనీయంగా ఉం ది. బుచ్చెన్న కోనేరు నుంచి గాజులరేగ వెళ్లే రహదారి, గాజులరేగలోని పలు ప్రాంతాలు, రామారాయుడు రోడ్డు, చిన మార్కెట్, పెదమార్కెట్, మున్సిపల్ కార్యాలయం నుంచి గణేష్ ఆలయానికి వెళ్లే రోడ్డుతో పాటు శివారు ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. శనివారం కురిసిన వర్షాలకు ప్రధానంగా ఫుట్పాత్ వ్యాపారులు, షాపులు తీయని పరిస్థితి నెలకొంది. తోపుడుబళ్ల వ్యాపారులు వర్షం కారణంగా ఇబ్బంది పడ్డారు. మరో ఐదు రోజుల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వ్యాపారాలు ఊపందుకునే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో వర్షాలు కురుస్తుండటంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. అలాగే.. కొత్తపేట, కుమ్మరవీధి, దాసన్నపేట కుమ్మర వీధిలో వినాయక విగ్రహాలు తయారు చేసే వారు సైతం అవస్థలు పడుతున్నారు. తయారు చేసిని విగ్రహాలు భద్రపర్చేందుకు వారు ఇబ్బంది పడుతున్నారు. ఉత్సవాలు నాలుగురోజుల్లో మొదలు కానుండటంతో వారు తలలు పట్టుకుంటున్నారు.



మురుగుకూపంలా మారిన రహదారి.. రహదారిలో చెత్తాచెదారాలు, బురద.. చెత్తపోగుల మధ్యే వ్యాపారాలు

'మినీ కవితలతో సాహిత్యం సుసంపన్నం'

విజయనగరం (ఆంధ్రజ్యోతి): మినీ కవితలైన నానీలు, హైకులు, రెక్కలు నేటి సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నాయని ప్రముఖ కవి పి.లక్ష్మణరావ్ అన్నారు. ఈమేరకు శనివారం సాయంత్రం గురజాడ గ్రంథాలయంలో కౌముది పరిషత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆధునిక కాలంలో మినీ కవితల ప్రక్రియపై ఆయన మాట్లాడారు. రూపంలో చిన్నవైనా.. అవి హృదయాన్ని హత్తుకునేలా ఉంటాయన్నారు. కార్యక్రమంలో దవళ సర్వేశ్వరరావు, నేరేళ్ల వెంకటరావు, సమ్మాన కర్తగా వ్యవహారించారు. ఈ సందర్భంగా కవి లక్ష్మణరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం



రామనారాయణంలో కల్యాణోత్సవం

దాసన్నపేట: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం లో సీతారాముల కల్యాణం శనివారం కన్నుల పండువగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు ఆలయం ప్రధానార్చకుడు నాగవర్ధన్కుమార్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగరత్నమ్మ, నారాయణం నీరజ వల్లి, చంద్రకళ, విక్రమాదిత్య, చక్రవర్తి ఉన్నారు.

విజయనగరం-ఆంధ్రజ్యోతి: పట్టణంలోని శంకరమఠంలో శనివారం సీతారాముల కళ్యాణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఉదయం 7 గంటల నుంచి కార్యక్రమాలు మొదలయ్యాయి. కార్యక్రమానికి పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో శంకరమఠం కార్యదర్శి జీఎన్ మూర్తి, జీఎస్ ప్రకాశ్ దంపతులు, టీఎస్ ప్రకాష్ దంపతులు, వై బుచ్చిరాజు దంపతులు, ప్రకాశరావు, సూర్యలక్ష్మి, అర్చకులు సీతారామ్, నానాజీ, సు బ్రహ్మణం, నేమాని రామం, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

కొళాయిలకు మోటార్లపై చర్యలు



33వ వార్డులో మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి

విజయనగరం టౌన్: తాగునీటి కొళాయిలకు మోటార్లకు కనెక్ట్ చేస్తే సదరు కుళాయి కనెక్షన్ను తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి హెచ్చరించారు. 33 వార్డు పరిధిలోని బొత్సపేట, నాయుడుపేట తదితర ప్రాంతాల్లో ఆమె శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కొంత మంది మహిళలు తాగునీరు సక్రమంగా అందడంలేదని ఫిర్యాదు చేశారు. రోజు తప్పించి, రోజు తక్కువ నీరు రావడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఇందుకు ఆమె స్పందించి కొళాయిలకు మోటార్లు ఏర్పాటుచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుధ్య సమస్య పరిష్కారానికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

ఫొటోగ్రాఫర్లకు సన్మానం



విజయనగరం టౌన్: ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తరాంధ్ర టీడీపీ శిక్షణ కార్యక్రమాల ఇన్చార్జి కలిశెట్టి అప్పలనాయుడు శనివారం పట్టణంలోని ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. మండల పరిధిలోని దుప్పాడలో నిర్వహిస్తున్న టీడీపీ శిక్షణ శిబిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఫొటోగ్రాఫర్ల సేవలను కొనియాడారు.

ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న కలిశెట్టి అప్పలనాయుడు

ప్రజారోగ్యమే ధ్యేయం

గుర్ల: ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా వైద్య సిబ్బంది పనిచేస్తున్నట్టు తెట్టంగి పీహెచ్‌సీ వైద్యాధికారి సంతోషి రూప తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. పీహెచ్‌సీలో 12 గంటలు మాత్రమే సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. మండల స్థాయిలో వైద్య సిబ్బంది సక్రమంగా పనిచేస్తున్నారన్నారు. ఒకవేళ పని చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాధుల నియంత్రణకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

ముదురుతున్న రాస్తా వివాదం!

- దారి నాదేనంటున్న వ్యాపారి
- ఆందోళనలో స్థానికులు

చీపురుపల్లి: పట్టణ పరిధి ఆంజనేయ థియేటర్ రోడ్డులో కిరోసిన్ బంకు పక్కన ఉన్న రాస్తా వివాదంగా మారుతుంది. గతంలో ఈ రోడ్డులో ఎస్సీ హాస్టల్ ఉండేది. హాస్టల్‌కి వెళ్లేందుకు సీసీ రోడ్డు నిర్మించారు. అయితే ఎస్సీ హాస్టల్ గురుకుల పాఠశాలలో విలీనం చేసిన తరువాత రస్తా వివాదం తెర మీదకు వచ్చింది.

రమేష్‌కు ఆంజనేయ థియేటర్ రోడ్డులో కిరోసిన్ బంకు ఉంది. ఈ బంకు పక్కన రస్తాగానే నేటి వరకు స్థానికులు వినియోగించుకుంటున్నారు. ఈ రోడ్డు గుండా స్థానికలు రాకపోకలు సాగిస్తుండేవారు.

మూడు రోజుల క్రితం బంకు పక్కన ఉన్న సిమెంట్ రోడ్డు నాది అంటూ వ్యాపారి జామి రమేష్ జేసీబీతో రోడ్డును తొలగించారు. వెంటనే స్థానికులు వచ్చి, పనులను అడ్డుకున్నారు. ఇది రాస్తా అని, ఈ దారిని ఎలా మూసివేస్తారని రమేష్‌ను నిలదీసారు. దీనిపై పంచాయతీ ఈవో శ్రీనివాసరావుకు కూడా వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఈవో వ్యాపారి రమేష్‌కి నోటీసులు జారీ చేశారు. సీసీ రోడ్డును ఎందుకు తొలగించారో వివరణ ఇవ్వాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, రమేష్ మాత్రం రాస్తా నాదేనని అంటున్నాడు. గతంలో సీసీ రోడ్డు నేనే నిర్మించానని చెబుతున్నారు.



వివాదానికి కారణమైన మార్గం

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన అవసరం

చీపురుపల్లి: ప్రతి ఒక్కరికీ ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా యువజన సర్వీసుల శాఖ సీఈవో ఎం.సత్యన్నారాయణ తెలిపారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ, రెడ్‌క్రాస్ సంయుక్తంగా శనివారం చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ, ప్రమాదాల్లో ప్రథమ చికిత్స ఎంతో అవసరమని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలని తమను తాము రక్షించుకుని, ఇతరులను రక్షించేందుకు ప్రయత్నించాలని సూచించారు. వాతావరణంపై ముఖ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని, చుట్టు పక్కల ప్రజలకు తెలియజేసి, అప్రమత్తం చేయాలని కోరారు. అనంతరం ఆపద సమయంలో నిర్వహించే ప్రథమ చికిత్సపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి త్రినాథ్, కళాశాల ప్రిన్సిపాల్ తాతారావు, అగ్రిమాపక అధికారి ఎ.వెంకటరావు, ఆశయ యూత్ అధ్యక్షుడు రెడ్డి రమణ, శిక్షకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సీఈవో సత్యన్నారాయణ

ఒకటిన చలో విజయవాడ

గరివిడి: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఏపీ సీపీఎస్ ఈఏ సంఘం పిలుపు మేరకు సెప్టెంబరు ఒకటన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఉపాధ్యాయ సంఘాల నేతలు తెలిపారు. దీనికి సంబంధించిన గోడ పత్రికలను శనివారం ఎమ్మార్సీ భవనం వద్ద ఎంఈవో రామారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. విజయవాడలో మిలియన్ మార్చ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎ.సత్యన్నారాయణ, బి.నారాయణరావు, జె.లక్ష్మణ, టి.జగదీష్, రఘునాథరాజు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోగ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- ఆనందో బ్రహ్మ
విష్ణు	- ఫిదా
నటరాజ్	- ప్రతి క్షణం



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న గ్రామస్థులు

గర్భిణులకు సామూహిక సీమంతాలు

గరివిడి: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కేఎల్ పురం ఉప సర్పంచ్ పాండ్రంకి కామేశ్వరరావు అన్నారు. శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ, చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా సరఫరా చేయాలని కోరారు. అనంతరం కామేశ్వరరావు సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 703 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎస్‌కేపీ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాత భవనాల తొలగింపునకు వేలంపాట

చీపురుపల్లి: పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పాత శిథిల భవనాలు తొలగించడానికి వేలం పాటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు హెచ్‌ఎం అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత భవనాలను తొలగించేందుకు అధికారుల నుంచి ఆదేశాలు అందాయని, ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం ఉంటుందని, వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు కింద రూ.500 చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

ఆధునిక పద్ధతులతో అధిక లాభాలు

మెరకముడిదాం: ఆధునిక పద్ధతిలో వరినాట్లు వేసుకోవాలని, దీనివల్ల రైతులకు లాభాలు ఉన్నాయని ఏవో పి.ప్రసాదరావు తెలిపారు. శనివారం బిళ్లలవలస గ్రామంలో ఆధునిక యంత్రాలతో వరినాట్లు వేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. యంత్రాల ద్వారా వరినాట్లు వేస్తే వరుస క్రమంలో నాట్లు ఉంటాయని, విత్తన ఖర్చు ఆదా అవడంతో పాటు నారుతో నాట్లు చేసుకోవచ్చన్నారు. వరుస క్రమంలో ఉండడం వల్ల పంటకు గాలి, వెలుతురు తగిలి, తెగుళ్ల బెడద నుంచి విముక్తి పొందవచ్చని చెప్పారు. అలాగే ఎకరానికి 5 బస్తాలు అదనపు దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం బి.కృష్ణారావు, ఎంపీఈవో బి.శ్రావణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

గరివిడి: కాపుశంభాం జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, కె.రమేష్‌లను శనివారం ఉపాధ్యాయులు, సిబ్బంది సన్మానించారు. దీనికి ఎంపీపీ పైల సింహాచలం ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే, చిరస్థాయిలో నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైల బలరాం, ఎస్ఎంసీ ఛైర్మన్ కరణం రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే రామేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సూర్యనారాయణకు, పాతగరివిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్తున్న 13మంది ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బమ్మిడి కృష్ణమ్మ, మాజీ ఉప సర్పంచ్ బమ్మిడి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.



పాతగరివిడిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

అంబులెన్స్‌కు సిద్ధం



సాలూరు రూరల్: అరకు ఎంపీ కొత్తపల్లి గీత తోణాం పీహెచ్‌సీకి మంజూరుచేసిన అంబులెన్స్ రోగులకు సిద్ధమైంది. ఇంతవరకు డ్రైవర్ లేక, నిర్వహణ ఖర్చులకు నిధులు మంజూరు చేయక పీహెచ్‌సీ ఆవరణలో దీనిని వృథాగా వదిలేశారు. మా మిడిపల్లి పీహెచ్‌సీకి రెడ్డి శ్రీవాసరావు ఇక్కడ ఇటీవల బాధ్యతలు తీసుకున్నారు. దీంతో వినియో గంలోకి తేవడానికి ఆయన ముందుగా రిజిస్ట్రేషన్ చేయించడం, మిగిలిన ప్రక్రియలుపూర్తి చేశారు. దీంతో ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

అటకెక్కుతున్న కంప్యూటర్ విద్య

- జేకేసీలో ఉన్న సగం కంప్యూటర్లు మూలకు..
- డిగ్రీ కళాశాల విద్యార్థులకు అందని సాంకేతిక విద్య
- పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యం



వెయ్యి మంది వినియోగిస్తున్న కంప్యూటర్లివే..

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్‌లో కంప్యూటర్లు మూలకు చేరాయి. విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. పదేళ్ల కిందట ప్రభుత్వం ఈ జేకేసీ సెంటర్‌కు 28 కంప్యూటర్లను మంజూరు చేసింది. వీటిలో ఇప్పటికే 14 పాడయ్యాయి. మిగిలిన 14వాటితో అధ్యాపకులు విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ ఎనిమిదేళ్లు మాత్రమే పనిచేస్తోంది. కానీ, పదేళ్లు దాటినా కొత్త కంప్యూటర్లు మంజూరు కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో లెక్చరర్లు పాత వాటితోనే తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కంప్యూటర్లు ఎప్పుడు ఆగిపోతాయో తెలియక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులు సుమారు వెయ్యి మంది వరకు ఉన్నారు. వీరందరికీ కంప్యూటర్ తరగతులు తప్పనిసరి. అయినా, ఉన్న పాత కంప్యూటర్లతోనే తరగతులు నెట్టుకురావడం కష్టంగా మారింది.

యూపీఎస్ మంజూరైనా ప్రయోజనం సున్నా

జేకేసీ సెంటర్‌కు ప్రభుత్వం రూ.3 లక్షలు విలువ చేసే యూపీఎస్‌ను మంజూరు చేసింది. 15కేవీ సామర్థ్యం గల యూపీఎస్ వచ్చినా, పూర్తిస్థాయిలో కంప్యూటర్లు లేవు. ఇప్పటి వరకు యూపీఎస్ సౌకర్యం లేక అవస్థలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మంజూరైనా కంప్యూటర్లు మూలకు చేరాయి. ఉన్నతవిద్యాశాఖ అధికారులు కంప్యూటర్లు మంజూరు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.





ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంజూరైన సీపీయూ, మూలన పడిన కంప్యూటర్లు

మసకబారుతున్న గుర్తింపు..

జిల్లాలో ఈకళాశాలకు గుర్తింపు ఉన్నది. దీంతో పలు ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలల విద్యార్థులు పలు శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు, జంబ్లింగ్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించడానికి ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెంటర్‌గా ఇస్తారు. ప్రతి ఏటా వందల సంఖ్యలో విద్యార్థులు ఇంగ్లిష్, కంప్యూటర్ పరీక్షలకు హాజరౌతుంటారు. జెకేసీ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. కంప్యూటర్ల పాడవటంతో ప్రస్తుతం అవన్నీ సక్రమంగా సాగటం లేదు. ఈస్థితిలో ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారంపై దృష్టిసారించాల్సి ఉంది.

బెల్ట్‌షాపులకు వ్యతిరేకంగా ర్యాలీ



జీగిరాంలో ర్యాలీ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

జీగిరాం (సాలూ రు రూరల్): బె ల్ట్‌షాపులను నిర్వ హించరాదని సా లూరు ఎక్సైజ్ సీఐ విజయకుమార్ ఆధ్వర్యంలో శని వా రం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రా మంలో అవగాహన స దస్సు ని ర్వహించారు. బెల్ట్‌షాపులతో కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపును నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ దాసు, కానిస్టేబుల్ గంగాధరం పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాల నిరోధక చర్యలు



ఇసుక తరలించరాదని పోలీసుల హెచ్చరిక బోర్డు

సాలూరు రూరల్: మా మిడిపల్లి సువర్ణముఖీ నది నుంచి అక్రమ ఇసుక తవ్వకాల చేపట్టవద్దంటూ సాలూరు రూరల్ ఎస్‌ఐ బి. గణేష్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇసుక తరలింపుపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో పోలీసులు ఇసుకను అక్రమంగా తరలించకుండా హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. సువర్ణముఖి నుంచి స్థానికలు కొందరు అక్రమంగా తవ్వకాలు చే పడుతున్న నేపథ్యంలో ఈ రవాణను నిరోధానికి ఎస్‌ఐ శ్రద్ధ వహిస్తున్నారు.

కొలను కాదు.. నీటి కుంట!

- కరకవలస పాఠశాల పక్కన చేరిన నీరు
- విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం



పాఠశాల పక్కనే గోతిలో చేరిన వర్షపు నీరు

సాలూరు రూరల్: కొలనులా కనిపిస్తున్న కరకవలస ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న ఈ వర్షపు నీటి కుంట వల్ల విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు మీద నీరు పాఠశాల పక్కన ఉన్న లోతు ప్రదేశంలో చేరడంతో చెరువులా మారింది. దీనిని పూడ్చడానికి పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవడంలేదు. దోమలు స్వైర విహారం చేస్తుండంతో విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు పొరపాటున ఇటుగా వెళ్తే ప్రమాదం పొంచి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల పక్కన నీరు నిల్వ లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

పెద్ద మార్కెట్‌లో పన్నుల వసూళ్లకు పాట్లు

- నోటీసులు ఇచ్చి నెలరోజులైనా స్పందించని వ్యాపారులు



వర్తక సంఘ నాయకులతో చర్చిస్తున్న ఆర్‌వో

సాలూరు: స్థానిక పెద్ద మార్కెట్ స్థల వివాదం పరిష్కారమైనా, పన్ను చెల్లింపునకు మాత్రం వ్యాపారులు ముందుకు రావడం లేదు. నెలరోజుల కిందట మున్సిపల్ అధికారులు వ్యాపారులకు నోటీసులు జారీ చేశారు. కానీ ఇప్పటి వరకు వ్యాపారులు స్పందించకపోవడం విశేషం. పన్నులు చెల్లించాలని మున్సిపల్ రెవెన్యూ అధికారి లక్ష్మి, ఆర్‌ఐ త్రినాథ వ్యాపారులు చుట్టూ తిరుగుతున్నారు. కోర్టు వివాదం వల్ల గత ఏడేళ్లుగా వ్యాపారులు దుకాణాలకు పన్నులు, అద్దెలు చెల్లించడం లేదు. ఇప్పటి వరకు సుమారు రూ.60లక్షల వరకు బకాయిలు ఉన్నట్లు తేలింది. పన్నులు చెల్లించేందుకు ఆసక్తి చూపని కొంతమంది వ్యాపారులు మళ్లీ ఏదో సాకుతో కోర్టుకు వెళ్లి పన్నులు చెల్లింపులను దాటవేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. కోర్టు వివాదం సమసి పోయింది. మార్కెట్ అభివృద్ధి చేసి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని పాలకవర్గం, అధికారులు యోచిస్తున్నారు. దీనికి భిన్నంగా వ్యాపారులు ఆలోచిస్తుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కోర్టు సమస్య పరిష్కారమైంది. పన్నులు చెల్లిస్తే మార్కెట్ అభివృద్ధి చేస్తామ ని అధికారులు వ్యాపారులను కోరుతున్నారు. శనివారం మార్కెట్ వర్తక సంఘ నాయకులతో మాట్లాడారు. ప న్నులు చెల్లింపునకు వ్యాపారులు సుముఖత చూపలే దు. అధికార పార్టీ నేతలతో మాట్లాడిన తర్వాతే చెల్లిస్తామని వ్యాపారులు స్పష్టంచేశారు.చేసిందేమీ లేక అధికారులు వెనక్కి వచ్చేశారు.

నెరవేరుతున్న ఎన్నికల హామీలు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాయుడు

గంట్యాడ: పెంటశ్రీరాంపురంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఏ నాయుడు శనివారం ప్రారంభించారు. ముందుగా హుదూద్ తుఫాన్‌లో దెబ్బతిన్న ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మాణం చేసిన వివిధ కాలువలు, రహదారులను కూడా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రమేష్‌కుమార్, ఎంపీపీ దేవుడమ్మ, గృహనిర్మాణ శాఖ పీడీ రమణ మూర్తి , ఎంపీడీవో రవి, తహసీల్దార్ నీలకంఠరావు, సర్పంచ్ చప్ప గౌరి, టీడీపీ నేత కొండపల్లి భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 13న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, శివరాంపురం, రొంపల్లి, బాగువలస, మక్కువ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మి..	లై
శ్రీరామ ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్ ...	నిన్నుకోరి

ఎస్ఎస్ఏ ఉద్యోగుల ధర్నా రేపు

దాసన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు అశాస్త్రీయమైన వేతనాలు పెంపును నిరసిస్తూ 21న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహిస్తున్నామని సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జి.అప్పలసూరి ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రి ప్రిన్సిపాల్ కార్యదర్శి ఆమోదించిన దానికంటే తక్కువ వేతనాలు నిర్ణయించడం అన్యాయమని ఆందోళన వెలిబుచ్చారు. ఈనేపథ్యంలో ఉద్యోగులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వినాయక ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు

● పందిళ్ల ఏర్పాట్లలో నిర్వాహకులు బిజీ ● నిఘా పెంచిన పోలీసులు



పట్టణంలో వినాయక ఉత్సవాలకు పందిళ్లు వేస్తున్న యువకులు

(విజయనగరం టౌన్)

వినాయక ఉత్సవాలకు పట్టణం ముస్తాబవుతోంది. ఈనెల 25న వినాయక చవితి నేపథ్యంలో విజయనగరం పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లల్లో ఇప్పటికే పందిళ్లు ఏర్పాటయ్యాయి. ఏటేటా ఉత్సవాల నిర్వహణ భారం అవుతున్నా.. దాతల సహకారంతో ఉత్సవాలు నిరాటంకంగా సాగుతున్నాయి. రెండురోజులుగా పట్టణంలో కురుస్తున్న వర్షాలు వినాయక పందిళ్ల ఏర్పాటుకు కాస్తా ఇబ్బంది కలిగిస్తున్నాయి. అయినా.. ఏర్పాట్లలో నిర్వాహకులు వెనక్కి తగ్గడంలేదు. ఈ ఏడాది భారీ సెట్టింగులతో ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పలు మండపాల్లో వినాయక ఉత్సవాలను 21 రోజులు నిర్వహించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా రోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లు సైతం చూస్తున్నారు. వినాయక నిమజ్జనోత్సవం రోజున సాముగరిడీలు, పులివేషాలు, కోయ డ్యాన్సలు, శక్తి వేషాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పేరుగాంచిన కళారూపాలు, వేషాలతో పట్టణ ప్రజలకు కనువిందు చేయనున్నారు. ఈమేరకు పట్టణంలోని కొత్తపేట, దాసన్నపేట, వీటి అగ్రహారం, బాలాజీ హెల్‌సేల్ మార్కెట్, పెద్ద మార్కెట్, చిన మార్కెట్, కర్రల మార్కెట్, పూల్‌బాగ్ కాలనీ, కణపాక, నవాబుపేట, ఇప్పిలివీధి, బుంగవీధి, జొన్నగుడ్డి, మజ్జివీధి, లంకవీధి, స్టేడియం కాలనీ తదితర చోట్ల ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించిన పందిళ్లు ఏర్పాటయ్యాయి.

ఉత్సవాలపై పోలీసు కన్ను

విజయనగరం పట్టణంలో నిర్వహించనున్న వినాయక ఉత్సవాల ఏర్పాట్లపై పోలీసు నిఘా పెటారు. ఉత్సవాలు నిర్వహించే వారి సమాచారాన్ని స్వీకరించేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికలు, రాష్ట్రంలో పలు ప్రాంతాలకు వెళ్లే పోలీసులు ఈనెల 23 లేదా 24కు జిల్లాకు చేరుకుంటారు. అనంతరం ఇక్కడ జరిగే ఉత్సవాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచే అవకాశం ఉంది. ఉత్సవాలకు మైక్ పర్మిషన్ దగ్గర నుంచి అనుపోత్సవం వరకూ వారు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి సమగ్ర సమచారాన్ని పోలీసులు సేకరించనున్నారు. అల్లర్లు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ముఖ్యంగా ఉత్సవాల నిర్వహణ సమయంలో అసభ్య నృత్యాలకు తావు లేకుండా చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

పట్టణంలోని వినాయక ఆలయాల్లో...

విజయనగరం పట్టణంలోని సిటీబస్టాండ్, అయ్యన్నకోనేరు గట్టుతో పాటు, పట్టణంలోని పలు వినాయక ఆలయాల్లో వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా ఆలయాల్లో వినాయకస్వామికి బ్రహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.



వినాయక ఉత్సవాలకు వేసిన పందిరి



పైడితల్లి చిత్రపటం ఎదుట వేదిక ప్రతినిధుల నివాళి

పైడితల్లి నాయుడుకు ఘన నివాళి

దాసన్నపేట: తూర్పుకాపుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మాజీ ఎంపీ కొండపల్లి పైడితల్లినాయుడు అని తూర్పుకాపు సామాజిక వేదిక జిల్లా అధ్యక్షుడు గొర్లె వెంకటరమణ కొనియాడారు. ఈమేరకు శనివారం ఆర్ఎంబీ సమీపంలో వేదిక కార్యాలయంలో కొండపల్లి పైడితల్లినాయుడు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పైడితల్లి నాయుడు చిత్రపటానికి వేదిక ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన పైడితల్లినాయుడు అంచెలంచెలుగా పార్లమెంట్ సభ్యుడి స్థాయికి ఎదిగారన్నారు. నిరాడంబరుడు, నిస్వార్ధ పరుడుగా పేరుగాంచారని కీర్తించారు. తూర్పుకాపుల సమస్యలపై పోరాడి వాటిని పరిష్కరించిన మహనీయుడు పైడితల్లినాయుడు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు మజ్జి అప్పారావు, రామకృష్ణరావు, నాగభూషణ రావు, రొంగలిరామారావు, తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి పై చర్యలు తీసుకోండి'

రింగురోడ్డు: ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణపై చర్యలు తీసుకోవాలి. బేషరతుగా దళితులకు ఆయన క్షమాపణ చెప్పాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అలుగు వెంకటరావు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆయన సంఘం కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. దళితులు శుభ్రంగా ఉండరు, చదువు రాదని మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయనలోని పెత్తందారీ అహంకారానికి ప్యూడల్ భావజాలానికి నిదర్శనమన్నారుమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యం అన్నారు. దళితులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలన్నారు. దళితులపై దాడులు అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వివాదస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సందడిగా ఏకపాత్రాభినయం పోటీలు

రింగురోడ్డు : కణపాకలోని అంబేద్కర్ భవనంలో శనివారం రాంబార్కి అప్పలనాయుడు స్మారక బాలల నాటక పరిషత్ నెలవారీ జిల్లాస్థాయి ఏకపాత్రాభినయ పోటీలు శనివారం సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజ సేవకులు నీపిల్లి అప్పారావు, వాలురెప్పలరాజు, డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు, డాక్టర్ టి. వెంకటేశ్వరావు, శంకరరావు, తదితరులను పరిషత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రముఖ న్యాయవాది నాలుగెస్సులరాజు మాట్లాడుతూ విలువలు కోల్పోతున్న ఈ రోజుల్లో పిల్లలకు విలువలు గురించి ఏకపాత్రాభినయ ప్రదర్శనలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో తెలుగుభాషా సేవా సంఘం అధ్యక్షుడు ఆర్. బి. రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు పొందిన విద్యార్థులతో సమితి సభ్యులు

హిమబిందుకు ఘన సత్కారం



హిమబిందుని సత్కరిస్తున్న దృశ్యం

దాసన్నపేట: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాధాకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మహారాజా సంగీత నృత్య కళాశాల ఉపాధ్యాయిని దామరాజు హిమబిందుకు ఘన సత్కారం జరిగింది. నాట్యరంగంలో ఆమె చేస్తున్న అవిరళ కృషిని అభినందిస్తూ శ్రీక్షేత్రమ్ వ్యవస్థాపకుడు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, ప్రముఖ సంగీత విద్వాంసురాలు అనూరాధా దేశాయ్, మండపాక శారద... హిమబిందును సత్కరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు ముని శ్రీరామకృష్ణ, కార్యదర్శి పల్లా లావణ్య యాదవ్, మానసజ్యోతి, కెవిఎస్ మౌనిక, ఎం.రోజాతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

'ఫొటోగ్రఫీ సృజనాత్మక కళ'

దాసన్నపేట: ఫొటోగ్రఫీ సృజనాత్మక కళ అని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అల్లు నరేంద్ర అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో తోటపాలెం గాయత్రి విద్యాసంస్థలో శనివారం ఏర్పాటైన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. దృశ్యాన్ని సజీవంగా ఉంచాలనే ఉద్దేశంతో పారిస్‌లో తొలుత బ్లాక్ అండ్ వైట్ కెమెరా అందుబాటులోకి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. క్లబ్ గవర్నర్ గురుప్రసాద్ మాట్లాడుతూ... 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫొటోగ్రఫీ ప్రోసెస్‌పై పేటెంట్ సొంతం చేసుకున్న నేపథ్యంలో అదేరోజూ ఏటా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని వివరించారు. లాలా దీనదయాళ్ మన దేశంలో ఫొటోగ్రఫీకి స్వీకారం చుట్టారని ప్రస్తావించారు. అనంతరం జిల్లాలో సేవలందిస్తున్న ఫొటోగ్రాఫర్లకు వీడియోగ్రాఫర్లకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షురాలు కె.విమలారాణి, గాయత్రి పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్వీ నరసింహారావు ఉన్నారు.



వృధాగా పోతున్నతాగునీరు

పైపులైన్ల మరమ్మతుతో నీరు వృధా

గజపతినగరం రూరల్: మండల కేంద్రంలోని దిగువవీధిలోని పైపు లైన్లు మరమ్మతులకు లోనై తాగునీరు వృధాగా పోతుందని స్థానికులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో లీకుల వద్ద వ్యర్థాలు కలిసి నీరు కలుషితమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకు వెళ్లినా పరిష్కారానికి నోచుకో వడంలేదని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకనైనా పంచాయతీ పాలకులు పట్టించుకోవాలని కోరారు.

పాడి రైతులకు బీమా పంపిణీ



చెక్కులను అందజేస్తున్న డెయిరీ మేనేజర్ వరప్రసాద్

మదుపాడ (గజపతినగరంరూరల్): విశాఖ డెయిరీ పాడి రైతులకు రూ. 2.60 లక్షల రూపాయల బీమాను డెయిరీ మేనేజర్ పి. వరప్రసాద్ అందజేశారు. శనివారం మదుపాడలోని పాల కేంద్రంలో ముచ్చర్ల , లోగిశ, పాతబగ్గాం, దేవుపల్లి, ముద్దురు గ్రామాలకు చెందిన పది మంది డెయిరీ సభ్యత్వం తీసుకున్న వారికి ఈచెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ సంస్థ పాడి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. పశు వైద్య సేవలతోపాటు, బోనస్, రైతులకు, పాడి పశువులకు స్వల్ప ప్రీమియంతో ఇన్సూరెన్స్ అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు నాయుడుబాబు, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌లో తరుగు సహించం

గజపతినగరంరూరల్: రేషన్ డీలర్లు సరుకులను సక్రమంగా పంపిణీచేయాలని తహసీల్దార్ బి. శేషగిరిరావు అన్నారు. శనివారం తన కార్యాలయంలో డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 32 రేషన్ డిపోల్లో ఆధార్ అను సంధానం కాని లబ్ధిదారులుంటే వారి వివరాలను ఆన్‌లైన్‌చేయాలన్నారు. క్యాష్ లెస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పదో తేదీలోగా సరుకులు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సరుకుల్లో తరుగు ఇచ్చినట్లయితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత తప్పనిసరి



మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ బాలాజీ

బొండపల్లి: మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను తప్పనిసరిగా తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ అన్నారు. శనివారం మండలంలో నెలివాడలో అటవీశాఖ ఆధ్వర్యంలో 68వ వనం- మనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం హరితాంధ్రప్రదేశ్ సాధన దిశగా కృషి చేస్తుందని, ఇందులో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలకు ట్రీ గార్డులు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీవో ఎం. ప్రకాశరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం సంరక్షించడం సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. జడ్పీటీసీ, అధికారులు గ్రామంలోని హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతను తెలుసుకున్నారు.విద్యార్థులు ఎలా చదువుతున్నారో నేరుగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవిబాబు, ఏపీఎం పెంటంనాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గాయత్రిదేవి, ఫారెస్టు సెక్షన్ అధికారి స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.





వీధికాలువలు లేని కాలనీ, రోడ్డుపై మురుగు నీటి ప్రవాహం

లింగాలవలసలో సమస్యల తిష్ఠ

- వీధి కాలువలు లేక దుర్గంధం
- రోగాల భయం
- పథకాల కోసం ఎదురుచూపు

గజపతినగరం రూరల్: మండలంలోని లింగాలవలస అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గ్రామంలో 1400 మంది జనాభా ఉన్నారు. 8 వార్డు మెంబర్ల పరిధిలో వెయ్యి మంది ఓటర్లుగల ఈ గ్రామంలో పింఛన్లు, ఇళ్ల స్థలాలు, మరుగుదొడ్లకు ఎన్నో వ్యవప్రయాసలకు లోనవుతున్నారు. గ్రామంలో పది మంది వృద్ధులు పింఛన్ మంజూరు చేయాలని జన్మభూమి గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్నారు. ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారు 30మంది వరకు ఉన్నారు. గ్రామానికి కేవలం 4 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయి. వర్షాకాలంలో ఏటా ఇళ్లలోకి ము రుగునీరు వస్తోందని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కాలువలు లేక పోవడంతో ఎక్కడి మురు గుఅక్కడే నిలిచిపో యి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో రోగాల బారిన ప డాల్సి వస్తోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మ రుగుదొడ్ల పూర్తిస్థాయిలో నిర్మాణం జరగడంలేదు. గ్రామాన్ని వైద్యుడు కోరాడ మూర్తి దత్తత తీసుకున్నారు. అయినా ఎటు వంటి కార్యక్రమాలకు నోచుకోలేదని గ్రామస్థులనుంచి వస్తున్న మాట. సీసీ రోడ్లకు నోచుకోలేదని పలువీధుల్లోని వారు వాపోతున్నారు. విద్యుత్ సక్రమంగా ఉంటే తాగునీటికి ఇబ్బంది ఉండదు. లేకుంటే కుళాయిల ఎదుట కాపు కాపుకాయాల్సి వస్తోందని పలువురు మహిళలు వాపోతున్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి గ్రామాభివృద్ధికి తోడ్పాడాలని స్థానికులు కోరుతున్నారు.

కాలువలు ఏర్పాటు చేయాలి



గ్రామంలో ప్రధానంగా వీధి కాలువలు నిర్మాణం చేపట్టాలి.మురుగునిలిచిపోయి దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నాం. అధికారులు సమస్య పరిష్కరించాలి.

- ఎ.లక్ష్మణ గ్రామస్తుడు

అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి చర్యలు



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని అధికారులు సూచి స్తు న్నారు. అందుకు వీధి కాలువలు నిర్మించలేదు. 30 మంది ఇళ్లకు దరఖాస్తు రాగా, 4గురికి మాత్రమే మంజూరు అయ్యాయి. మిగిలిన వారికి అందజేయాలని కోరుతున్నాం.

- కె. లక్ష్మణరావు, సర్పంచ్, లింగాలవలస

చట్టాలపై అవగాహన అవసరం

- న్యాయమూర్తి నాగేశ్వరరావు

గజపతినగరం రూరల్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక జ్యుడిషియల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి పి. నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ కళాశాల ఆవరణలో విద్యార్థులకు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చట్టాలపై అవగాహన పెంపొందడంతోపాటు వాటిని ఇతరులకు తెలియజేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని , డబ్బును వృధా చేసుకోకుండా గ్రామంలోనే మండల లీగల్ సర్వీస్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అక్కడ న్యాయవాదులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. చిన్న, చిన్న సమస్యలను గ్రామాల్లో పరిష్కరించేందుకు వీలుంటుందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు కె. రాముల నాయుడు పి.శ్రీనివాసరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి నాగేశ్వరరావు

జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలకు సన్మానం



మండల స్థాయి అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

మెంటాడ: జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్న నలుగురు అధికారులను శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, వైస్ ఎంపీపీ శొంఠ్యాన సింహాచలం, చలుమూరి వెంకటరావు వారి సేవలను కొనియాడారు. ఎంపీడీవో గంటా వెంకటరావు అభివృద్ధి చేస్తూ మండలానికి జిల్లాస్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. ఏవో ఎల్. రాజశేఖర్ రైతులకు అందుబాటులో సేవలందిస్తున్నారు. చల్లపేట వైద్యాధికారి షేక్ నసీరుద్దీన్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అ వార్డు తీసుకున్న పంచాయతీరాజ్ ఏఈ దివాన్‌జీ నాయుడు ను మండల నాయకులు అభినందించారు. జడ్పీటీసీ పోట్నూరు మాధవి, తహసీల్దార్ జి. జయదేవి, ఈవోపీఆర్డీ వాణిశ్రీ, సాక్షర్ భారత్ మండల కో ఆర్డినేటర్ కె. కోటేశ్వరరావు, సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



పొలం దమ్ము పడుతున్నరైతు

ఊపందుకున్న వ్యవసాయ పనులు

- వర్షాలతో జోరుగా ఉభాలు
- కూలీల కొరత

దత్తిరాజేరు: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఖరీఫ్ పనులు ఊపందుకున్నాయి. కొద్దిరోజులుగా వర్షాభావ పరిస్థితులునెలకొనడంతో ఆందళన నెలకొంది. నారు ము దురుపోయి, అదును దాటుతున్నా ఉభాలు పూర్తికాక రైతులు నిరాశ చెందారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో అడపాతడపా వర్షాలు కురవడంతో రైతులు ఉభాలు చేపడుతున్నారు. పొలాల్లో చేరిన కొద్దిపాటి నీటితో నాట్లు పూర్తి చేస్తున్నారు. కోమటిపల్లి, వింధ్యవాసి, వంగర, దాసరపేట, దత్తిరాజేరు తదితర గ్రామాల్లో ఖరీఫ్ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఒకేసారి నాట్లు వేయడంతో కూలీల కొరత నెలకొంటున్నారు. ఎకరా పొలంలో వరినారుతీత, నాట్లు వే సేందుకు రూ. 2 వేలనుంచి రూ. 2500 వరకు చెల్లించాల్సి వస్తోంది. ట్రాక్టర్లు దమ్ము, చదును ఖర్చు రూ. 2వేలు అవుతుందని మొత్తం కలుపుకుని నాట్లకే రూ. 5వేల వరకు వెచ్చిస్తున్నారు. ఇక, దమ్ములో ఎరువులు వేయనిదే చేను ఎదగదు. దీంతో పెట్టుబడులు మరింత పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో సకాలంలో వర్షాలు కురవక పోతే మదుపులు దక్కవని రైతులు వాపోతున్నారు.



నాట్లు వేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
13
ఎస్.కోట
ఆదివారం 20 ఆగస్టు 2017
శృంగవరపుకోట । కొత్తవలస । జామి । లక్కవరపుకోట । వేపాడ

ఎన్ఐవోఎస్ పరీక్షను విజయవంతం చేయండి



వీసీవోలకు గోడ పత్రికలను అందజేస్తున్న ఈవోపీఆర్‌డీ

వేపాడ : ఎన్ఐవోఎస్ పరీక్షను వీసీవోలు విజయవంతం చేయాలని ఈవోపీఆర్‌డీ ధర్మారావు అన్నారు. శనివారం వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో వీసీవోలతో ఆయన సమావేశమై మాట్లాడారు. అభ్యాసకులకు అవగాహన కల్పించి పరీక్ష రాసేటట్టు చూడాలన్నారు. అనంతరం పరీక్షకు సంబంధించిన గోడ పత్రికలను వీసీవోలకు అందించారు. కార్యక్రమంలో ఎంసీవో రాంబాబు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం బాధ్యతగా చేపట్టండి

●ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

కొట్యాడ(లక్కవరపుకోట): మొక్కలను పెంచే బాధ్యత అందరూ విధిగా తీసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. శనివారం ఆమె కొట్యాడ గ్రామంలో వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం భూతాపం పెరిగిపోవడంతో వర్షాలు పడక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని నివారణకు చెట్లు పెంచడమే ఏకైక మార్గమన్నారు. నాటిన ప్రతి మొక్క మహావృక్షంగా తయారయ్యే బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. వెలుగు ఏపీఎం రొంగలి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొట్యాడలో మూడు కిలోమీటర్ల పరిధిలో 1000 మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. ఇందుకు సుమారు రూ.7లక్షలు మంజూరైనట్టు తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీపీ కొల్లి వెంకట రమణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, ఎంపీడీవో జీవీ రమణమ్మ, సర్పంచ్ కె.ఎర్రయ్యమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కె.రాముడు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొట్యాడలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే లలితకుమారి



విత్తన తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విత్తన తయారీపై అవగాహన

వేపాడ : విత్తన తయారీపై రైతులకు అవగాహన ఉండాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రకాశరావు అన్నారు. శనివారం ఆయన చినగుడిపాల గ్రామంలో నిర్వహించిన రైతు శిక్షణలో పాల్గొని ప్రసంగించారు. విత్తనోత్పత్తిపై అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనంతో దిగుబడి సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి శిరీష, తిరుపతిరావు, ఎంపీఈవో మౌనిక, సీఏలు రాము, మహేష్, ఎన్ఎఫ్ఎఫ్ కార్యకర్త సింధుజ, రైతులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో నలుగురి ఎంపిక

కొత్తవలస : నరపాంలోని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో నలుగురు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వీఆర్‌కే నరసింహరాజు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు 45మంది హాజరయ్యారని చెప్పారు. ఎంపికైన వారికి ఏడాది పాటు బెంగళూరులో శిక్షణ ఇస్తారన్నారు. అనంతరం పోస్టింగ్ ఇస్తారని చెప్పారు.



వీరభద్రస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

దేవాలయాల్లో శని త్రయోదశి పూజలు

లక్కవరపుకోట : ఎల్.కోటలోని శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి పూజలను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు అక్కాజోష్యుల శ్రీహరి శర్మ హోమం చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



శంకర్‌దయాల్‌శర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

శంకర్‌దయాల్‌శర్మకు నివాళి

శృంగవరపుకోట : దేశానికి తొమ్మిదో రాష్ట్రపతిగా ఎంతో విశిష్టమైన సేవలను శంకర్‌దయాల్‌శర్మ అందించారని బాపూజీ సేవా సంఘం వ్యవస్థాపకుడు మోపాడ మరియదాస్ కొనియాడారు. శనివారం సంఘ భవనంలో శంకర్‌దయాల్‌శర్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాంబాబు, దంతేశ్వరరావు, రమేష్, గోవిందరావు, బర్ల స్వామినాయుడు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులపై అప్రమత్తంగా ఉండాలి

●వీఆర్వోలకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సాల్మన్‌రాజు సూచన

వేపాడ : వీఆర్వోలు రెవెన్యూ రికార్డులపై అవగాహన కలిగి ఉండాలని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సాల్మన్‌రాజు అన్నారు. శనివారం ఆయన వేపాడ తహసీల్దార్ కార్యాలయంలో పిటిషన్ జమాబందీ నిర్వహించారు. అనంతరం వీఆర్వోలతో సమావేశమయ్యారు. విశాఖలో రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ చేసినందున అప్రమత్తంగా ఉండాలన్నారు. అలా అయితే అక్రమాలకు అవకాశం ఉండదన్నారు. అనంతరం పిటిషన్లు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న సాల్మన్‌రాజు

ఉపాధి రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించండి



రిజిస్టర్లు పరిశీలిస్తున్న డీఆర్పీ

● డ్వామా డీఆర్పీ షణ్ముఖరావు

వేపాడ : ఉపాధి హామీ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని డ్వామా డీఆర్పీ షణ్ముఖరావు అన్నారు. శనివారం ఆయన వేపాడ ఉపాధి హామీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా డీఆర్పీ మాట్లాడుతూ కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో గ్రామ స్థాయిలోని రికార్డులను సరి చేసుకోవాలన్నారు. పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఏపీవో రమ్య, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి

శృంగవరపుకోట : ఎస్.కోట సబ్ జైలును జూనియర్ సివిల్ జడ్జి డి.విజయ్ గౌతమ్ శనివారం తనిఖీ చేశారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడు టీవీ రమణ మూర్తి ఆధ్వర్యంలో ఖైదీలతో మాట్లాడారు. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. వీరికి లభ్యమవుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అవసరమైతే న్యాయ సాయం పొంద వచ్చన్నారు.

కార్యక్రమంలో న్యాయవాదులు బీవీఎస్ రామారావు, ఎం.అనురాధ, జైలు సూపరింటెండెంట్ పాల్గొన్నారు.



సబ్‌జైలులో రికార్డులను పరిశీలిస్తున్న జడ్జి విజయ్‌గౌతమ్



చిల్లపాలెం వద్ద స్థలం పరిశీలిస్తున్న తహసీల్దార్

మినీ స్టేడియంకు స్థల పరిశీలన

జామి: భీమసింగి అలమండ రోడ్డులోని చిల్లపాలెం వద్ద సర్వేనెంబర్ 330లో 5 ఎకరాల స్థలాన్ని శనివారం తహసీల్దార్ కె.ఆనందరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ స్టేడియం ఏర్పాటుకు స్థలాన్ని సిద్ధం చేశామన్నారు. ఈ విషయమై జిల్లా క్రీడల సంస్థ అధికారికి సమాచారం అందించామని చెప్పారు. ఆయన సూచనల మేరకు స్టేడియం నిర్మాణానికి అనుమతుల మంజూరుకు కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపుతున్నట్టు చెప్పారు. ఈ పరిశీలనలో ఆర్ఐ జయలక్ష్మి, సర్వేయర్ అప్పలనాయుడు, వీఆర్వోలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల కుటుంబాలను ముఖ్యమంత్రి ఆదుకోవాలి

శృంగవరపుకోట : రాష్ట్రంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకోవాలని జన జాగృతి సేవా సంస్థ ఉత్తరాంధ్ర కన్వీనర్ శీరాపు శ్రీనివాసరావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్.కోట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న విలేఖర్లు ప్రమాదవశాత్తూ, అనారోగ్యంతో మరణించారన్నారు. వీరి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని పలుమార్లు లిఖితపూర్వకంగా కోరినా ఫలితం లేకపోయిందన్నారు. దీంతో ఆ కుటుంబాలు దీనావస్థలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.

ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక

పార్వతీపురం: ఐటీడీఏ ద్వారా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌కు హాజరయ్యే అభ్యర్థులకు అందించే ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక శనివారం నిర్వహించారు. స్థానిక వైటీసీలో నిర్వహించిన కార్యక్రమానికి 292 మంది హాజరుకాగా 195 మందిని నిర్వాహకులు ఎంపిక చేశారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌కు అర్హత పొందాలని నిర్వాహకులు అభ్యర్థులకు సూచించారు.

ప్రోత్సహిస్తే రాణిస్తారు

పార్వతీపురం: కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన గిరిజన యువకుడు గొర్లి రమణ దేశానికే పేరు తీసుకువచ్చారని గిరిజన సంఘం నాయకులు రఘుపతుల శశిభూషణరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజనులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. దీనికి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన బి.సాగర్, గొర్లి రమణలే నిదర్శనమన్నారు. ఇది ప్రభుత్వంగమనించాలనిసూచించారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస-----నేనేరాజు..నేనే మంత్రి
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస

శ్రీజయ--------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా----------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి

జ్యోతి------------జయజానకినాయక